RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932

PUBLISHED FROM : HYDERABAD సంపుటి : 10 సంచిక : 334 ఆదివారం 06 - 07 - 2025 ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ పేజీలు : 08 వెల : 2 రూ/-

# అలాంటి వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదు

- చిన్నారులపై లైంగిక దాడుల నివారణపై హైదరాబాద్‌లో సదస్సు
- మహిళలు, పిల్లల భద్రతకే తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్న సీఎం
- నేరస్థులను కఠినంగా శిక్షిస్తామని, ఎవరినీ వదిలిపెట్టమని హెచ్చరిక
- భరోసా కేంద్రాల ద్వారా బాధితులకు పూర్తి అండగా నిలుస్తున్నామని వెల్లడి
- సీఎం రేవంత్ రెడ్డి సీరియస్ వార్నింగ్



చిన్నారులపై లైంగిక దాడులకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టే ప్రసక్తే లేదని, వారికి అత్యంత కఠినమైన శిక్షలు తప్పవని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి హెచ్చరించారు. మహిళలు, చిన్నారుల భద్రతకు తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ఆయన స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో శనివారం "లైంగిక దాడుల బాధిత చిన్నారుల రక్షణ, భద్రత" అనే అంశంపై నిర్వహించిన ఒక సదస్సులో ముఖ్యమంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చిన్నారులపై జరిగే లైంగిక హింసను సమాజంలో ప్రతి ఒక్కరూ ముక్తకంఠంతో ఖండించాలని పిలుపునిచ్చారు. బాధితులకు అండగా నిలిచేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన భరోసా కేంద్రాలు ఎంతో - మిగతా 2 లో

# మంత్రి సీతక్కపై మావోయిస్టుల మరో లేఖ

- ఇటీవల మంత్రి సీతక్కను హెచ్చరిస్తూ మావోయిస్టులు లేఖ రాశారంటూ ప్రచారం
- ఈ లేఖ విషయంలో తాజాగా మావోయిస్టు పార్టీ సంచలన ప్రకటన
- మంత్రి సీతక్కపై ఆ ప్రకటన తాము చేయలేదు
- మావోయిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి జగన్ స్పష్టం



ఇటీవల మంత్రి సీతక్కను హెచ్చరిస్తూ మావోయిస్టులు లేఖ రాశారంటూ ప్రచారం జరిగిన విషయం తెలిసిందే. ఈ లేఖ విషయంలో తాజాగా మావోయిస్టు పార్టీ సంచలన ప్రకటన చేసింది. మంత్రి సీతక్కపై ఆ ప్రకటన తాము చేయలేదని మావోయిస్టు పార్టీ స్పష్టం చేసింది. మావోయిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ పేరిట జూన్ 26న మంత్రి సీతక్కపై వచ్చిన ప్రకటనకు మావోయిస్టు పార్టీ ఎటువంటి సంబంధం లేదని ఆ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి జగన్ స్పష్టం చేశారు. ఈ మేరకు జగన్ నేడు పత్రికా ప్రకటనను విడుదల చేశారు. కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వం మావోయిస్టులపై కొనసాగిస్తున్న ఆపరేషన్ కగార్‌ను తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం వ్యతిరేకిస్తోందని.. ఎన్‌కౌంటర్లు ఆపాలని కేంద్ర సర్కారును డిమాండ్ చేస్తోందని లేఖలో వెల్లడించారు. అణచివేతల ద్వారా మావోయిస్టు పార్టీని నిర్మూలించడం సరైంది కాదని కాంగ్రెస్ సర్కారు ప్రకటించిన సంగతి ప్రజలకు తెలిసిందేనని లేఖలో తెలిపారు. తెలంగాణలో మావోయిస్టు - మిగతా 2 లో

## తెలంగాణ బీజేపీ నూతన అధ్యక్షుడిగా రామచందర్‌రావు బాధ్యతల స్వీకరణ




- తెలంగాణ బీజేపీ పగ్గాలు చేపట్టిన ఎన్. రామచందర్‌రావు
- హాజరైన కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, ఎంపీ డీకే అరుణ
- గజమాలతో రామచందర్‌రావుకు ఘన సత్కారం
- బాధ్యతల స్వీకరణకు ముందు ఆలయాల్లో ప్రత్యేక పూజలు


## 50వ సీఆర్డీఏ అథారిటీ సమావేశంలో కీలక ఆమోదాలు




- ఏడు అంశాలకు సీఆర్డీఏ అథారిటీ సమావేశంలో ఆమోదం
- అమరావతి మండలంలో 4 , తుళ్లూరు మండలంలో 3 గ్రామాల్లో అదనంగా 20,494 ఎకరాల మేర భూ సమీకరణకు సీఆర్డీఏ అథారిటీ ఆమోదం
- సమావేశానికి పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ, సీఎస్ విజయానంద్ ఇతర ఉన్నతాధికారులు హాజరు

# నీరవ్ మోదీ సోదరుడు నెహాల్ మోదీ అమెరికాలో అరెస్టు

- పంజాబ్ నేషనల్ బ్యాంక్ కుంభకోణంలో మరో కీలక అరెస్ట్
- నీరవ్ మోదీ సవతి సోదరుడు నెహాల్ మోదీ అమెరికాలో అరెస్ట్
- భారత దర్యాప్తు సంస్థల అభ్యర్థన మేరకు అదుపులోకి తీసుకున్న యూఎస్ అధికారులు
- మనీ లాండరింగ్, నేరపూరిత కుట్ర కేసుల్లో ప్రధాన నిందితుడిగా నెహాల్
- నీరవ్ మోదీకి చెందిన రూ. కోట్లను డొల్ల కంపెనీలకు మళ్లించినట్లు ఆరోపణలు
- జూలై 17న నెహాల్ అప్పగింత ప్రక్రియపై కోర్టులో విచారణ



దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన రూ.13,578 కోట్ల పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పీఎన్‌బీ) కుంభకోణం కేసులో భారత దర్యాప్తు సంస్థలకు భారీ విజయం లభించింది. ఈ కేసు సూత్రధారి, పరారీలో ఉన్న ఆర్థిక నేరగాడు నీరవ్ మోదీ సోదరుడు నెహాల్ మోదీని అమెరికా అధికారులు అరెస్ట్ చేశారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ), సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ) చేసిన అప్పగింత అభ్యర్థన మేరకు ఈ అరెస్ట్ జరిగింది.జూలై 4న నెహాల్ మోదీని అదుపులోకి తీసుకున్నట్టు అమెరికా - మిగతా 2 లో

# శేషాచలం అడవుల్లో ఎర్రచందనం స్మగ్లింగ్

- శేషాచలం అడవుల్లో పోలీసులపై ఎర్రచందనం స్మగ్లర్లు, కూలీల ఎదురుదాడి
- కావలపల్లి వద్ద దుంగలు తరలిస్తుండగా పట్టుకునేందుకు పోలీసుల యత్నం
- అన్నమయ్య జిల్లా సుండుపల్లి మండలంలో చోటుచేసుకున్న ఘటన
- తమిళనాడుకు చెందిన స్మగ్లర్ గోవిందన్‌ను అరెస్ట్ చేసిన పోలీసులు
- రూ. 80 లక్షల విలువైన 26 ఎర్రచందనం దుంగలు స్వాధీనం
- తప్పించుకున్న మరో 10 మంది కోసం ముమ్మర గాలింపు
- స్మగ్లర్ల నుంచి కత్తులు, గొడ్డళ్లు స్వాధీనం చేసుకున్న అధికారులు



శేషాచలం అడవుల్లో మాత్రమే లభించే ఎర్రచందనానికి దేశ, విదేశాల్లో భారీగా డిమాండ్ ఉంది. ఇక్కడ సహజసిద్ధంగా పెరుగుతున్న వీటికి ప్రపంచంలోనే అరుదైనదిగా గుర్తింపు ఉంది. దీంతో స్మగ్లర్లు దొంగచాటుగా చెట్లను నరికేస్తున్నారు. వివిధ మార్గాల్లో రవాణా చేస్తూ సరిహద్దులు దాటించేస్తున్నారు. ఫలితంగా ఏటా వేల చెట్లు మోడుగా మారుతున్నాయి. మరోవైపు పోలీసులు, అటవీ శాఖ అధికారులకు ఎర్రచందనం ముఠాలు సవాల్ విసురుతున్నాయి. వీటిని తరలించేందుకు ఎంతకైనా తెగిస్తున్నారు. వారిని అడ్డుకునేందుకు ప్రయత్నిస్తే అధికారులపై దాడులకు తెగబడుతున్నారు. ఒక్కోసారి ప్రాణాలు తీయడానికైనా వెనుకాడటం లేదు.తాజాగా అన్నమయ్య జిల్లా శేషాచలం అడవుల్లో పోలీసులపై ఎర్రచందనం స్మగ్లర్లు, కూలీలు ఎదురుదాడికి పాల్పడ్డారు. సుండుపల్లి మండలం కావలపల్లి వద్ద ఉన్న - మిగతా 2 లో

# అమరావతికి మరో 20 వేల ఎకరాలు

- సీఆర్డీఏ గ్రీన్ సిగ్నల్
- సీఎం చంద్రబాబు నివాసంలో ముగిసిన సీఆర్డీఏ 50వ సమావేశం
- రాజధానిలో అదనంగా 20,494 ఎకరాల భూ సమీకరణకు ఆమోదం
- హైడెన్సిటీ రెసిడెన్షియల్ జోన్లకు ఆర్ఎఫ్‌పీ పిలిచేందుకు గ్రీన్ సిగ్నల్
- నగరంలో నాలుగు కొత్త కన్వెన్షన్ సెంటర్ల నిర్మాణానికి ఓకే
- నిర్మాణ పనుల కోసం ఇసుక డ్రెడ్జింగ్‌కు సీఆర్డీఏకు అనుమతి
- గోపీచంద్ అకాడెమీ, ఎమ్మెస్కే ప్రసాద్ అకాడెమీ సహా 16 సంస్థలకు భూ కేటాయింపులు



రాజధాని అమరావతి నిర్మాణ పనులను వేగవంతం చేసే దిశగా ప్రభుత్వం కీలక అడుగు వేసింది. రాజధాని పరిధిలో అదనంగా 20 వేల ఎకరాలకు పైగా భూమిని సమీకరించేందుకు రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ (సీఆర్డీఏ) అథారిటీ ఆమోదం తెలిపింది. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన ఉండవల్లిలోని నివాసంలో జరిగిన 50వ సీఆర్డీఏ అథారిటీ సమావేశంలో ఈ మేరకు కీలక నిర్ణయం తీసుకున్నారు.ఈ సమావేశంలో మొత్తం 7 ప్రధాన అంశాలపై చర్చించి ఆమోదముద్ర వేశారు. ఇందులో భాగంగా అమరావతి, తుళ్లూరు మండలాల్లోని ఏడు గ్రామాల్లో కలిపి మొత్తం 20,494 ఎకరాల భూమిని సమీకరించాలన్న ప్రతిపాదనకు అథారిటీ పచ్చజెండా ఊపింది. దీంతో పాటు, రాజధానిలో అభివృద్ధి పనులను పరుగులు పెట్టించేందుకు మరికొన్ని నిర్ణయాలు తీసుకున్నారు. మందడం, రాయపూడి, పిచుకలపాలెం వంటి ప్రాంతాల్లో హైడెన్సిటీ రెసిడెన్షియల్ జోన్లు, - మిగతా 2 లో

# పేదరికాన్ని జయించే ఆయుధం చదువే

- చదువు చెప్పించాలని కమిషనర్‌ను వేడుకున్న నెల్లూరు చిన్నారులు
- చలించిపోయిన మంత్రి నారా లోకేశ్
- వారి దీనస్థితిపై స్పందించిన మంత్రి నారా లోకేశ్
- పిల్లల విద్యాభ్యాసానికి ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశం
- పేదరికాన్ని జయించే ఆయుధం చదువేనని వ్యాఖ్య
- చిన్నారుల కలలుసాకారానికి అండగా ఉంటామని హామీ



చదువుకోవాలన్న తపనతో ఇద్దరు చిన్నారులు అధికారులను వేడుకున్న ఘటనపై రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ తీవ్రంగా చలించిపోయారు. ఆ పిల్లల విద్యాభ్యాసానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను తక్షణమే ఆదేశించారు. వారి కలలను సాకారం చేసేందుకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలుస్తుందని ఆయన భరోసా ఇచ్చారు.వివరాల్లోకి వెళితే, నెల్లూరు నగరంలోని వీఆర్ స్కూలు వద్ద పెంచలయ్య, వెంకటేశ్వర్లు అనే ఇద్దరు చిన్నారులు తమను బడిలో చేర్పించాలంటూ కమిషనర్‌ను ప్రాధేయపడ్డారు. ఈ విషయం మీడియా ద్వారా వెలుగులోకి రావడంతో మంత్రి లోకేశ్ దృష్టికి వెళ్లింది.ఈ ఘటనపై ఆయన సోషల్ మీడియా వేదికగా స్పందించారు. "చిన్నారులు తమకు చదువు చెప్పించాలని కమిషనర్‌ను ప్రాధేయపడటం - మిగతా 2 లో

మొదటిపేజీ తరువాయి

## పేదరికాన్ని జయించే ఆయుధం చదువే



నన్ను కదిలించింది. వారి చదువుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాల్సిందిగా అక్కడి అధికారులను ఆదేశించాను" అని ఆయన తన పోస్టులో పేర్కొన్నారు. పేదరికం నుంచి బయటపడటానికి విద్య ఒక్కటే బలమైన సాధనమని లోకేశ్ అభిప్రాయపడ్డారు. జీవితంలో ఉన్నత స్థానాలకు చేరాలన్న కసి, పట్టుదల ఉంటే ఎలాంటి కష్టాలనైనా అధిగమించవచ్చని ఆయన అన్నారు. ఈ చిన్నారుల ఆశయ సాధనకు ప్రభుత్వం పూర్తి మద్దతు ఇస్తుందని స్పష్టం చేశారు. ఈ మేరకు ఓ వెబ్‌సైట్‌లో వచ్చిన కథనాన్ని కూడా ఆయన తన పోస్టుతో పాటు పంచుకున్నారు.

## అలాంటి వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదు



కీలక పాత్ర పోషిస్తున్నాయన్నారు. వాటి ద్వారా బాధితులకు పూర్తి భద్రత, సహకారం అందిస్తున్నామని వివరించారు. ప్రస్తుత డిజిటల్ యుగంలో ప్రజలు, ముఖ్యంగా యువత సోషల్ మీడియా వాడకం విషయంలో చాలా అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. ఈ కీలకమైన సదస్సులో సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, హైకోర్టు న్యాయమూర్తులు, డీజీపీ జితేందర్, ఇతర ఉన్నత పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## మంత్రి సీతక్కపై మావోయిస్టుల మరో లేఖ



పార్టీ కార్యకలాపాలు లేకపోయినా పార్టీకి సహకారం అందించే ప్రజల పట్ల కఠినంగా వ్యవరిస్తామని చెబుతోందని లేఖలో పేర్కొన్నారు. మావోయిస్టు పార్టీకి చెందిన వారు వస్తే వెంటనే సమాచారం ఇవ్వాలని అమాయక ఆదివాసీ ప్రజలను పోలీస్ స్టేషన్లకు పిలిచి బెదిరింపులకు గురి చేస్తున్నారని మావోయిస్టు పార్టీ అధికార ప్రతినిధి ఆగ్రహం వ్యక్తం చేశారు. అది ప్రచారమే.. నిజం లేదు.. ఇటీవల దినపత్రికలు, సోషల్ మీడియాలో తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి దామోదర్ లొంగపోతున్నట్లు జరుగుతున్నట్లు ప్రచారాన్ని మావోయిస్టు పార్టీ ఖండించింది. దామోదర్ లొంగిపోయేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు మీడియా చేసిన ఈ ప్రకటనలో ఎలాంటి నిజం లేదని జగన్ తన లేఖలో వెల్లడించారు. పోలీసులే ఇలాంటి ఉద్దేశపూర్వక దుష్ప్రచారం చేస్తున్నట్లు.. గతంలో కూడా అనేక సార్లు దామోదర్ ఎన్‌కౌంటర్లలో మరణించినట్లు, లొంగిపోయినట్లు ప్రచారం చేశారని వెల్లడించారు.ర

## తెలంగాణ బీజేపీ నూతన అధ్యక్షుడిగా రామచందర్‌రావు బాధ్యతల స్వీకరణ



బీజేపీ తెలంగాణ రాష్ట్ర నూతన అధ్యక్షుడిగా సీనియర్ నేత ఎన్. రామచందర్‌రావు శనివారం బాధ్యతలు చేపట్టారు. హైదరాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి, ఎంపీ డీకే అరుణతో పాటు పలువురు సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలిపిన నేతలు, ఆయన్ను గజమాలతో ఘనంగా సత్కరించారు. అంతకుముందు రామచందర్‌రావు తన నివాసం నుంచి పార్టీ శ్రేణులతో కలిసి భారీ ర్యాలీగా బయలుదేరారు. అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించే ముందు ఆయన ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని సరస్వతీ దేవి ఆలయంలో, చారిత్రక చార్మినార్ వద్ద ఉన్న భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవార్ల ఆశీర్వాదం తీసుకున్నారు.

# అమరావతికి మరో 20 వేల ఎకరాలు

మొదటిపేజీ తరువాయి

మిశ్రమ అభివృద్ధి ప్రాజెక్టుల నిర్మాణం కోసం ఆసక్తి వ్యక్తీకరణ (ఆర్ఎఫ్‌పీ) పిలిచేందుకు అనుమతించారు. అంతేకాకుండా, అమరావతిలో నిర్మించనున్న ఫైవ్‌స్టార్ హోటళ్లకు సమీపంలో నాలుగు చోట్ల కన్వెన్షన్ సెంటర్లను నిర్మించే ప్రతిపాదనకు కూడా ఆమోదం లభించింది. రాజధాని నిర్మాణ పనులకు ఇసుక కొరత లేకుండా చూసేందుకు, ప్రకాశం బ్యారేజీ ఎగువన డీసిల్టేషన్ ప్రక్రియ ద్వారా ఇసుకను తవ్వుకునేందుకు సీఆర్డీఏకు అనుమతి ఇచ్చారు. రానున్న రెండేళ్లలో నిర్మాణాలకు 159.54 క్యూబిక్ మీటర్ల ఇసుక అవసరమవుతుందని అధికారులు అంచనా వేశారు. కేబినెట్ సబ్ కమిటీ చేసిన సిఫార్సుల మేరకు సీబీఐ, జూలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా, పుల్లెల గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడెమీ, ఎమ్మెస్కే ప్రసాద్ క్రికెట్ అకాడెమీ, కిమ్స్ హాస్పిటల్ సహా 16 ప్రముఖ సంస్థలకు 65 ఎకరాల భూమిని కేటాయించేందుకు కూడా సీఆర్డీఏ అంగీకరించింది. వీటితో పాటు రాజధానిలోని ఈ-15 రహదారిపై ఆరు లేన్ల రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్వోబీ) నిర్మాణానికి, పొట్టి శ్రీరాములు, అల్లూరి సీతారామరాజు స్మారక చిహ్నాల ఏర్పాటుకు స్థలం కేటాయించేందుకు కూడా ఆమోదం తెలిపారు. ఈ సమావేశంలో పురపాలక శాఖ మంత్రి పి. నారాయణ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



# శేషాచలం అడవుల్లో ఎర్రచందనం స్మగ్లింగ్

మొదటిపేజీ తరువాయి

డంపింగ్ కేంద్రం నుంచి ఎర్రచందనం దుంగలను తరలిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. ఈ క్రమంలో వారిని పట్టుకునే ప్రయత్నం చేశారు. వెంటనే స్మగ్లర్లు, కూలీలు పోలీసులపై ఎదురుదాడి చేసి పరారయ్యారు. ఈ క్రమంలో తమిళనాడుకు చెందిన గోవిందన్ అనే వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. పట్టుబడిన గోవిందన్ నుంచి రూ.80 లక్షల విలువైన 26 దుంగలు, రెండు కత్తులు, రెండు గొడ్డళ్లు స్వాధీనం చేసుకున్నారు. పరారైన మరో 10 మంది ఎర్రచందనం కూలీల కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు అదనపు ఎస్పీ వెంకటాద్రి తెలిపారు.

**శేషాచలం అడవుల్లో పోలీసులపై స్మగ్లర్లు, కూలీల ఎదురుదాడి**

%"సుమారు 26 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నాం. సుండుపల్లి మండలంలో తమిళనాడుకు చెందిన స్మగ్లర్లు ఎర్రచందనం అక్రమంగా తరలిస్తున్నారనే సమాచారం మాకు




అందింది. ఈ విషయమై గ్రామాల్లో నిఘా పెట్టాం. ఇందులో భాగంగా ఈరోజు కావలపల్లి అటవీ ప్రాంతంలో దుంగలను తరలిస్తున్నట్లు సమాచారం రావడంతో పోలీసులు అక్కడికి చేరుకున్నారు. స్మగ్లర్లు, కూలీలు పోలీసులపై దాడి చేసి పారిపోయారు. ఈ ఘటనలో గోవిందన్ అనే వ్యక్తిని అరెస్ట్ చేశాం. ఇతడిపై ఇప్పటికే నాలుగు కేసులున్నాయి. పరారైన నిందితులకోసం గాలిస్తున్నాం."మరో ఘటనలో ఓ రోడ్డు ప్రమాదం వల్ల కారులో అక్రమంగా తరలిస్తున్న ఎర్రచందనం దుంగల గుట్టు రట్టైంది. దీనికి సంబంధించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. తిరుపతి జిల్లాలో ఇద్దరు వ్యక్తులు ఓ కారులో ఎర్రచందనం దుంగలను తరలిస్తున్నారు. ఈ క్రమంలో ఇవాళ తెల్లవారుజామున నాయుడుపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్దకు రాగానే వారి వాహనం ఓ ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టింది. వెంటనే కారులో ఉన్న ఇరువురూ అక్కడి నుంచి పరారయ్యారు. దీనిపై స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. అక్కడి చేరుకున్న పోలీసులు బాధితుడిని ఆసుపత్రికి తరలించారు. ఈ క్రమంలో కారులో అక్రమంగా తరలిస్తున్న ఎర్రచందనం దుంగలను గుర్తించారు. వెంటనే వారు అటవీ శాఖ అధికారులకు సమాచారమిచ్చారు. ఘటనా స్థలానికి చేరుకున్న అధికారులు 46 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు. దీనిపై కేసు నమోదు చేసి నిందితుల కోసం గాలిస్తున్నారు.

# నీరవ్ మోదీ సోదరుడు నెహాల్ మోదీ అమెరికాలో అరెస్టు

మొదటిపేజీ తరువాయి

న్యాయశాఖ భారత అధికారులకు అధికారికంగా తెలియజేసింది. మనీ లాండరింగ్ నిరోధక చట్టం కింద, అలాగే నేరపూరిత కుట్ర ఆరోపణల కింద నెహాల్‌ను భారత్‌కు అప్పగించే ప్రక్రియను ప్రారంభించినట్టు యూఎస్ ప్రాసిక్యూషన్ వెల్లడించింది. ఈ కేసులో తదుపరి విచారణ జూలై 17న జరగనుంది. ఆ సమయంలో నెహాల్ బెయిల్ కోసం దరఖాస్తు చేసుకునే అవకాశం ఉండగా, దానిని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తామని యూఎస్ ప్రాసిక్యూషన్ స్పష్టం చేసింది. పీఎన్‌బీ కుంభకోణంలో నెహాల్ మోదీ పాత్ర చాలా కీలకమని భారత దర్యాప్తు సంస్థలు మొదటి నుంచి ఆరోపిస్తున్నాయి. నీరవ్ మోదీ అక్రమంగా సంపాదించిన వేల కోట్ల రూపాయలను డొల్ల కంపెనీల ద్వారా విదేశాలకు తరలించడంలో నెహాల్ సహాయం చేసినట్టు ఈడీ దర్యాప్తులో తేలింది. సుమారు 50 మిలియన్ డాలర్లను రెండు కంపెనీల ద్వారా అందుకుని, వాటిని మనీ లాండరింగ్‌కు ఉపయోగించినట్టు ఆధారాలున్నాయి. కుంభకోణం బయటపడిన తర్వాత దుబాయ్‌లో కీలకమైన డిజిటల్ సాక్ష్యాలైన మొబైల్ ఫోన్లు, సర్వర్‌ను నెహాల్ ధ్వంసం చేశాడని కూడా ఆరోపణలు ఉన్నాయి. బెల్జియం పౌరసత్వం కలిగిన నెహాల్ మోదీ, అతని సోదరుడు నీషల్‌పై భారత ఏజెన్సీల విజ్ఞప్తి మేరకు ఇంటర్‌పోల్ ఇప్పటికే రెడ్ నోటీసులు జారీ చేసింది. ప్రస్తుతం ఈ కేసులో ప్రధాన నిందితుడైన నీరవ్ మోదీ యూకే జైల్లో ఉండగా, మరో నిందితుడు మెహుల్ చోక్సీ ఆంటిగ్వాలో అప్పగింత ప్రక్రియను ఎదుర్కొంటున్నారు. ఇప్పుడు నెహాల్ అరెస్ట్‌తో ఈ కేసు విచారణ మరింత వేగవంతం కానుంది.



# 50వ సీఆర్డీఏ అథారిటీ సమావేశంలో కీలక ఆమోదాలు




మొదటిపేజీ తరువాయి

ఉండవల్లి నివాసంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన 50వ సీఆర్డీఏ అథారిటీ సమావేశం జరిగింది. మొత్తం ఏడు అంశాలకు సీఆర్డీఏ అథారిటీ సమావేశంలో ఆమోదం లభించింది. ఈ సమావేశానికి పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ, సీఎస్ విజయానంద్ ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు. రాజధాని పరిధిలోని అమరావతి మండలంలో 4,తుళ్లూరు మండలంలో 3 గ్రామాల్లో అదనంగా 20,494 ఎకరాల మేర భూ సమీకరణకు సీఆర్డీఏ అథారిటీ ఆమోదం తెలిపింది. రాజధానిలో హైడెన్సిటీ రెసిడెన్షియల్ జోన్ సహా మిశ్రమ అభివృద్ధి ప్రాజెక్టులకు ఆర్ ఎఫ్ పీ పిలిచేందుకు అథారిటీ ఆమోదం తెలిపింది. మందడం, రాయపూడి, పిచుకలపాలెంలోని ఫైనాన్స్, స్పోర్ట్ సిటీల్లో దాదాపు 58 ఎకరాల్లో హైడెన్సిటీ రెసిడెన్షియల్ జోన్ , మిశ్రమ అభివృద్ధి ప్రాజెక్టుల నిర్మాణానికి ఆర్ ఎఫ్ పీ పిలిచేందుకు కూడా ఆమోదం లభించింది. అమరావతిలో నిర్మించే ఫైవ్ స్టార్ హోటళ్ల సమీపంలో కన్వెన్షన్ సెంటర్ల నిర్మాణం కోసం సీఆర్డీఏ ప్రతిపాదనకు సైతం అథారిటీ ఆమోదం తెలిపింది. మందడం, తూళ్లురు, లింగాయపాలెంలో 2.5 ఎకరాల చొప్పున నాలుగు చోట్ల కన్వెన్షన్ సెంటర్ల నిర్మాణానికి క్యూబీఎస్ ప్రాతిపదికన అమోదం ఇచ్చారు. అమరావతిలో జరుగుతున్న నిర్మాణ పనులకు ఇసుక డ్రెడ్జింగ్ కోసం సీఆర్డీఏకు అనుమతి ఇచ్చారు. ప్రకాశం బ్యారేజి ఎగువన డీసిల్టేషన్ ప్రక్రియ ద్వారా ఇసుక తవ్వుకునేందుకు అనుమతి ఇచ్చారు. వచ్చే రెండేళ్లలో రాజధాని నిర్మాణానికి 159.54 క్యూబిక్ మీటర్ల ఇసుక అవసరం అవుతుందని అంచనా వేశారు. ఇక, భూముల కేటాయింపులపై కేబినెట్ సబ్ కమిటీ తీసుకున్న నిర్ణయాలకు సీఆర్డీఏ అథారిటీ ఆమోదం లభించింది. సీబీఐ, జూలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా, పుల్లెల గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడెమీ, ఎంఎస్కే ప్రసాద్ క్రికెట్ అకాడెమీ, కిమ్స్ సహా 16 సంస్థలకు 65 ఎకరాల మేర భూ కేటాయింపులకు ఆమోదం ఇచ్చారు. రాజధానిలోని ఈ-15 రహదారిపై 6 లేన్ల ఆర్వోబీ నిర్మాణానికి సీఆర్డీఏ అథారిటీ ఆమోదం ఇచ్చింది. పొట్టి శ్రీరాములు, అల్లూరి సీతారామరాజు స్మారక చిహ్నాల ఏర్పాటుకు స్థలం కేటాయించేందుకూ అథారిటీ ఆమోదం తెలిపింది.

# ఇంకా 40 సంవత్సరాలు జీవించాలని నేను ఆశిస్తున్నా: దలైలామా

## దలైలామా 90వ పుట్టినరోజు వేడుకలు

## మరో 40 ఏళ్లు జీవించాలని ఆకాంక్ష!

టిబెట్ బౌద్ధమత అత్యున్నత గురువు దలైలామా వారసుడి ఎంపిక ప్రక్రియ కొనసాగుతుందని ఇటీవల ప్రకటన రాగా, ఇప్పుడు కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రజలకు సేవ చేసేందుకు తాను మరో 30-40 ఏళ్లు జీవించాలని ఆశిస్తున్నట్లు శనివారం చెప్పారు. ఆదివారం తన 90వ పుట్టిన రోజును దలైలామా జరుపుకోనున్నారు. అయితే తాజాగా ఆయన అనుచరులు దలైలామా దీర్ఘాయుష్షు కోసం పలు ప్రార్థనలు నిర్వహించారు. ఆ సమయంలో తన మనసులో మాటను బయటపెట్టారు దలైలామా. తనకు అవలోకితేశ్వరుడి ఆశీస్సులు ఉన్నాయని, తనకు అందుకు సంబంధించిన స్పష్టమైన సంకేతాలు, సూచనలు ఉన్నాయని పేర్కొన్నారు. "అనేక ప్రవచనాలను పరిశీలిస్తే, నాకు అవలోకితేశ్వరుడి ఆశీస్సులు ఉన్నాయని భావిస్తున్నాను. ఇప్పటి వరకు నా వంతు కృషి నేను చేశాను. ఇంకా నేను 30-40 ఏళ్లు జీవించాలని ఆశిస్తున్నాను. మీ ప్రార్థనలు ఇప్పటి వరకు ఫలించాయి. చిన్నప్పటి నుంచి నాకు, అవలోకితేశ్వరుడికి బలమైన సంబంధం ఉందని అనిపిస్తోంది. నేను ఇప్పటి వరకు బుద్ధ ధర్మానికి, టిబెట్? ప్రజల కోసం సేవ చేయగలిగాను. ఇంకా 130 సంవత్సరాలకు పైగా జీవించాలని ఆశిస్తున్నాను."

14వ దలైలామా 90వ పుట్టిన రోజును పురస్కరించుకుని, ప్రవాస టిబెటన్ ప్రభుత్వం వారం రోజులపాటు వేడుకలు నిర్వహించాలని నిర్ణయించింది. ఈ వేడుకల్లో భాగంగా ప్రధాన ఆలయంలో దీర్ఘాయుష్షు ప్రార్థన కార్యక్రమం నిర్వహించారు. దీనికి 15వేల మందికిపైగా హాజరయ్యారు. వీరిలో భక్తులు, టిబెటన్? బౌద్ధమత ప్రతినిధులు, వివిధ మతాల సీనియర్ లామాలు ఉన్నారు. భారత్‌లో ఆశ్రయం తాను స్వదేశాన్ని దేశాన్ని కోల్పోయి భారత్?లో ప్రవాస జీవితం గడుపుతున్నానని, అయినప్పటికీ టిబెట్‌లోని ప్రజల కోసం చాలా మేలు చేయగలిగాను అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా చైనా నాయకుడు మావో జెడాంగ్?ను తాను కలుసుకున్న విషయాన్ని దలైలామా గుర్తు చేసుకున్నారు. "మావో జెడాంగ్ 'మతం ఒక విషం' అని వ్యాఖ్యానించారు. కానీ నేను దానికి ప్రతిస్పందించలేదు. అతను మంచిని చెడుగా చూశాడు. కానీ అతనిపై నాకు కరుణ కలిగింది. తరువాత నేను నెహ్రూను కలిశాను. నా జీవితాంతం మతం పట్ల ఆసక్తి ఉన్నవారిని, ఏమాత్రం ఆసక్తి లేనివారిని చాలా మందిని కలిశాను" అని దలైలామా పేర్కొన్నారు. 'బౌద్ధమత గ్రంథాల ప్రకారం- ప్రజలు విభిన్న మానసిక స్వభావాలు, అభిరుచులు కలిగి ఉంటారు. ప్రతి ఒక్కరూ ఆనందం కోసం ప్రయత్నిస్తారు. మతం లేదా విశ్వాసం లేనివారు కూడా ఆనందాన్ని పొందడానికి, బాధల నుంచి తప్పించుకోవడానికి ప్రయత్నిస్తారు. కాబట్టి, ఈ భూమిపై ఉన్న అందరూ, చివరకు టిబెటన్లు కూడా బాధలను కోరుకోరు. వాస్తవానికి మనమందరం ఆనందాన్ని



కోరుకుంటాం. ఈ కోణంలో చూస్తే మనమందరం ఒక్కటే. కనుక ఎవరి పద్ధతుల్లో వారు బాధలు తగ్గించుకుని, ఆనందం పొందడానికి కృషి చేయాలి' అని దలైలామా పేర్కొన్నారు.

**వారసుడి ఎంపికపై వివాదం**

దలైలామా తన వారసుడి ఎంపిక విషయంలో చాలా స్పష్టంగా ఉన్నారు. గాడెన్ ఫోడ్రోంగ్ ట్రస్ట్‌కు తన వారసుడి ఎంపిక బాధ్యతను అప్పగించారు. అది కూడా తన మరణానంతరం మాత్రమే ఉంటుందని స్పష్టం చేశారు. భారత్ కూడా దలైలామాకు పూర్తి మద్దతు ఇచ్చింది. చైనా మాత్రం దలైలామా వారసుడి ఎంపికకు తమ ఆమోదం అవసరమని మొండివాదన చేస్తోంది. అయితే చైనాకు అలాంటి అధికారం ఏదీ లేదని సెంట్రల్ టిబెటన్ అడ్మినిస్ట్రేషన్ అధ్యక్షుడు పెన్పా త్సెరింగ్ స్పష్టం చేశారు.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక



## మానవ హక్కుల పరిరక్షణ కమిషన్ మేడ్చల్ - మల్కాజిగిరి అధ్యక్షులుగా సంతోష్ కుమార్



**జవహర్ నగర్, కాప్రా జూన్ 4, తెలంగాణసేన** : ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్, మేడ్చల్ - మల్కాజిగిరి అధ్యక్షులుగా సంతోష్ కుమార్,ఉప అధ్యక్షులుగా మహేశ్వరం ప్రశాంత్, ప్రధాన కార్యదర్శిగా కొత్తూరు సురేష్ గార్లు నియమితులయ్యారు. ఈ మేరకు కమిషన్ రాష్ట్ర అధ్యక్షుడు ముదిగంటి శ్రీకాంత్ రెడ్డి తమ కార్యాలయంలో శుక్రవారం సంతోష్, ప్రశాంత్, సురేష్ గార్ల కు నియామక పత్రాలు అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా %×ఎ౯ాజ% టీం మాట్లాడుతూ మానవ హక్కుల పరిరక్షణ కోసం పాటుపడతామని, తమ పై నమ్మకంతో ఈ భాద్యతలు నియమించినందుకు రాష్ట్ర అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు.

## మహంకాళి జాతరకు పజ్జన్నకు ఆహ్వానం



**సికింద్రాబాద్, తెలంగాణ సేన న్యూస్ జులై 5** : చారిత్రాత్మక ఉజ్జయిని మహంకాళి బోనాలు వేడుకలు సంప్రదాయబద్ధంగా, ఏ ఇబ్బందులు లేకుండా నిర్వర్తించాలని సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ ప్రభుత్వానికి సూచించారు. సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి దేవాలయాన్ని సందర్శించి, బోనాలు వేడుకల్లో భాగస్వామ్యం కావాలని ఆలయం కార్యనిర్వహణాధికారి మహేందర్ రెడ్డి, ప్రధానార్చకుల నేతృత్వంలోని బృందం మోండా మార్కెట్ టకార బస్తీ లోని పద్మారావు గౌడ్ నివాసాన్ని శనివారం సందర్శించి ఆహ్వాన పత్రికను అందించింది. ఆలయం సాంప్రదాయ బద్దంగా పద్మారావు దంపతులను సత్కరించి ఆశీర్వాదం అందించారు. కార్యక్రమంలో కిషోర్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గోరింటాకు ఉత్సవం అంగరంగ వైభవంగా నిర్వహణ

### టీం వి ఫర్ యు ఫౌండేషన్ అధ్యక్షురాలు భానుమతి సుంకరి ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో ఉత్సవం



**హైదరాబాద్, జూలై 5: టీం వి** ఫర్ యు ఫౌండేషన్ అధ్యక్షురాలు భానుమతి సుంకరి ఆధ్వర్యంలో దూది బావి బస్తిలోని కమిటీ హాల్లో గోరింటాకు ఉత్సవం ఆడపడుచుల హర్షాతిరేకాల నడుమ అంగరంగ వైభవంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా మహిళలందరికీ సంప్రదాయ పద్ధతిలో పసుపు, బొట్టు (వాయినం) ఇవ్వడం జరిగింది.ఈ ఉత్సవానికి దూది బావి బస్తి నివాసిత మహిళలు పెద్ద ఎత్తున హాజరై, ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆడపడుచులు, అక్కచెల్లెళ్ల మధ్య సోదరభావం, సాంస్కృతిక మేళవింపు స్పష్టంగా కనిపించింది. ఈ సందర్భాన్ని మరింత అందంగా తీర్చిదిద్దిన టీం వి ఫర్ యు సభ్యులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన భానుమతి సుంకరి కి సమూహంగా మహిళలు అభినందనలు తెలిపారు.

## వీడిన మహిళ హత్య మిస్టరీ






**తెలంగాణసేన** : సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం ధర్మారెడ్డిపల్లి గ్రామంలో గత నెలలో జరిగిన మహిళా హత్య కేసును ఛేదించి నిందితుడి కోర్టు ముందు హాజరుపరిచి రిమాండ్ కు తరలించామని ఏసీపి నర్సింలు వెల్లడించారు.సిద్దిపేట జిల్లా గజ్వేల్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఏసీపీ నర్సింలు మాట్లాడుతూ ధర్మ రెడ్డి పల్లి గ్రామంలో గత నెల 24 తేదీన నల్ల సత్తవ్వ అనే వృద్ధురాలిని ఒక గుర్తు తెలియని వ్యక్తి అతి కిరాతకంగా హతమార్చి బంగారం గొలుసు దొంగాలించు కెళ్లిన నిందితుడిని సీసీ కెమెరాల సహాయంతో పట్టుకున్నామని, నిందితుడు వెల్దుర్తి మండలం కోమటిపల్లి వాసి శివశంకర్ గా గుర్తించి, అతని వద్దనుండి బంగారం,చెవికమ్మ, హత్యకు ఉపయోగించిన కొడవలిని స్వాదినపరుచున్నామని తెలిపారు. నిందితుడు గతంలో ద్విచక్ర వాహనాల దొంగతనాలు చేసేవాడని అతని వద్దనుండు ఐదు ద్విచక్ర వాహనాలను కూడా స్వాదినపరుచున్నామని, అతని పై గతంలో వివిధ పోలీసు స్టేషన్ లలో కేసుకులున్నాయని పేర్కొన్నారు. నేరస్తుడిని రిమాండ్ తరలిస్తున్నామని తెలిపారు. ఈ కేసులో చాకచక్యంగా వ్యవహరించి నిందితుడిని పట్టుకున్న పోలీసులకు సిపి చేతుల మీదుగా రివార్డులు అందజేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో గజ్వేల్ సిఐ సైదా, అదనపు సిఐ ముత్యంరాజు, యాదగిరి, గంగిశెట్టి సురేందర్, వెంకటేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నాచారం దేవస్థానం డైరెక్టర్ జగ్గయ్యగారి శేఖర్ కు ఘన సన్మానం



**తెలంగాణసేన** : సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండల ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ వాసవి క్లబ్ అధ్యక్షుడు జగ్గయ్యగారి శేఖర్ నాచారం దేవస్థానం డైరెక్టర్ గా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా శనివారం గజ్వేల్ లో జగ్గయ్యగారి శేఖర్ కు శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపిన యాదగిరిగుట్ట భువనగిరి జిల్లా కాచారం శ్రీ రేణుక ఎల్లమ్మ దేవస్థానం వ్యవస్థాపక అధ్యక్షులు, ఆధ్యాత్మిక ధార్మిక పరిషత్ అధ్యక్షులు, వాసవి ఉపాసకులు డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగ్గయ్యగారి శేఖర్, సేవలను గుర్తించి కాంగ్రెస్ పార్టీ, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి నేతృత్వంలో నాచారం దేవస్థానం డైరెక్టర్ గా జగ్గయ్యగారి శేఖర్ కు అవకాశం ఇవ్వడం అభినందనీయమని, ఆ పదవికి వన్నెతెచ్చే విధంగా వారు కృషి చేస్తారని, వ్యాపార రాజకీయ రంగంలో రాణిస్తూ సమాజ సేవలో ముందు వరుసలో ఉంటూ మంచి గుర్తింపు తెచ్చుకున్న జగ్గయ్యగారి శేఖర్, రాబోయే కాలంలో మరిన్ని ఉన్నత పదవులు స్వీకరించాలని కోరుకుంటూ వారికి అభినందనలు తెలియజేయడం జరిగిందని అన్నారు

## తాడ్వాయి మండలం కాల్వపల్లి గ్రామంలో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ బడే నాగజ్యోతి కీ వ్యతిరేకంగా నిరసన




**ములుగు తెలంగాణ సేన** : కాల్వపల్లి గ్రామంలో నీరు పేదలకు వచ్చిన ఇందిరమ్మ ఇండ్లు కేవలం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకే ఇచ్చారని, వాటిని రద్దు చేయాలని కలెక్టర్ కు వినతిపత్రం ఇచ్చారని గ్రామస్తులు ఆరోపిస్తూ నిరసన. జ్యోతి మీరు అధికారంలో ఉన్నప్పుడు మన గ్రామానికి ఏమీ చేయలేకపోయారు, కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లను అడ్డు తగిలి మాకు అన్యాయం చేయకండి అంటూ ఆవేదన నాగజ్యోతి వైఖరి పట్ల అసహనం వ్యక్తం చేసిన కాల్వపల్లి గ్రామస్తులు, ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు.

## డిప్యూటీ డీఎంహెచ్ వో కు ఘన సన్మానం



**ముధోల్:05జూలై(తెలంగాణ సేన న్యూస్.)** భైంసా డివిజన్ నూతన డిప్యూటీ డీఎంహెచ్ వో గా డాక్టర్ ఆకాష్ ఇటీవలే ఉద్యోగ బాధ్యతలను చేపట్టారు.దీంతో శనివారం భైంసా పట్టణంలో ముధోల్ ప్రభుత్వ సిబ్బంది ఘనంగా సన్మానించి మిఠాయి లను తినిపించారు.ఈ కార్యక్ర మంలో హెల్త్ , టీబీ సూపర్వై జర్ దత్తురామ్, లాలయ్య, ల్యాబ్ టెక్నీషియన్ గణేష్, డా టా ఎంట్రీ ఆపరేటర్ పండిత్, అంబులెన్స్ డ్రైవర్ సుభాష్ పాల్గొన్నారు

## నాచారం ఆలయ కమిటీ అభినందన సభ మహోత్సవం



**తెలంగాణసేన** : సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం వర్గల్ మండల పరిధిలో గల నాచారం లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఆలయ కమిటీ చైర్మన్, డైరెక్టర్ల ప్రమాణ స్వీకార కార్యక్రమం శనివారం రోజు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి పాల్గొని ఆలయ కమిటీ చైర్మన్ పల్లెర్ల రవీందర్, ఆలయ డైరెక్టర్లతో అభినందన సభ కార్యక్రమం నాచారం లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ప్రాంగణంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైనటువంటి ఆలయ కమిటీ చైర్మన్, డైరెక్టర్లకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆలయ అభివృద్ధికి ఆలయ కమిటీ చైర్మన్, డైరెక్టర్లు కృషి చేయాలని సూచించడం జరిగింది. ఆలయ అభివృద్ధి కోసం తన వద్దకు వస్తే దేవాదాయ శాఖ మంత్రి తో మాట్లాడి అభివృద్ధికి కావాల్సిన నిధులు తేవడానికి ముందు వరుసలో ఉంటానని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే ప్రజల ప్రభుత్వమని, కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు ప్రతి నిరుపేదకు అందే విధంగా నియోజకవర్గంలోని ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అఖండ విజయం సాధించే దిశగా ప్రతి కార్యకర్త పనిచేయాలని సూచించారు. గజ్వేల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీలో చిచ్చు పెట్టే వ్యక్తులు ఉన్నారని, వారి గురించి ఆలోచించాల్సిన అవసరం లేదని, వారికి త్వరలో అధిష్టానం సరియైన నిర్ణయం తీసుకొని పార్టీ నుంచి సస్పెండ్ చేసే రోజులు వస్తాయని, ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని ఏ సమస్య వచ్చినా తన వద్దకు నేరుగా రావచ్చని తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీలో పని చేసే ప్రతి కార్యకర్తకు మంచి గుర్తింపు ఉంటుందని, అలాంటి వ్యక్తులకు తన పూర్తి మద్దతు ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు ఆకాంక్ష రెడ్డి, తెలంగాణ రాష్ట్ర మాజీ కార్పొరేషన్ చైర్మన్లు భూమిరెడ్డి, ఎలక్షన్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ లు నరేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మోహన్, గజ్వేల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, నాచారం గుట్ట ఆలయ కమిటీ చైర్మన్ రవీందర్, డైరెక్టర్ జగ్గయ్య గారి శేఖర్, శ్రీహరి, శ్రీనివాస్, సురేందర్ రెడ్డి, పద్మ, వెంకటేష్, ఉషశ్రీ, నాగరాజు, కిష్టయ్య తిరుమల్ రావు, జగన్నాథ చారి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నంగునూరు సత్యనారాయణ, అయిత సత్యనారాయణ, గాడి పల్లి శ్రీనివాస్, పురుషోత్తం, నక్క రాములు గౌడ్, రాజు రెడ్డి, తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం ఉపాధ్యక్షుడు వనమాల శంకర్, గజ్వేల్ నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, నాచారం గుట్ట దేవస్థానం అధికారులు, పూజారులు, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల దీనస్థితి: వ్యవస్థీకృత లోపాలు..!!

### అణచివేయబడిన ఆశయాలు!!

### వెంకగారి భూమయ్య సీనియర్ జర్నలిస్ట్ విశ్లేషణ 9848559863



**నిర్మల్/జూలై 05/తెలంగాణ సేన న్యూస్.:** జర్నలిజం, సమాజానికి దర్పణం, ప్రజాస్వామ్యానికి ప్రాణవాయువు. అది లేనిదే సమాజంలో పారదర్శకత, జవాబుదారీతనం అసంభవం. నిజాన్ని నిగ్గుతేల్చి, అన్యాయాన్ని ఎండగట్టి, బలహీనులకు గొంతుకై నిలబడాల్సిన జర్నలిజం నేడు ఆత్మక్షోభను ఎదుర్కొంటోంది. కేవలం ఉపరితల ఆర్థిక ఇబ్బందులే కాదు, వ్యవస్థాగతమైన లోపాలు, అణచివేయబడుతున్న ఆశయాలు, నైతిక సవాళ్లు, వృత్తిపరమైన అభద్రతలు జర్నలిస్టుల జీవితాలను అంధకారంలోకి నెట్టేస్తున్నాయి. ఇది కేవలం ఒక వృత్తి సమస్య కాదు, మొత్తం ప్రజాస్వామ్య వ్యవస్థకు ముప్పుగా పరిణమిస్తోంది.

**ఆర్థిక అభద్రత, అగౌరవం: "పేరు గొప్ప, ఊరు దిబ్బ" వాస్తవికత**

జర్నలిస్టుల ఆర్థిక పరిస్థితి అత్యంత దయనీయం. "ఊరు గొప్ప పేరు దిబ్బ" అనే సామెత వారి జీవితాలకు అక్షరాలా సరిపోతుంది. బయటి ప్రపంచానికి గొప్ప హోదా, పలకరింపులు, సమాజ సేవకులనే కీర్తి ఉన్నట్లు కనిపించినా, లోలోపల జీతాలు సరిపోక, కనీస అవసరాల కోసం కూడా కష్టపడే వారే ఎక్కువ. చాలా మందికి నిర్ణీత జీతం ఉండదు. అప్పుడప్పుడూ ఇచ్చే గౌరవ వేతనాలు, లేదంటే 'బైలైన్' ఆధారిత చెల్లింపులే ఆధారం. కొత్తగా వస్తున్న డిజిటల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లలో పరిస్థితి మరీ ఘోరం. ఇక్కడ కంటెంట్ క్రియేటర్లుగా పిలవబడుతూ, చాలా తక్కువ వేతనానికి, లేదా అసలు వేతనం లేకుండానే పనిచేస్తున్న యువ జర్నలిస్టులు ఎందరో.

ఉద్యోగ భద్రత అనేది జర్నలిజం రంగంలో మృగ్యం. ఏ క్షణమైనా ఉద్యోగం పోవచ్చన్న భయం నిరంతరం వెంటాడుతుంది. ఆర్థిక మాంద్యాలు, మీడియా సంస్థల మూసివేతలు, యాజమాన్యాల మార్పులు జర్నలిస్టుల భవిష్యత్తును అగమ్యగోచరంగా మార్చుతున్నాయి. ప్రకటనలపై ఆధారపడిన మీడియా సంస్థలు, జర్నలిస్టుల శ్రమను తక్కువ అంచనా వేసి, వారికి తగిన ప్రతిఫలాన్ని ఇవ్వడంలో విఫలమవుతున్నాయి. ఈ ఆర్థికం అభద్రత వారి కుటుంబాలను నిరంతరం ఒత్తిడిలోకి నెడుతోంది. పిల్లల చదువులు, వైద్య ఖర్చులు, సొంత ఇల్లు వంటి కనీస ఆశలు కూడా నెరవేరని పరిస్థితి. ఇది వారి మానసిక ఆరోగ్యంపై కూడా తీవ్ర ప్రభావాన్ని చూపుతోంది.

వృత్తిపరమైన ఒత్తిళ్లు, నైతిక సవాళ్లు: అడుగంటిపోతున్న స్వేచ్ఛ

జర్నలిస్టుల పనితీరుపై యాజమాన్యాల ఒత్తిడి విపరీతంగా పెరిగింది. కేవలం వార్తలు రాయడమే కాదు, టీఆర్పీ రేటింగ్‌లు, క్లిక్కులు, వ్యూస్ వంటి లక్ష్యాలను చేరుకోవాల్సిన బాధ్యత కూడా వారిపై పడుతోంది. దీనివల్ల నిజాన్ని నిక్కచ్చిగా చెప్పే స్వేచ్ఛ సన్నగిల్లుతోంది. ఒక వార్త ఎంత సంచలనం సృష్టిస్తుందనే దానికే ప్రాధాన్యత ఇస్తున్నారు తప్ప, దాని నైతిక విలువలపై, సామాజిక ప్రభావంపై దృష్టి పెట్టడం లేదు. ఇది 'క్లిక్‌బైట్' జర్నలిజానికి దారితీస్తోంది, వార్తల నాణ్యతను దిగజార్చుతోంది.

రాజకీయ నాయకులు, వ్యాపారవేత్తలు, కార్పొరేట్ శక్తుల నుంచి వచ్చే ఒత్తిళ్లు కూడా జర్నలిస్టుల స్వేచ్ఛను హరిస్తున్నాయి. నిజాలు రాస్తే ఉద్యోగం పోతుందన్న భయం, లేదంటే కేసుల బెదిరింపులు, భౌతిక దాడులు సైతం వారిని వేధిస్తున్నాయి. "మీడియా ట్రయల్స్" పేరుతో జరిగే వ్యక్తిత్వ హననాలు, పరువు నష్టం కేసులు జర్నలిస్టులను మానసికంగా క్షోభకు గురిచేస్తున్నాయి. దీనితో నిజాయితీగా పనిచేయాలనుకున్న చాలా మంది జర్నలిస్టులు రాజీపడక తప్పని పరిస్థితి. ఈ ఒత్తిళ్లు చివరికి సమాజానికి హానికరమైన "ఫేక్ న్యూస్" వ్యాప్తికి కూడా పరోక్షంగా కారణమవుతున్నాయి.

**అణచివేయబడుతున్న స్వరం, ఆదర్శాల పతనం:యువ జర్నలిస్టుల నిర్వేదం**

సమాజానికి కనువిప్పు కలిగించాలనే ఆదర్శంతో జర్నలిజంలోకి అడుగుపెట్టిన చాలా మంది యువకులు, వాస్తవ పరిస్థితులను చూసి నిర్వేదానికి లోనవుతున్నారు. ఆశయాలకు, ఆచరణకు మధ్య ఉన్న అంతరం వారిని నిరాశలోకి నెడుతోంది. నిజాన్ని నిర్భయంగా రాసే అవకాశం లేకపోవడం, కేవలం యాజమాన్యాల అజెండాను మాత్రమే ముందుకు తీసుకెళ్లాల్సి రావడం వారి ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీస్తోంది. దీంతో సమాజానికి సేవ చేయాలనే వారి అసలు ఆశయం అణచివేయబడుతోంది. ఇది జర్నలిజంపై ప్రజలకు నమ్మకం సన్నగిల్లడానికి, వార్తాపత్రికలు, ఛానెళ్ల విశ్వసనీయత ప్రశ్నార్థకంగా మారడానికి ప్రధాన కారణం.

అంతేకాదు, కొత్త టెక్నాలజీలు, సోషల్ మీడియా ప్రభావం జర్నలిస్టుల పని విధానాన్ని మార్చేశాయి. నిరంతరం సమాచారం అందుబాటులో ఉండటం, వేగంగా వార్తలను ప్రసారం చేయాలనే ఒత్తిడి, నిజ నిర్ధారణకు తక్కువ సమయం కేటాయించడం వంటివి నాణ్యమైన జర్నలిజానికి పెద్ద సవాలుగా మారాయి.

**భవిష్యత్ అగమ్యగోచరం: నిస్సహాయులైన కుటుంబాలు, సామాజిక నష్టం**

ఒక జర్నలిస్ట్ అకాల మరణం పాలైతే, వారి కుటుంబాల పరిస్థితి అగమ్యగోచరంగా మారుతుంది. సమాజం గొప్పగా నివాళు లర్పించినా, ఆ కుటుంబానికి భరోసా ఇచ్చే వారుండరు. ఆర్థికంగా వారికి ఎటువంటి రక్షణ ఉండదు. ఇన్సూరెన్స్, ఇతర సామాజిక భద్రతా పథకాలు చాలా మంది జర్నలిస్టులకు అందుబాటులో లేవు. చాలా మీడియా సంస్థలు తమ ఉద్యోగులకు కనీస సామాజిక భద్రతను కూడా కల్పించడం లేదు. దీంతో జర్నలిస్ట్ మరణం ఆ కుటుంబాన్ని నిస్సహాయ స్థితిలోకి నెడుతోంది. ఇది కేవలం ఒక్కరి సమస్య కాదు, జర్నలిజం వృత్తిలో ఉన్న వేలాది మంది ఎదుర్కొంటున్న కఠిన వాస్తవం. వారి త్యాగాలను గుర్తించడంలో సమాజం విఫలమవుతోంది.



**ఏం చేయాలి? సమగ్ర సంస్కరణల ఆవశ్యకత**

జర్నలిస్టుల దీనస్థితిని మార్చాలంటే కేవలం వారి వ్యక్తిగత ప్రయత్నాలే కాకుండా, వ్యవస్థాగత మార్పులు రావాలి. ఇది ఒక సంక్లిష్ట సమస్య, దీనికి బహుముఖ విధానం అవసరం.

జర్నలిస్టులకు గౌరవప్రదమైన కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత, ఆరోగ్య బీమా, పదవీ విరమణ ప్రయోజనాలు, జీవిత బీమా వంటి సౌకర్యాలు కల్పించాలి. దీనికోసం ప్రభుత్వం, మీడియా సంస్థలు కలిసి సమగ్ర విధానాలను రూపొందించాలి.

వార్తా సంస్థలు కేవలం టీఆర్పీ రేటింగ్‌లు, లాభాల కోసం కాకుండా, నైతిక విలువలకు, నిజ నిర్ధారణకు, నిష్పక్షపాతానికి ప్రాధాన్యత ఇవ్వాలి. వార్తల నాణ్యత, విశ్వసనీయత పెంచేందుకు పెట్టుబడులు పెట్టాలి.

జర్నలిస్టులకు స్వేచ్ఛగా వార్తలు రాసే వాతావరణాన్ని కల్పించాలి, వారిపై రాజకీయ, వ్యాపార ఒత్తిళ్లను నివారించాలి. జర్నలిస్టులపై జరిగే దాడులను తీవ్రంగా పరిగణించి, వారి రక్షణకు కఠిన చట్టాలు తీసుకురావాలి.

జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రభుత్వాలు ప్రత్యేక నిధులు కేటాయించి, సంక్షేమ పథకాలు రూపొందించాలి. జర్నలిస్టుల కోసం గృహ నిర్మాణ పథకాలు, విద్యా సహాయం వంటివి ప్రవేశపెట్టాలి.

జర్నలిస్టుల సంఘాలు మరింత బలోపేతం అయ్యి, తమ సభ్యుల హక్కుల కోసం, పని పరిస్థితుల మెరుగుదల కోసం ఐక్యంగా పోరాడాలి. వృత్తిపరమైన ప్రమాణాలను కాపాడటంలో క్రియాశీలక పాత్ర పోషించాలి.ప్రజా చైతన్యం: ప్రజలు కూడా నాణ్యమైన జర్నలిజాన్ని గుర్తించి, ప్రోత్సహించాలి. వార్తల వెనుక ఉన్న శ్రమను, రిస్కులను అర్థం చేసుకోవాలి. కేవలం సంచలనం కోసం కాకుండా, సమాచారంతో కూడిన, వాస్తవిక వార్తలను అందించే మీడియా సంస్థలను ఆదరించాలి.

జర్నలిజం బతికుంటేనే ప్రజాస్వామ్యం బతికి ఉంటుంది. కాబట్టి, జర్నలిస్టుల దీనస్థితిని పరిష్కరించడం అనేది కేవలం వారి సమస్య మాత్రమే కాదు, మొత్తం సమాజానికే అత్యవసరం. ఈ విషయంలో ప్రతీ ఒక్కరూ ఆలోచించాల్సిన, ఆచరించాల్సిన అవసరం ఉంది. లేదంటే, మన సమాజం నిజాన్ని తెలుసుకునే కళ్లను కోల్పోయి, అంధకారంలోకి కూరుకుపోయే ప్రమాదం ఉంది.

## జూలై 14 కూడా సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభకు తరలిరావాలి


### తుంగతుర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వేముల గోపినాథ్



**శాలిగౌరారం తెలంగాణ సేన 05**: నల్గొండ జిల్లా శాలిగౌరారం :తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులను మంజూరు చేస్తుందని తుంగతుర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వేముల గోపీనాథ్ శనివారం తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని ఆయన మాట్లాడుతూ జులై 14న తుంగతుర్తి నియోజకవర్గం మాలిపురంలో రేషన్ కార్డులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందజేయన్నారని తెలిపారు .ఈ రేషన్ కార్డుల పంపిణీ బహిరంగ సభకు ఎమ్మెల్యే మందుల సామేలు, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఆదేశానుసారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కందాల సమరం రెడ్డి నేతృత్వంలో జూలై 14న పెద్ద ఎత్తున ప్రజలు,కాంగ్రెస్ పార్టీ నాయకులు , యువకులు, లబ్ధిదారులు తరలిరావాలని తెలిపారు. గత బిఆర్ఎస్ పాలనలో రేషన్ కార్డులను పేదలకు ఇవ్వలేదని నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అర్హులైన పేదలందరికీ అందజేస్తుందన్నారు.శాలిగౌరారం మండల వ్యాప్తంగా సుమారు దాదాపుగా అర్హులైన 1312 మందికి నూతన రేషన్ కార్డులు మంజూరు అయ్యాయన్నారు.సుమారు 2100 మంది యాడింగ్ అయ్యారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తుందన్నారు. తుంగతుర్తి నియోజకవర్గానికి సీఎం రేవంత్ రెడ్డి రానున్న నేపథ్యంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ శ్రేణులు లబ్ధిదారులు ప్రజలు తరలిరావాలన్నారు.

## బెస్ట్ అవైలెబుల్ స్కీం నిధులు రాకపోవడం వలన యాజమాన్యం ఇబ్బందులు కలుగుతుంది

### పెరుమాండ్ల రవి జాతీయ మాల మహానాడు వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు



**తెలంగాణసేన** : వరంగల్ జిల్లా నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోని బెస్ట్ అవైలబుల్ స్కీమ్ విద్యార్థిని విద్యార్థి తల్లిదండ్రులకు తెలియజేయునది ఏమనగా గత నాలుగు సంవత్సరాల నుండి బెస్ట్ అవైలబుల్ స్కీమ్ రావలసిన నిధులు రాకపోవడం వలన యాజమాన్యం ఇబ్బందులలో ఉండడం జరిగింది బుక్స్ మరియు ఫీజ్ మీరు కట్టి స్కీం డబ్బులు వచ్చినప్పుడు మళ్లీ తీసుకోండి అనే విధంగా యాజమాన్యం చెప్పడం జరుగుతుంది ఈ విషయంపై సోమవారం రోజు జిల్లా కలెక్టర్ ని కలిసి వినతి పత్రం ఇవ్వడానికి విద్యార్థిని విద్యార్థి తల్లిదండ్రులు తప్పకహనంకొండ లోని వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయానికి రాగలరు ఇది మన పని ఎన్ని పనులు ఉన్నా కూడా పక్కన పెట్టి సోమవారం రోజు తప్పక జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వచ్చి మన వినతి పత్రం అందజేసిన తర్వాత దీనిపై పోరాటం తప్పదు

## ఇందిరమ్మ ఇండ్ల పేరుతో జిల్లా సరిహద్దు లు దాటుతున్న ఇసుక మాఫియా

### ఇసుక రేటు నిర్ణయించాలి ఇసుక దళారుల నుండి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపడుతున్న పేదలను రక్షించాలి



**మహుబుబాబాద్ జిల్లా చిన్న గూడూరు మండలం తెలంగాణ సేన జూలై 5** : మహుబుబాబాద్ జిల్లా చిన్న గూడూరు మండల కేంద్రము నుండి, నరసింహులపేట, మరిపెడ, మండల కేంద్రాలు గా చిన్నాగుడురు ఆకేరు పరిహార ప్రాంతం నుండి మహుబుబాబాద్ జిల్లా సరిహద్దులకు రాత్రి పగలు తేడా లేకుండా ఇందిరమ్మ ఇళ్ల పేరుతో టి ఇసుక కోపన్ల పెరుతో,ఇసుకను అక్రమంగా రాత్రి పగలు తేడా లేకుండా జిల్లా సరిహద్దులకు తరలిస్తున్నారు ఇదంతా అధికారుల,అండదండలతోనే నడుస్తుందని మండల ప్రజల అనుకుంటున్నారు రోజుకి ఎన్ని కోపన్ల ఇచ్చాము ఏ బండి ఎటువైపు పోతుందో కోపన్ల పెరుతో ఏ బండి ఎన్ని సార్లు నాడుస్తుందో కూడా కనీసం పరిశీలించిన ,రెవెన్యూ సిబ్బంది, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని బహిరంగంగానే ప్రజాలు అనుకుంటున్నారు

## జూలై 9న జరుగు సార్వత్రిక సమ్మె, గ్రామీణ బంధును విజయవంతం చేయాలి




**నర్సంపేట తెలంగాణ సేన** : ఈ రోజు అఖిలపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నర్సంపేట లోని వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి కి సమ్మె నోటీసు ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్టియు (న్యూ) రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ మోడెమ్ మల్లేశం, బి ఆర్ టి యు రాష్ట్ర, జిల్లా నాయకులు గోనే యువరాజు, కొలుగురి లక్ష్మీనారాయణ, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి గుంపెల్లి మునీశ్వర్, ఏఐఎఫ్టీయూ (న్యూ) జిల్లా నాయకులు మంద మల్లయ్య, మెరుగు జనార్ధన్, అఖిలపక్ష కార్మిక సంఘాల నాయకులు బొల్లం ప్రసాద్, గాండ్ల రాములు, ఎడ్ల నాగులు, అనిల్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్టర్ల గురించే నేను మాట్లాడాను

## - చంద్రబాబు కోవర్టులని వాళ్లనే అన్నాను
## - నాయకులను గురించి ఎక్కడా మాట్లాడలేదు
## - నా వీడియో చూసి మాట్లాడండి
## - నా మాటలను వక్రీకరిస్తే సహించేది లేదు
## - విపక్ష నేతలకు ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి వార్నింగ్



**జడ్చర్ల, జులై 5 ,తెలంగాణసేన :** బనకచర్ల ప్రాజెక్టు విషయంలో చంద్రబాబు నాయుడు కోవర్ట్ లు తెలంగాణలో ఉన్నారని తాను చేసిన వాఖ్యలు కేవలం కాంట్రాక్టర్లను ఉద్దేశించి మాత్రమే తాను చెప్పానని, నాయకులను గురించి తాను ఎలాంటి కామెంట్స్ చేయలేదని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ విషయంగా తనకు సంబంధించిన వీడియోను చూడకుండానే కొందరు విపక్ష నేతలు తాను నాయకుల ఉద్దేశించి కోవర్టులంటూ మాట్లాడానని తప్పుడు ప్రచారం చేయడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో చంద్రబాబు నాయుడుకి సంబంధించినటువంటి వ్యక్తులు కాంట్రాక్టర్లుగా పని చేస్తున్నారని, వారు ఇరిగేషన్ ప్రాజెక్టులు, పెద్ద రోడ్డు కాంట్రాక్టర్లు, హైదరాబాదులో దందాలు చేస్తున్నారని వారిని టైట్ చేస్తే వారే వెళ్లి చంద్రబాబునాయుడి కాళ్లు పట్టుకొని బనకచర్ల ప్రాజెక్టు ఆపుతారని మాత్రమే తాను చెప్పానని, ఇంకా కూడా తాను ఏ నాయకుడు గురించి మాట్లాడలేదని ఈ సందర్భంగా అనిరుధ్ రెడ్డి చెప్పారు. మీడియాకు శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో అనిరుధ్ రెడ్డి తన వ్యాఖ్యలపై వివరణ ఇచ్చారు. అయితే కేటీఆర్ తో సహా కొంతమంది విపక్ష నాయకులు తాను చేసిన వ్యాఖ్యలను వక్రీకరిస్తూ చంద్రబాబు నాయుడు కోవర్ట్ అని తాను సీఎం రేవంత్ రెడ్డిని పరోక్షంగా వ్యాఖ్యానించినట్లు చెప్పడం పట్ల ఆయన ఆక్షేపణ తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి టిడిపి నుంచి వచ్చిన కారణంగా చంద్రబాబు నాయుడు కోవర్ట్ అయితే బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ కూడా టిడిపి నుంచి వచ్చారనే విషయాన్ని గుర్తు గుర్తుపెట్టుకోవాలని మరి ఆయనను కూడా చంద్రబాబు నాయుడు కోవర్టుగా పరిగణించాలా అని ప్రశ్నించారు. ఈ విషయంగా తాను చేసిన వీడియోను చూసి ఆ తర్వాతే దాని గురించి మాట్లాడాలని తన వీడియోను చూడకుండా మాట్లాడడం సబబు కాదని ఆయన హితవు చెప్పారు. తాను కేవలం కాంట్రాక్టర్ల గురించే మాట్లాడానని చంద్రబాబు కోవర్టులని వాళ్లని మాత్రమే అన్నానని నాయకుల గురించి ఎక్కడ మాట్లాడలేదని అనిరుధ్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ వివాదంలో సీఎంను లాగకండి అని ఆయన కోరారు. ఈ వీడియోను చూడకుండా తప్పుడు వ్యాఖ్యానాలను చేస్తే సహించేదే లేదని అనిరుధ్ రెడ్డి హెచ్చరించారు.

# పేదింటి ఆడపిల్లలకు అండగా కళ్యాణ లక్ష్మి పథకం

## ... ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్




**ముధోల్/జూలై 05/తెలంగాణ సేన న్యూస్.:** పేదింటి ఆడపిల్లలకు అండగా కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకం ఉన్నదని ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు. శనివారం నియోజకవర్గ కేంద్రమైన ముధోల్ లోని ఎమ్యెల్యే క్యాంపు కార్యాలయంలో ముధోల్ మండలాల లబ్ధిదారులకు షాది ముబారక్, కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ముధోల్ నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ రావు పటేల్, ముధోల్ తహసీల్దార్ శ్రీలత,బిజెపి ముధోల్ మండల అధ్యక్షులు కోరి పోతన్న,ఆత్మ చెర్మన్ నర్సారెడ్డి, బి జే వై ఎం అధ్యక్షులు సూర్య వంశీ శ్రీధర్ పటేల్, మాజీ ఎంపిటీసీ లక్ష్మి నారాయణ,మాజీ సర్పంచ్ లు శ్రీనివాస్, రాంచందర్, నాయకులు తాటీవార్ రమేష్,మోహన్ యాదవ్, సంతోష్, జీవన్, బట్టినోళ్ల సాయి, సప్పటోళ్ల పోతన్న,చిన్నారెడ్డి, నిమ్మ పోతన్న, దాతత్రి,శ్రీకాంత్,శంకర్,ఆయా గ్రామాల మాజీ ఎంపిటిసిలు, సర్పంచులు, రెవెన్యూ, అధికారులు, నాయకులు లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# డిప్యూటీ డీఎంహెచ్ వో కు ఘన సన్మానం



**ముధోల్:05జూలై(తెలంగాణ సేన న్యూస్.):** భైంసా డివిజన్ నూతన డిప్యూటీ డీఎంహెచ్ వో గా డాక్టర్ ఆకాష్ ఇటీవలే ఉద్యోగ బాధ్యతలను చేపట్టారు.దీంతో శనివారం భైంసా పట్టణంలో ముధోల్ ప్రభుత్వ సిబ్బంది ఘనంగా సన్మానించి మిఠాయి లను తినిపించారు.ఈ కార్యక్ర మంలో హెల్త్ , టీబీ సూపర్వై జర్ దత్తురామ్, లాలయ్య, ల్యాబ్ టెక్నీషియన్ గణేష్, డా టా ఎంట్రీ ఆపరేటర్ పండిత్, అంబులెన్స్ డ్రైవర్ సుభాష్ పాల్గొన్నారు

# ఉదయాన్నే బ్రష్ చేయొద్దు... బోలెడు లాభాలు మిస్...



మార్నింగ్ లేవగానే బ్రష్ చేయడం అందరికీ అలవాటు. కానీ ఉద్దేశపూర్వకంగానే ఈ పద్ధతిని మానుకోవాలని సూచిస్తున్నారు నిపుణులు. మనం రాత్రి పడుకున్నాక ఉత్పత్తి అయ్యే లాలాజలంలో విటమిన్ బి12 ఉంటుంది. ఈ విటమిన్ ను శరీరం తయారు చేయదు. కాబట్టి ఆహారం లేదా సప్లిమెంట్స్ ద్వారా తీసుకోవాల్సిన అవసరం ఉంది. దానికి బదులు ఉదయం పూట బ్రష్ చేసేకు ముందే.. నిద్ర లేవగానే నీళ్లు తాగితే ఆ లాలాజలంలోని విటమిన్ బి12 ను చిన్న ప్రేగు శోషించుకుంటుంది అంటున్నారు నిపుణులు. దీనివల్ల దంతక్షయం, దంత సమస్యలు దరిచేరవని సూచిస్తున్నారు. నోటి పుండ్లను నివారించడం, చిగుళ్ల ఆరోగ్యాన్ని మెరుగుపరచడం నుంచి నోటి కణజాల సమగ్రత, నరాల పనితీరు, హృదయనాళ ఆరోగ్యానికి మద్దతు ఇవ్వడం వరకు అనేక ప్రయోజనాలు ఉంటాయి. రక్త కణాలను ఏర్పరచడంలో, డిఎన్ఏ సృష్టి, జీవక్రియకు సహాయపడుతుంది.

## బీఎస్ఎన్ఎల్‌లో చవకైన రీఛార్జ్ ప్లాన్..

# 150 రోజుల వ్యాలిడిటీ!




జూలై నుంచి ఖర్చు పెరిగింది. జియో, ఎయిర్‌టెల్, వోడాఫోన్ ఐడియా మొబైల్ రీఛార్జ్ ధరను ఒక్కసారిగా పెంచేశాయి. ప్రతి టెలికాం కంపెనీ దాదాపు 25 శాతం టారిఫ్‌లను పెంచింది. మిగిలిన కంపెనీలు తమ రీఛార్జ్ రేట్లను పెంచగా, ప్రభుత్వ రంగ టెలికాం సంస్థ భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ (బిఎస్ఎన్ఎల్) దాని రీఛార్జ్ టారిఫ్‌లను పెంచలేదు. బదులుగా, బీఎస్ఎన్ఎల్ కొన్ని ప్లాన్‌లను అందిస్తోంది.

**బీఎస్ఎన్ఎల్ కొన్ని అద్భుతమైన ప్లాన్‌లు:**

107 రూపాయల ప్లాన్: బీఎస్ఎన్ఎల్ చౌకైన ప్లాన్‌లలో ఒకటి రూ. 107 రీఛార్జ్ ప్లాన్. దీని వాలిడిటీ 35 రోజులు. ఇది 3జీబీ 4%+% డేటాను అందిస్తుంది. అదనంగా 200 నిమిషాల ఉచిత వాయిస్ కాల్స్ అందుబాటులో ఉన్నాయి. 197 రూపాయల ప్లాన్: రూ.197 రీఛార్జ్ ప్లాన్ చెల్లుబాటు 70 రోజులు. మీకు 2జీబీ 4జీ డేటా లభిస్తుంది. అలాగే మీరు మొదటి 18 రోజుల పాటు అపరిమిత కాలింగ్, రోజుకు 100 ఎస్ఎంఎస్‌లు పొందుతారు. రూ.199 రీఛార్జ్ చేసుకుంటే 70 రోజుల పాటు అపరిమిత కాలింగ్ సౌకర్యం లభిస్తుంది. రూ. 397 ప్లాన్: ఈ ప్లాన్‌లో 150 రోజులు చెల్లుబాటు ఉంటుంది. ఇది మొదటి 30 రోజులకు 2జీబీ 4జి డేటాను అందిస్తుంది. రూ.797 ప్లాన్: ఈ ప్లాన్ రీఛార్జ్ చేసుకుంటే 300 రోజులు. ఇది మొదటి 60 రోజులకు 2జిబి 4జి డేటాను అందిస్తుంది. 1999 రూ ప్లాన్: ఈ ప్లాన్‌లోఒక సంవత్సరం వ్యాలిడిటీ పొందవచ్చు. ఇది అపరిమిత కాలింగ్, 600జీబీ 4జి డేటాను అందిస్తుంది. ఈ రీఛార్జ్ కాకుండా బీఎస్ఎన్ఎల్ ట్యూన్‌తో సహా బహుళ ప్రయోజనాలు కూడా అందుబాటులో ఉన్నాయి.

# భారత్‌లో వేగంగా విస్తరిస్తున్న జికా వైరస్..



కరోనా నుంచి కాస్త ఊపిరి తీసుకున్న ప్రజలకు ఎప్పటికప్పుడు ఏవో ఒక అంటు వ్యాధుల భయాలు వెంటాడుతూనే ఉంటున్నాయి. భారత్‌లో తాజాగా జికా వైరస్ వేగంగా విస్తరిస్తోంది. దీంతో అనేక మంది ఈ వ్యాధి బారిన పడి బాధితులుగా మారుతున్నారు. దీంతో కేంద్ర ప్రభుత్వం అలర్ట్ జారీ చేసింది. రాష్ట్రాలు దీని విషయంలో అప్రమత్తంగా ఉండాలని పిలుపు నిచ్చింది. మహారాష్ట్రలో ఈ కేసులు వేగంగా విస్తరిస్తున్నట్లు లెక్కలు చెబుతున్నాయి. దీంతో రాష్ట్రాలకు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ అలర్ట్ జారీ చేసింది. ఆసుపత్రుల్లో ఈ విషయమై ఓ నోడల్ ఆఫీసర్‌ని నియమించాలని సూచించింది. దీన్ని నియంత్రించేందుకు పాఠశాలలు, నిర్మాణ స్థలాలు, ఆఫీసులు.. తదితర చోట్ల ప్రత్యేకమైన దృష్టిని సారించాలని తెలిపింది. జికా వైరస్ ప్రధానంగా ఏడిస్ దోమల ద్వారా వ్యాప్తి చెందుతుంది. అవి మనల్ని కుడితే మనలోకి ఈ వైరస్ ప్రవేశిస్తుంది. అలా ఇది మన రక్తంలోకి చేరిపోతుంది. మల్టిప్లై అయి ఇన్‌ఫెక్షన్‌ని కలిగిస్తుంది. లైంగిక సంపర్కం, గర్భవతి అయిన స్త్రీ ప్రసవించినప్పుడు తల్లి నుంచి శిశువుకు, రక్త మార్పిడి ద్వారా వ్యాప్తి చెందుతుంది. ఈ ఇన్‌ఫెక్షన్ వల్ల మనలో కిడ్నీలు, కాలేయం, గుండె, కళ్లు, మెదడు ప్రభావితం అయ్యే అవకాశాలు ఉంటాయి. వాటి విధులను అవి సరిగ్గా నిర్వర్తించలేకపోవడంతో మనకు అనారోగ్యం ఎక్కువ అవుతుంది. గర్భంతో ఉన్న స్త్రీలకు ఈ ఇన్‌ఫెక్షన్ కలిగితే శిశువులో ఎదుగుదల లోపాలు కనిపిస్తాయి. దీంతో వారు బర్త్ డిఫెక్ట్స్‌తో పుట్టే అవకాశాలు ఉంటాయి. ఒళ్లు నొప్పులు, జ్వరం, చర్మంపై దద్దుర్లు, కీళ్ల నొప్పులు, కళ్లు ఎర్రబడటం లాంటి లక్షణాలు కనిపిస్తే అది జికా ఏమోనని మనం అనుమానించాల్సిందే. అయితే ఇది ప్రాణాంతకమైన వ్యాధి కాదని గుర్తుంచుకోవాలి. అలా అని దీన్ని తేలిగ్గానూ తీసుకోకూడదు. ఇది ఒకసారే అనేక రకాల అవయవాల మీద ప్రభావం చూపిస్తే ప్రాణాంతకం కూడా కావచ్చు. కాబట్టి దోమలు కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. చుట్టుపక్కల నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి. ఒకవేళ లక్షణాలు కనిపిస్తే ఆలస్యం చేయకుండా వైద్యుడిని సంప్రదించాలి.

# ఇన్ఫెక్షన్లు, జబ్బులు రాకుండా ఉండాలంటే..!



చక్కని మట్టివాసన, స్వచ్ఛమైన, చల్లటి గాలులు...మొత్తానికి వర్షాకాలం వచ్చేసింది. దీంతో మండే ఎండలనుంచి భారీ ఊరట లభించింది. కానీ వర్షాకాలంలో వచ్చే ఆరోగ్య సమస్యల పట్ల అప్రమత్తంగా ఉండాలి.ముఖ్యంగా చిన్నపిల్లలు, పెద్దవారి ఆరోగ్యం పట్ల మరింత శ్రద్ధ వహించాలి. ఎందుకంటే హాయినిచ్చే చిరుజల్లులే జలుబు, జ్వరం, అలెర్జీలు , ఇన్ఫెక్షన్ల ప్రమాదాన్ని కూడా మోసుకొస్తాయి. ఆహారం, నీరు కలుషితమయ్యే అవకాశాలూ ఎక్కువే. అందుకే రోగ నిరోధక శక్తిని పెంచే, పోషకాలను అందించే ఆహారాన్ని తీసుకోవాలి. అవేంటో చూద్దాం రండి.

వర్షాకాలంలో వాతావరణం తేమగా ఉంటుంది. ఫలితంగా వ్యాధికారక క్రిములు చెలరేగే అవకాశం ఉంది. దీంతో రోగనిరోధక వ్యవస్థ ప్రభావితమవుతంది. తేమ గట్‌లో హానికరమైన బ్యాక్టీరియా , శిలీంధ్రాల పెరుగుదలను కూడా పెంచుతుంది. ఇది గట్ ఫ్లోరాకు అంతరాయం కలిగిస్తుంది. ఇన్ఫెక్షన్లు చుట్టుముట్టుతాయి. కలుషితమైన ఆహారం, నీరుతో రోగాలు ప్రబలుతాయి. సాధ్యమైనంతవరకు ఈ సీజన్‌లో కాలి చల్లార్చిన నీళ్లను తాగాలి. ఆహారాలను కూడా వేడి వేడిగా తినడం ఉత్తమం. వంట ఇంట్లో సులభంగా లభించే పదార్థాలతో ఆరోగ్యాన్ని కాపాడు కోవచ్చు. పసుపు :మన నిత్యం ఆహారంలో పసుపును చేర్చుకోవాలి. ఇందులోని కర్కుమిన్ శక్తి వంతమైన యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచి,అలెర్జీ రాకుండా కాపాడుతుంది. అల్లం: యాంటీ ఇన్ఫ్లమేటరీ ,యాంటీ మైక్రోబయల్ ఏజెంట్ అంది. ఇది జీర్ణక్రియకు సహాయప డుతుంది. వాపును తగ్గిస్తుంది. శ్వాసకోశ సమస్యలతో పోరాడటానికి సహాయ పడుతుంది. వెల్లుల్లి: యాంటీ బయాటిక్, యాంటీవైరల్ లక్షణాల పవర్‌హౌస్ వెల్లుల్లి. రోగనిరోధక వ్యవస్థను బలపరుస్తుంది, జలుబు, దగ్గు, ఇతర ఇన్‌ఫెక్షన్లను నివారించడంలో సాయ పడుతుంది. పెరుగు : ప్రోబయోటిక్స్‌తో నిండిన పెరుగు మెరుగైన జీర్ణక్రియకు తోడ్పడుతుంది. ఆరోగ్య కరమైన గట్ బ్యాక్టీరియాను ప్రోత్సహిస్తుంది. రోగనిరోధక శక్తిని పెంచి జీర్ణశయాంతర ఇన్ఫెక్షన్లను నివారిస్తుంది. కాకరకాయ:కాకర యాంటీమైక్రోబయల్లక్షణాలు జీర్ణవ్యవస్థను శుభ్రపరుస్తాయి.రక్తంలో చక్కెర నిర్వహణలో సహాయపడతాయి అలాగే ఈ సీజన్‌లోలభించే బీర,సొర లాంటి తీగ జాతి కూరగాయలు ఎక్కువగా తీసుకోవాలి.

**తాజా ఆకుకూరలు :** తోటకూర, బచ్చలికూర, పాలకూర తదితర ఆకుకూరలనుఎక్కువగా తీసుకోవాలి. విటమిన్లు, ఖనిజాలు యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా లభిస్తాయి. రోగనిరోధక శక్తిని బలోపేతం చేసి,ఇన్ఫెక్షన్ల ప్రమాదాన్ని తగ్గిస్తాయి.

సిట్రస్ పండ్లు: రోగ నిరోధక శక్తిని పెంచే సిట్రస్ పండ్లను ఎక్కువగా తీసుకోవాలి. నారింజ, నిమ్మలో విటమిన్ సీ పుష్కలంగా ఉంటుంది. కీలకమైన రోగనిరోధక శక్తిని పెంచుతుంది.

**తులసి:** ఆయుర్వేదంలో తులసి ఔషధ గుణాలకు అపారమైన ప్రాముఖ్యత ఉంది. రోగ నిరోధక శక్తిని పెంచే సామర్థ్యాలతో పాటు , తులసి చికాకు కలిగించే అలెర్జీ లక్షణాలతో పోరాడుతుంది. తాజా తులసి ఆకులను నమలవచ్చు. లేదా టీలో నాలుగు తులసి ఆకులు వేసుకున్నా మంచిదే. ముఖ్యంగా చిన్నపిల్లలకు కొద్దిగా అల్లం, తులసి ఆకులతో మరగించిన నీళ్లకు కొద్దిగా తేనె కలిపి తాగిస్తే మంచిది.

వీటితో పాటు చల్లని వాతావరణానికి దూరంగా ఉండాలి. పిల్లలు, పెద్దవాళ్లు చలినుంచి కాపాడే ఉలెన్ దుస్తులు వాడాలి. అలాగే బహిరంగ ప్రదేశాల్లో మాస్క్ ధరించడం వంటి జాగ్రత్తలు తీసుకోవాలి.

# ప్రతి ముగ్గురు భారతీయుల్లో ఒకరు ఈ ప్రమాదకరమైన వ్యాధితో బాధపడుతున్నారు"



చాలా ప్రమాదకరమైన వ్యాధులు వస్తాయి. భారత్‌లో ఈ వ్యాధి వేగంగా విస్తరిస్తోంది. భారతీయుల్లో ముగ్గురిలో ఒకరికి ఫ్యాటీ లివర్ వ్యాధి ఉంది. ఈ విషయాన్ని కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ ఇటీవల ఓ సదస్సులో తెలిపారు. నాన్-ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్ అనేది సాధారణ జీవక్రియ కాలేయ రుగ్మత అని నిపుణులు చెబుతున్నారు, ఇది తరువాత సిర్రోసిస్ మరియు ప్రైమరీ లివర్ క్యాన్సర్‌గా మారుతుంది. చాలా మందిలో, ఫ్యాటీ లివర్ సమస్యలు మధుమేహం, అధిక రక్తపోటు, గుండె జబ్బులు మరియు అనేక ఇతర వ్యాధుల ముందు ఉంటాయి.

చాలా మందిలో, ఫ్యాటీ లివర్ సమస్యలు మధుమేహం, అధిక రక్తపోటు, గుండె జబ్బులు మరియు అనేక ఇతర వ్యాధుల ముందు ఉంటాయి. ఫ్యాటీ లివర్ చాలా ప్రమాదకరమైన వ్యాధి. దీని వల్ల


### కొవ్వు కాలేయం అంటే ఏమిటి?.....

శరీరంలో ప్రోటీన్, లిపిడ్ మరియు బిలిరుబిన్‌లను నియంత్రించడానికి కాలేయం పనిచేస్తుంది. ఆహారంలో ఎక్కువ కొవ్వు మరియు కేలరీలు తీసుకోవడం మరియు తక్కువ శారీరక శ్రమ చేయడం వల్ల కాలేయంలో కొవ్వు పేరుకుపోతుంది, దీనిని ఫ్యాటీ లివర్ అంటారు. ఈ సమస్య మద్యపానం చేసేవారిలోనే కాకుండా అధిక బరువు మరియు %దీవీ×% ఉన్న తాగనివారిలో కూడా ఎక్కువగా ఉంటుంది.

### ఫ్యాటీ లివర్ పెరగడానికి కారణాలు....

భారత్, యూరప్ దేశాల్లో జీవనశైలి, ఆహారంలో చాలా మార్పులు చోటుచేసుకున్నాయని, వీటి కారణంగా మధుమేహం, ఊబకాయం వంటి మెటబాలిక్ సింగ్రోమ్స్ పెరుగుతున్నాయని డాక్టర్ జితేంద్ర సింగ్ తెలిపారు. దీని కారణంగా, నాన్-ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ వ్యాధి కేసులు కూడా పెరుగుతున్నాయి. తక్కువ బరువు ఉన్న వ్యక్తులు కూడా ఎక్కువ ప్రమాదంలో ఉన్నారు. నాన్-ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్ మరియు ఆల్కహాలిక్ లివర్ డిసీజ్ స్టీటోసిస్ నుండి స్టీటోహెపటైటిస్ సిర్రోసిస్ మరియు హెచ్‌సిసి వరకు ఒకే విధమైన ప్రభావాలను చూపుతాయి. భారతదేశంలో, ఈ వ్యాధి చాలా తక్కువ బరువు ఉన్నవారిలో దాదాపు 20% మందిలో సంభవిస్తుంది, అయితే పాశ్చాత్య దేశాలలో, నాన్-ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ వ్యాధి యొక్క చాలా సందర్భాలలో ఊబకాయానికి సంబంధించినవి. మీ ఆహారంలో కొవ్వు మరియు కార్బోహైడ్రేట్‌లను తగ్గించండి., శారీరక శ్రమను పెంచండి., కొవ్వు కాలేయాన్ని తగ్గించడం గురించి మీ డాక్టర్‌తో మాట్లాడండి.

# ఈఎంఐలు కట్టేవారికి షాక్..!



దేశంలోని అతిపెద్ద ప్రైవేట్ రంగ బ్యాంకు హెచ్‌డీఎఫ్‌సీ కస్టమర్లకు షాక్ తగిలింది. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ కొన్ని పీరియడ్ లోన్‌లపై ఎంసీఎల్‌ఆర్‌ని సవరించింది. ఇది హోమ్ లోన్‌లు, పర్సనల్ లోన్‌లు, ఆటో లోన్‌లతో సహా అన్ని రకాల ఫ్లోటింగ్ లోన్‌ల ఈఎంఐని ప్రభావితం చేస్తుంది. ఎంసీఎల్‌ఆర్ పెరిగినప్పుడు, రుణ వడ్డీ పెరుగుతుంది. ఇప్పటికే ఉన్న కస్టమర్ల ఈఎంఐ పెరుగుతుంది. ఈ కొత్త రేట్లు ఈరోజు జూలై 8 నుంచి అమలులోకి వచ్చాయి. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్-బేస్డ్ లెండింగ్ రేట్ (ఎంసిఎల్‌ఆర్) బెంచ్‌మార్క్ 9.05% నుంచి 9.40% మధ్య ఉండగా బ్యాంక్ దీన్ని 0.10 శాతం వరకు పెంచింది.

**కొత్త ఎంసీఎల్‌ఆర్‌లు ఇవే..**

- హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ఓవర్‌నైట్ ఎంసీఎల్‌ఆర్ 8.95 నుంచి 9.05 శాతానికి పెరిగింది.
- ఒక నెల ఎంసీఎల్‌ఆర్ 9 శాతం నుంచి 9.10 శాతానిక పెరిగింది.
- మూడు నెలల ఎంసీఎల్‌ఆర్ కూడా 9.15 శాతం నుంచి9.20 శాతానికి పెరిగింది.
- ఆరు నెలల ఎంసీఎల్‌ఆర్ 9.30 శాతం నుంచి 9.35 శాతానికి పెరిగింది.
- ఒక సంవత్సరం కంటే ఎక్కువ కాలానికి ఎంసీఎల్‌ఆర్ 9.30 శాతం నుంచి 9.40 శాతానికి పెరిగింది.

(ఇది అనేక రకాల రుణాలకు అనుసంధానమై ఉంటుంది)

- 2 సంవత్సరాల కంటే ఎక్కువ కాలానికి ఎంసీఎల్‌ఆర్ 9.30 శాతం నుంచి 9.40 శాతానికి పెరిగింది.
- 3 సంవత్సరాల కంటే ఎక్కువ కాలానికి ఎంసీఎల్‌ఆర్ 9.35 శాతం నుంచి 9.40 శాతానికి పెరిగింది.

## మీ పేరు మీద ఎన్ని సిమ్ కార్డులు ఉన్నాయో చెక్ చేసుకోండి

# లేకుంటే మీకు భారీ జరిమానా తప్పదు..



హైదరాబాద్: ప్రభుత్వం ప్రతి ఐదేళ్లలో ప్రజలకు ఏదో ఒక మెలిక పెడుతోంది. ఇప్పుడు తాజాగా సిమ్ కార్డుల పరిమితిపై దృష్టి సారించింది. గతంలో గుర్తింపు కార్డు ఏదో ఒకటి ఉంటే సరిపోయేది. తర్వాత రాను రాను నియమాలు పెంచేశారు. గతంలో రెసిడెన్స్ సర్టిఫికేట్, ఎడ్యుకేషన్ సర్టిఫికేట్, ఇన్కమ్ సర్టిఫికేట్, కేస్ట్ సర్టిఫికేట్ ఇలా ఉంటుండేవి. వాటి తర్వాత రేషన్ కార్డు, ఓటర్ కార్డు, పాన్ కార్డు, ఆధార్ కార్డు అంటూ నియమాలు పెంచేశారు. ఇప్పుడు తాజాగా మీకు ఎన్ని సిమ్ కార్డులు ఉండాలో ఆంక్ష పెడుతున్నారు. అసలు టెలికామ్ చట్టం ఏమి చెబుతోంది? ఒక వ్యక్తి (జమ్మూకశ్మీర్, అస్సాం, ఈశాన్య రాష్ట్రాలు తప్పించి) ఏ రాష్ట్ర పౌరుడైనా తన పేరిట తొమ్మిది వరకు సిమ్ కార్డులు కలిగి ఉండొచ్చని నియమం ఉంది. కొత్త టెలికామ్ చట్టం 2023 ప్రకారం నిర్ధారించిన దానికన్నా ఎక్కువ సిమ్ కార్డులు ఉంటే బాధ్యుడిని చేస్తారు. మీరు ఆరు లేక తొమ్మిది కన్నా ఎక్కువ సిమ్ కార్డులను కలిగి ఉంటే మీరు పెనాల్టీ చెల్లించాల్సి ఉంటుంది. మొదటి సారి చేసే అపరాధానికి రూ. 50000 పెనాల్టీ, తర్వాత అదే తప్పు చేస్తే రూ.200000 వరకు పెనాల్టీ పెరుగుతుంది. ప్రస్తుతానికి సిమ్ కార్డులపై పరిమితి ఖచ్చితంగా ఆచరించనప్పటికీ, మోసపూరితంగా సిమ్ కార్డులు తీసుకుంటే మూడేళ్ల జైలు శిక్ష, రూ. 50 లక్షల వరకు జరిమాన పడే అవకాశం ఉంది. నిర్ణీత పరిమితికి మించి మీరు సిమ్ కార్డులు కలిగి ఉంటే, లేదా మీ పేరిట వేరే వారు సిమ్ కార్డులు తీసుకున్నా మీరు భాధ్యులు కావొచ్చు. మీ పేరిట ఎన్ని సిమ్ కార్డులున్నవి ట్రాక్ చేసుకోండి. మీ పేరు మీద వేరే వారు సిమ్ కార్డు తీసుకుని మోసపూరిత వ్యవహారాలకు ఉపయోగిస్తే%ౌ%మీకు ముప్పు రావొచ్చు. అందుకనే మీ పేరిట ఎన్ని సిమ్ కార్డులు ఉన్నాయన్నది చెక్ చేసుకోండి. అందుకు మీరు 'సంచార్ సాథీ' స్టైప్ అనే పోర్టల్ కు వెళ్లి అప్పుడప్పుడు చెక్ చేసుకోవాలి. సంచార్ సాథీ పోర్టల్ మీ ఆధార్ కార్డుతో ఎన్ని సిమ్ కార్డులు ఉన్నాయో చూపుతుంది. దానిలో మీకు మూడు ఆప్షన్లు కనిపిస్తాయి- అవి: 'నాట్ మై నంబర్', 'నాట్ రిక్వయిర్డ్', 'రిక్వయిర్డ్' అని మూడు ఆప్షన్లు ఉంటాయి. మీరు మీకు కావలసిన ఆప్షన్ పై క్లిక్ చేయాల్సి ఉంటుంది. తన పేరిట తొమ్మిది కన్నా ఎక్కువ సిమ్ కార్డులున్న వారు రీ-వెరిఫికేషన్ చేసుకోవలసి ఉంటుంది. మీ మొబైల్ నంబర్ రీ-వెరిఫికేషన్ కోసం ఫ్లాగ్ అయి ఉంటే మీరు మూడు ఆప్షన్లలో ఏదో ఒకటి చేయాల్సి ఉంటుంది. ఆ మూడు ఆప్షన్లు: సరెండర్/ ట్రాన్స్ ఫర్/ డిస్ కనెక్షన్. నిర్ధారిత సంఖ్య కన్నా ఎక్కువ సిమ్ కార్డులు ఉంటే మీకు నోటీస్ రావొచ్చు. నోటీసు రాక ముందే మీరు మీ పరిమితిలో ఉంటే మీకు ఎలాంటి పెనాల్టీ పడదు. కానీ నోటీసు వచ్చిందో పెనాల్టీ తప్పదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. కనుక తస్మాత్ జాగ్రత్త!

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక
ఆదివారం 06 - 07 - 2025

# తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, బ్రాహులి.. ప్రాచీన ద్రవిడ భాష ఏది?



గతవారం నటుడు కమల్ హాసన్ తమిళం నుంచి కన్నడ భాష పుట్టిందని ప్రకటించి ఒక పెద్ద వివాదానికి తెరదీశారు. ఏ భాష ప్రాచీనమైనది? అన్న ప్రశ్న 20వ శతాబ్దపు మధ్యనాటి నుంచి ఈ గడ్డపై రాజకీయంగా వేడి పుట్టిస్తూనే ఉన్నది. ఈ జాతీయత ఆగ్రహావేశాల అడుగున పురావృక్షశాస్త్రవేత్తలు, భాషా చరిత్రకారులు, పురావస్తు శాస్త్రవేత్తలు కనిపెట్టిన అబ్బురపరిచే విషయాలు ఎన్నో దాగున్నాయి. అంతరించిపోయిన గంగా మైదానపు 'లాంగ్వేజ్ ఎక్స్' నుంచి ఆగ్నేయాసియా భాషల మూలాలు, మూల ద్రవిడ భాషీయుల ప్రాదేశికత వరకు లోతుగా తరచి చూస్తే చరిత్ర పూర్వ భారతీయ భాషలు ఇప్పటిలాగే ఎంతో వైవిధ్యంతో కూడుకొని ఉన్నట్టు స్పష్టమైపోతుంది. అసలు ద్రవిడ భాషలు ఎక్కడి నుంచి వచ్చాయి? ఈ రోజుల్లో ద్రవిడియన్ లేదా ద్రవిడ అనే మాటను భారతదేశంలోని దక్షిణాది రాష్ట్రాలకు సంబంధించి ఉపయోగిస్తున్నారు. ఇది జాతీయత, సంస్కృతి, రాజకీయాలతో ముడిపడి ఉంది. కానీ, నేను ఇక్కడ భాషాపరమైన అర్థంలో మాత్రమే దీన్ని ఉపయోగిస్తున్నాను. ద్రవిడియన్ భాషలపై భద్రిరాజు కృష్ణమూర్తి రాసిన 'ద్రవిడియన్ లాంగ్వేజేస్' (2003) ప్రకారం భారతదేశపు దక్షిణాగ్రం నుంచి మధ్య భారతం వరకు ఈ భాషలను మాట్లాడుతారు. ఒకే ఒక ఉలిపికట్టె ద్రవిడభాష.. బ్రాహుయీ ప్రస్తుత పాకిస్థాన్‌లోని బలూచిస్థాన్ పశ్చిమ ప్రాంతంలో ఉంది. పురామానవ శాస్త్రవేత్త, చరిత్రకారుడు థామస్ ట్రావుట్మన్ 'ద్రవిడియన్ కిన్‌షిప్' (1981) పుస్తకంలో మహారాష్ట్రలోని అనేక స్థలనామాల్లో ద్రవిడియన్ పదాలు అంతర్లీనంగా ఉన్నాయని, అంతేకాకుండా ద్ర విడియన్ సాంస్కృతిక ఆచారాలు.. మేనరికపు పెండ్లిళ్ల వంటివి కూడా అక్కడ విస్తారంగా ఉ న్నాయని రాశారు. ఆ మాటకు వస్తే సింధ్, గుజరాత్ ప్రాంతాల్లో కూడా ఈ ప్రభావాలున్నాయని ఆయన చెప్పారు. ద్రవిడ భాషలు మాట్లాడేవారు భారత్‌లో అత్యంత విస్తారంగా ఉన్నారని దీన్ని బట్టి మనకు అర్థమవుతున్నది. ఈ సువిశాలమైన భౌగోళిక విస్తృతిని గమనిస్తే 'అసలైన' ద్రవిడ భాషీయులు ఎవరు? వారు ఎలా విస్తరించారు? ఎందుకు విస్తరించారు? అనే ప్రశ్న సహజంగానే ముందుకొస్తుంది. అన్ని ద్రవిడ భాషల తొలినాళ్ల సామ్యాలను పరిశీలిస్తే మనం నేటి భాషలన్నిటి ఆవిర్భావానికి మూలమైన ఒక ఆది-ద్రవిడియన్ భాషను ఊహించుకోవచ్చు. అప్పటివాళ్లు చూసిన మొక్కలు ఏవో, జంతువులు ఏవో, వారు బతికిన వాతావరణ పరిస్థితులు ఎలాంటివో, వారి రాజకీయాలేమిటో, వారి ఇండ్లు ఎలా ఉండేవో అంచనా వేసుకోవచ్చు. ఆ తర్వాత ఉపఖండ పర్యావరణం, పురావస్తు తవ్వకాల్లో వెలుగుచూసిన విషయాలను బేరీజు వేసుకొని పోలికలు చూసుకోవచ్చు. సుప్రసిద్ధ భాషాశాస్త్రవేత్త ఫ్రాంక్లిన్ సి సౌత్‌వర్త్ తన 'ప్రోటో ద్రవిడియన్ అగ్రికల్చర్' (2005) అనే పరిశోధన పత్రంలో కనిపించకుండాపోయిన పాతకాలపు ప్రపంచాన్ని శ్రమకోర్చి పునర్నిర్మించారు. మూలద్రవిడ భాష మాట్లాడేవారు రాజును ఉద్దేశించిన పదాన్నే మట్టి గుడిసెకు, మొత్తంగా ఊరికీ వాడేవాళ్లు. అంటే చిన్నచిన్న గూడేలు ఉండటం, అందులో దగ్గరి బంధువులు నివసించడం అందుకు కారణం కావచ్చు. వారికి ఎన్నో వ్యవసాయ, వేట పనిముట్ల గురించి, అనేక అడవి జంతువుల గురించిన జ్ఞానం ఉండేది. క్రీ.పూ. 3వ సహస్రాబ్దిలో సింధునది లోయలో హరప్పా నాగరికత వెల్లివిరుస్తున్న రోజుల్లో మూల ద్రవిడులకు అనేక పంటల గురించి, ముఖ్యంగా జొన్నలు, కొర్రలు, పప్పు ధాన్యాల వంటి అనేక పంటల గురించి బాగా తెలుసు. పశువుల కొట్టాలు, గొర్రెలు, మేకల పెంపకం గురించిన ప్రత్యేకమైన పదాలు వారు ఉపయోగించేవారు. ఇక చివరగా ప్రాచీన వృక్షశాస్త్రవేత్త డోరియన్ క్యూ ఫుల్లర్ తన 'నాన్ హ్యూమన్ జెనెటిక్స్: అగ్రికల్చరల్ ఆరిజిన్స్ అండ్ హిస్టారికల్ లింగ్విస్టిక్స్ ఇన్ సౌత్ ఏషియా' (2007)లో మూల ద్రవిడభాషలు పొడినేలల్లో, చిట్టడవుల మధ్య ఎక్కువకాలం నివసించిన సమాజాల నుంచి వచ్చాయని చెప్పారు. ఈ వర్గీకరణలన్నిటికీ చక్కగా సరిపోయే ప్రాంతం ఒకటి ఉంది. ఆధునిక ద్రవిడ భాషా కుటుంబాలు ఉత్తరాది, మధ్య భారతం, దక్షిణ మధ్య భారతం, దక్షిణాది.. ఒకదానితో ఒకటి కలగాపులగం అయిపోయిన ప్రాంతం అది. బహుశా ఇప్పటి భాషలన్నిటి ఆవిర్భావానికి అదే మూలస్థానమై ఉంటుందని దక్షిణాది నవీన శిలాయుగ దశకు చెందిన పురాతత్వ ప్రదేశాల్లో చిన్నచిన్న మట్టి ఇండ్లు, అటవీ, పెంపుడు జంతువులు, పంటల అవశేషాలపై విస్తారంగా జరిగిన పురాతత్వ పరిశోధనల ద్వారా తెలుస్తున్నది. సౌత్‌వర్త్ మూల ద్రవిడ భాషలో మొక్కలకు సంబంధించి సూచించిన పదజాలం దక్షిణాది నవీన శిలాయుగ పురావస్తు ప్రదేశాల్లో వినిపించే మాటలతో 73 శాతం సరిపోతున్నది. ప్రస్తుతం దక్షిణ భారత భాషా జాతీయవాద ఘర్షణలు, ఉద్రిక్తతలు జరుగుతున్న ప్రాంతానికి ఇది ఎంతో దూరంలో ఉండటం గమనార్హం. అవి దక్షిణ కర్ణాటక లేదా తమిళనాడు నుంచో రాలేదు. మూల ద్రవిడ భాషలు అభివృద్ధి చెందాయని చెప్పే ప్రాంతం ప్రస్తుత ఉత్తర కర్ణాటక, ఏపీ పరిధిలోకి వచ్చే కృష్ణా-గోదావరి లోయలో ఉండటం విశేషం. అంటే ఒక విషయం ఇక్కడ స్పష్టం చేయాలి. పైన చెప్పిన విషయాల అర్థం అన్ని ద్రవిడ భాషలు కృష్ణా-గోదావరి లోయలోంచి పుట్టుకు వచ్చాయని కాదు. నిజానికి ఎవరు, ఎక్కడి నుంచి వచ్చారు? ఎవరి మూలాలు ఎక్కడున్నాయి? అనేది చాలా క్లిష్టమైన ప్రశ్న. తూర్పు ఆఫ్రికా నుంచి ఆధునిక మానవుడు వచ్చాడనేది మాత్రమే నికరమైన సత్యం. నిజానికి మూలద్రవిడ భాషలోనూ ప్రస్తుతం ఆగ్నేయాసియా యాసలో ఎక్కువగా మాట్లాడే ఆస్ట్రో-ఏషియాటిక్ భాషా కుటుంబానికి చెందిన, భారత్‌లో వాటి ప్రతినిధులైన ఒడిశా, ఛత్తీస్‌గఢ్‌లోని 'ముండా' భాషలకు చెందిన కొన్ని పదాలుండేవి. తొలి దశ ద్రవిడులు సైతం కృష్ణా-గోదావరి లోయకు వేరే ఎక్కడి నుంచో, దారిలో ఇతర భాషల పదాలు గ్రహిస్తూ, వలస వచ్చారని ఇది సూచిస్తున్నది. కొన్ని జన్యుపరమైన, భాషా పరమైన సిద్ధాంతాలు ద్రవిడియన్ భాషలు ఇరాన్ పీఠభూమి నుంచి, హరప్పా నాగరికత నుంచి వచ్చాయని సూచిస్తాయి. కానీ, అది ప్రస్తుతం చర్చనీయాంశం కాదు. ఆసక్తికరమైన విషయం ఏమంటే.. మూల ద్రవిడభాష దక్షిణాది నవీన శిలా యుగపు తవ్వకాలకు అచ్చుగుద్దినట్టు సరిపోయేదేమీ కాదు. దక్షిణాది నవీన శిలాయుగపు మనుషులు కుండల్లో ఖననం చేసే ఆచారాన్ని పాటించేవారు. అయితే మూల ద్రవిడంలో ఆ ఖననానికి సంబంధించిన పదజాలం లేదు. అదేవిధంగా హరప్పా నాగరికతకు సంబంధించిన అంశాలతోనూ అవి సరిపోవు. హరప్పా నగరాలను చూస్తే వారికి ఇంజినీరింగ్, జామెట్రీకి సంబంధించి బోలెడు పదజాలం ఉండవచ్చని అనిపిస్తుంది. కానీ, మూల ద్రవిడంలో అలాంటి పదాలేవీ లేవు. మూల ద్రవిడంలో 'ఖడ్గమృగం' అనేదానికి సమాన పదం లేదు. హరప్పా ముద్రలపై ఈ ప్రాణి తరచుగా కనిపించడం తెలిసిందే. అంటే ద్రవిడియన్ మాట్లాడేవాళ్లు హరప్పా నగరాల్లో లేరని దీన్నిబట్టి చెప్పడానికి వీల్లేదు. అంతటి విస్తృతమైన నాగరికతలో బహుళ భాషలు ఉండే అవకాశం ఉంది. అంటే ఇప్పుడు అంతరించిపోయిన ద్రవిడ కుటుంబానికి చెందిన ఓ భాష అక్కడ ఉపయోగించి ఉంటారు. తర్వాత కాలంలో మూల ద్రవిడం నుంచి విడిగా అది పరిణామం చెంది ఉంటుంది. మూల ద్రవిడ భాషలో పంటలకు సంబంధించి, ముఖ్యంగా గోధుమ గురించిన పదాలున్నాయి. వీటి మూలాలు హరప్పాలో ఉండవచ్చు. అంటే వ్యవసాయపరమైన ఇచ్చిపుచ్చుకోవడాలను ఇది సూచిస్తున్నది. నిజమైన ద్రవిడ మాతృభూమి ఏది? అనేది ఇప్పటికీ అస్పష్టమే. క్రీస్తుపూర్వం మూడవ సహస్రాబ్దిలో మూల ద్రవిడం మాట్లాడేవారు దక్షిణ భారత ద్వీపకల్పంలో వ్యవసాయం చేసేవారు. క్రీస్తుపూర్వం 11వ శతాబ్ది ప్రాంతంలో వారి జనాభా ఒక్కసారిగా పెరగడంతో భారత ఉపఖండమంతటా తెరలు తెరలుగా వారు వ్యాపించారు. స్థూలంగా చెప్పాలంటే, చిరుధాన్యాలు, పప్పులు, దుంపల పొడినేలల సేద్యం అనేది మూల ద్రవిడ వ్యవసాయ విధానాలుగా ఉండేవి. క్రీస్తుపూర్వం మొదటి సహస్రాబ్దిలో పత్తి, చెరకు వంటి వాణిజ్య పంటలతో పాటు ఆరుతడి వరి సేద్యం కూడా వచ్చిచేరింది. ఏతావాతా వరి అనేది కీలక స్థానంలోకి వచ్చి చేరింది. శతాబ్దాల క్రమంలో ద్రవిడ భాషీయులు జంతువులు, పంటలకు సంబంధించిన మాటలను ఉత్తర భారతదేశం మాత్రమే కాకుండా ఆగ్నేయాసియా భాషల నుంచి కూడా ఇచ్చిపుచ్చుకున్నారు. అందులో ఒక శాఖ దక్షిణాభిముఖంగా వెళ్లి దక్షిణాది ద్రవిడ భాషల అభివృద్ధికి దోహదం చేసి ఉంటుంది. కొన్ని బృందాలు నీలగిరి కొండల్లోకి పాకాయి. దీంతో ఇరుళ, తోడా వంటి భాషలు ఆవిర్భవించాయి. కోస్తా మైదాన ప్రాంతాల్లో కన్నడ, తమిళ, మలయాళ భాషలు ఆవిర్భవించాయి. ఇప్పుడు తమిళంగా పరివర్తన చెందిన భాష సుమారు క్రీస్తుపూర్వం 600 నాటికి ప్రత్యేక శాఖగా అభివృద్ధి చెంది ఉంటుందని కృష్ణమూర్తి 'ద్రవిడ భాషలు' గ్రంథంలో రాశారు. మూడు శతాబ్దాల తర్వాత అది పాత తమిళంగా అభివృద్ధి చెందింది. మొట్టమొదటిసారిగా వర్ణమాల కలిగిన, రాయదగ్గ భాషగా పరివర్తనం చెందింది. పాత తమిళం అనేక యాసలతో కూడి ఉండేది. కాలక్రమంలో అది మధ్య తమిళం, ఆధునిక తమిళంగా రూపుదిద్దుకుంది. క్రీస్తుపూర్వం 800-1200 మధ్యకాలంలో కొన్ని తమిళ యాసలు కలిసి మలయాళ శాఖగా మారిపోయాయి. కన్నడ భాష మూలం తమిళంలో లేదని మనం నమ్మకంగా చెప్పవచ్చు. కన్నడ అనేది ఇక్కడ నీలగిరుల నుంచి పాత తమిళం దాకా సంబంధం ఉన్న దక్షిణ ద్రవిడ భాష. అయితే దాని మూలరూపాలు మనకు ఇప్పుడు కనిపించకుండాపోయాయి. దురదృష్టవశాత్తు అతి ప్రాచీన కన్నడ లిపి అనేది 450 క్రీస్తు శకం నాటిది మాత్రమే లభిస్తున్నది. దీంతో అంతకు మునుపటి శతాబ్దాల్లో ఈ భాష ఎలా పరిణామం చెందిందనేది మనకు తెలియరావడం లేదు. తర్వాత కాలంలోనూ కన్నడలో అనేక ప్రాంతీయ యాసలు పుట్టుకువచ్చి అవి పాత కన్నడం, మధ్య కన్నడం, నవీన కన్నడంగా పరిణామం చెందాయి. ఉత్తర కర్ణాటకలో కన్నడ యాసల్లో మరాఠీ వంటి ఎన్నో ఆర్యన్ భాషల నుంచి వచ్చిచేరిన పదాలూ కనిపిస్తాయి. అందులోనూ ద్రవిడ అంతర్లీన లక్షణాలు కలిగిన పదాలే అధికం. ఈ భాషాపరమైన అరువులు, పరిణామాలు, వలసలు, మార్పిడులు అనే సంక్లిష్ట మిశ్రమాలే భారతీయుల కథగా, ఆ మాటకు వస్తే యావత్తు మానవాళి గాథగా అంతకంతకూ మనకు స్పష్టమవుతున్నది. రుగ్వేద సంస్కృతం మరో ఉదాహరణ. క్రీస్తుపూర్వం 1500 నాటికే తొలినాళ్ల ఇండో-ఆర్యన్ భాషలు పంజాబ్ ప్రాంతంలోని అంతరించిపోయిన ఆస్ట్రో-ఏషియాటిక్ భాషల నుంచి గణనీయ స్థాయిలో పదాలను సంతరించుకున్నాయని భాషా శాస్త్రవేత్త, వేదపండితుడైన ప్రొఫెసర్ మైకేల్ విట్జెల్ 'సబ్‌స్ట్రేట్ లాంగ్వేజెస్ ఇన్ ఓల్డ్ ఇండో-ఆర్యన్' అనే పుస్తకంలో (1999)లో రాశారు. అందులో ఊహాత్మకమైన సింధ్ ప్రాంతపు హరప్పా భాష 'మెలూహాన్', గంగా మైదానాల్లోని నవీన శిలాయుగపు రైతులు మాట్లాడిన 'లాంగ్వేజ్ ఎక్స్' అనే మరో భాష ఉన్నాయి. కొన్ని శతాబ్దాల తర్వాత క్రీస్తుపూర్వం 800 నాటికి వేదాల్లో ద్రవిడ పదాలు కనిపించడం మొదలైంది. ప్రస్తుతం అంతరించిపోయిన ఉత్తర ద్రవిడ భాషలు బహుశా అందుకు కారణం కావచ్చు. పైన వివరించినట్టుగా తమిళ సాహిత్యం, లిఖిత భాష క్రీస్తుపూర్వం 300 నుంచి మనకు కనిపిస్తున్నది. తొట్టతొలి తమిళ సాహిత్యం కవుల సమ్మేళనాల్లో రూపొందించిన 'సంగం' కవిత్వం రూపంలో లభిస్తున్నది. 'సంగం' అనే మాటే ఇండో-ఆర్యన్ భాషల నుంచి తీసుకున్నట్టు భాషా శాస్త్రవేత్తల ఏకాభిప్రాయంగా ఉంది. పాత తమిళ కవులకూ వైదిక మతాచారాలు తెలుసుననేదీ స్పష్టమే. ఈలోగా అదే సమయంలో ఉత్తరాదిలో ప్రాకృత సాహిత్యం వికాసం పొందింది. మతంలో, యజ్ఞయాగాదుల్లో సంస్కృతంపై అది పైచెయ్యి సాధించింది. బహుశా ప్రస్తుతం అంతరించిపోయిన ప్రాంతీయ ద్రవిడ భాషలు మాట్లాడేవారు ఉత్తరాది ప్రధాన స్రవంతిలో కలిసిపోవడం వల్ల ప్రాకృతం అభివృద్ధి చెందిందని భద్రిరాజు కృష్ణమూర్తి (ద్రవిడ భాషలు) అభిప్రాయం. ఇక క్రీస్తు శకం 600 నుంచి మొదలయ్యే మధ్యయుగాల్లో కన్నడ, తమిళం సహా దక్షిణాది ప్రధాన ద్రవిడ భాషలు అప్పటికే పునరుజ్జీవనం పొందిన ప్రాచీన భాష సంస్కృతం నుంచి రాజకీయ, వ్యాకరణ, మతపరమైన పదాలను అరువు తీసుకున్నాయి.

# ఓటు చైతన్య ప్రజ్వలనం




పద్యం ప్రాచీనం. ఎన్నికలు ఆధునికం. సాహితీ ప్రవీణుడైన కవి ఏనుగు నరసింహారెడ్డి ఈ రెండింటికీ తన కవితా ప్రతిభతో వారధి కట్టి ప్రజలను చైతన్య శిఖరపు అంచులదాకా నడిపిస్తాడు. ప్రజల భాషలో పద్యాలను సరికొత్తగా మెరిపిస్తాడు. తన తెలంగాణ మట్టితల్లి మాటల నుడికారపు సొంపులతో ప్రజాస్వామ్యానికి మూలాధారమైన ఓటు విలువను బోధపరుస్తాడు.'ఏడుకోలల బాయి' అనే ఎన్నికల శతకంలోకి పాఠకులను దింపి వారి హృదయాల్లో చైతన్య జల్లులను కురిపిస్తాడు. సాధారణంగా కవి కంటి ముందు కదలాడిన దృశ్యం, ఆ కవి అనుభవంలోని ఒక విషయ ప్రభావం పద్యం, కథ, కవిత లేదా ఇతర ఏదైనా సాహితీ రూపకంగా ఆవిర్భవిస్తుంది. అంతటితో ఆగిపోక ఆ సాహితీ రూపకం ప్రభావం సంఘం మీద కూడా పడుతుంది. తద్వారా అజ్ఞానావస్థలో ఉన్న ప్రజానీకంలో జ్ఞానాన్ని ప్రజ్వలిస్తుంది. కవిగా, ప్రజాసేవకుడిగా, అడిషనల్ కలెక్టర్‌గా ఎదిగిన క్రమంలో ఏనుగు నరసింహారెడ్డి తన అనుభవంలోకి వచ్చిన వివిధ అంశాల నుంచి వారిలో పెంపొందిన భావ సముదాయం శక్తివంతమైనది. అది కవి చుట్టూ ఉన్న సమాజానికి ఎంతో శ్రేయోదాయకమైనది. ప్రజా సంక్షేమాన్ని కోరుకుంటూ ప్రజలకు, నాయకులకు సరైన దిశా నిర్దేశం చేస్తూ నూతన సమాజ నిర్మాణానికి మార్గం చూపిందీ 'ఏడుకోలల బాయి' ఎన్నికల శతకం. పారిశ్రామిక విప్లవం, జమీందారీ వ్యవస్థను పెకిలించింది. సమాజాన్ని అనేక విధాలుగా ముందుకు తీసుకువెళ్లింది. రాజులు, జమీందారుల కాలం పోయింది. రాజకీయ అధికారం ప్రజలకు, ప్రజలచే ఎన్నుకోబడిన వారి సొంతమైంది. వ్యవసాయరంగం నుంచి పారిశ్రామికరంగం వైపు మానవ వనరుల ప్రయాణం విస్తృతమైంది. పెట్టుబడిదారీ విధానానికి దారులు తెరుచుకున్నాయి. కాకపోతే ఇక్కడ ప్రజల కోసం ఎన్నుకోబడుతున్న ప్రజా ప్రతినిధులు పలురకాల పార్టీలకు చెంది ఉండటం ఫలితంగా ప్రజా ప్రభుత్వం, పార్టీ ప్రభుత్వంగా వ్యవహరించడం సర్వకాలావస్థల్లోనూ చూస్తూ ఉన్నాం. ఫలితంగా ప్రజాస్వామ్య మనుగడ ప్రశ్నార్థకమవుతున్నది. ప్రస్తుత వ్యవస్థలో ఎన్నికలు ఒక ఆట. ప్రజాస్వామ్యం పేరుతో ప్రజల నెత్తిన కుచ్చుటోపీలు పెట్టి, వారిని లాలిస్తుందో, పాలిస్తోందో తెలియని సందిగ్ధకర రాజకీయ పరిస్థితులు నేడు నెలకొని ఉన్నాయి. ఆ ఆవేదనల నుంచి పుట్టుకొచ్చినదే ఈ 'ఏడుకోలల బాయి' ఎన్నికల శతకం. ఈ శతకంలో లేనిదేది ఎన్నికల్లో లేదు. ఒక్కో పద్యాన్ని చదువుకుంటూ పోవడం తప్ప ఇంకేదో కొత్తగా విశ్లేషించాలని విమర్శకుడికీ అనిపించదు. మచ్చుకు ఈ పద్యం చూస్తే%ౌ "ఓటరా! పరికించి ఒకసారి చూడరా/ అభ్యర్థి అనువాడి లభ్యచరిత/ పౌరుడా! క్యాండేటు పల్కులన్ ఆలించు/ సత్యమ్ము ఎంతొ? అసత్యమెంతొ?/ వారు జేసెడి గొప్ప వాగ్దానముల లిస్టు/ ఓర్పుగా చూడోయి తీర్పునివ్వ/ మాటకూ చేతకూ మాలావు దూరాలు/ పెట్టువాడిని కనిపెట్టి చూడు/ మనల జేరిన యపుడన్న మాట తీరు/ మనము వెళ్లిన వేళలో మడత బడుట/ లేని వాడెవ్వడో గాంచు లెక్కలేసి/ అతనికిచ్చేయి నీ ఓటు అదిరిపోవు!/ మాయమాటల హామీల మర్మమెరిగి/ గుర్తులేకుండా ఓటెట్ల గుద్దుతావు?/ ఓరి ఎంకన్న! దోస్తుగా! ఒర్లుబోతు!/ ఒక్కమాటన్న వినవార! తిక్కలోడ!" ఓటరుకు అందించాల్సిన చైతన్యాన్ని అక్షరమక్షరంలో కవి ఒలికించాడు. ఎన్నికలు వచ్చినయంటే నేతలు చెప్పే మాటలకు, చేసే వాగ్దానాలకు అంతూ పొంతూ ఉండదు. కానీ పౌరుడు వివేచించగలగాలని కవి భావించాడు. ఇలాంటి పద్యాలను చదువుతున్నప్పుడు, ఆ భావాన్ని నెమరువేసుకుంటున్నప్పుడు నరసింహారెడ్డిలో దార్శనికుడు, మానవవాది ఎం.ఎన్.రాయ్ కనిపిస్తారు. ఒక విధంగా కవి ఏనుగు కూడా ప్రజాభివృద్ధిని కాంక్షిస్తూ రెండు పార్టీలు చాలదా? ప్రజలు అభివృద్ధి పథంలో నడవడానికి అని ఉద్బోధిస్తాడు. సంఘ సంస్కరణను గట్టిగా సంకల్పిస్తూ నరసింహారెడ్డి రచించిన పద్యాలు పాఠకుల్లోనే కాదు, ఏలికల్లో నూ, ప్రజలందరి హృదయాల్లోనూ నిలిచిపోతాయి. 'కవిత్వం కవిత్వం కోసం కాదు, అది సమాజ హితం కోసం అని నమ్మినవాడు' అని నరసింహారెడ్డిని ఉద్దేశించి గుడిపాటి ప్రస్తావించిన మాటలు, 'ఈ శతకం కవితా మ్యానిఫెస్టో' అన్న ఆచార్య ఎస్.రఘు మాటలు అక్షర సత్యాలు.

# బెంగళూరు తొక్కిసలాట ఘటన.. గాయపడిన వారికి నోటీసులు జారీ

బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వద్ద బుధవారం తొక్కిసలాట జరిగిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో 11 మంది మరణించగా మరో 47 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఈ విషాద ఘటనపై మెజిస్టీరియల్ విచారణకు కర్ణాటక ప్రభుత్వం ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఘటనలో గాయపడిన 45 మందికి బెంగళూరు అర్బన్ జిల్లా డిప్యూటీ కమిషనర్ నోటీసులు జారీ చేశారు. జూన్ 11న తమ ముందు విచారణకు హాజరు కావాలని ఆదేశించారు. ఈ మేరకు నోటీసులు జారీ చేశారు. గాయపడిన వారు ఈనెల 11న ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1:30 గంటల మధ్య బెంగళూరులోని డిప్యూటీ కమిషనర్ కార్యాలయ ప్రాంగణంలో ఉన్న మెజిస్టీరియల్ కోర్టు ఆడిటోరియానికి చేరుకొని తమ వాంగ్మూలాలను నమోదు చేసుకోవాలని నోటీసుల్లో పేర్కొన్నారు. ఆర్‌సీబీ విజయోత్సవ వేడుక సందర్భంగా బుధవారం బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వద్ద తొక్కిసలాట జరిగిన విషయం తెలిసిందే. ఈ దుర్ఘటనలో 11 మంది ప్రాణాలు కోల్పోగా.. 47 మందికిపైగా గాయాలపాలయ్యారు. ఈ విషాద ఘటనపై మెజిస్టీరియల్ విచారణ జరుపుతున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. తొక్కిసలాటకు కారణాలేంటి? తలెత్తిన లోపాలు, జవాబుదారీతనం వంటి అంశాలను పరిశీలించేందుకు డిప్యూటీ కమిషనర్, బెంగళూరు డిస్ట్రిక్ట్ మెజిస్ట్రేట్ 15 రోజుల్లోగా విచారణ చేస్తారని ప్రభుత్వం తెలిపింది.



## సూది లేకుండానే రక్త పరీక్షలు.. ఏఐతో టెస్టులు.. వెంటనే రిపోర్టులు.. ఎక్కడో కాదు మన దగ్గరే..



భారతదేశంలో మొట్టమొదటి సరిగా సూది అవసరం లేకుండానే రక్త పరీక్ష చేసి ఒక్క నిమిషంలోనే రిపోర్ట్ ఇచ్చే ఏఐ బేస్డ్ డయాగ్నొస్టిగ్ టూల్ ను నిలోఫర్‌లో అందుబాటులోకి తెచ్చారు. నిలోఫర్ హాస్పిటల్, సుశేనా హెల్త్ ఫౌండేషన్ తో కలిసి క్విక్ వైటల్స్ దీన్ని అందుబాటులోకి తెచ్చింది. వైద్య శాస్త్రం రోజు రోజుకు అభివృద్ధి చెందుతుంది. కంప్యూటర్‌ల నుండి మొబైల్ ఫోన్‌ల నుండి %జు, వీ=×% మెషీన్‌ల వరకు సాంకేతికత అభివృద్ధి, ఆధునిక అల్ట్రాసౌండ్, ల్యాబ్ పరీక్షలు చేయడంలో అద్భుతమైన కొత్త మార్గాలు శాస్త్రీయ ఆవిష్కరణలు అందుబాటులోకి వస్తున్నాయి.. ఈ క్రమంలోనే.. భారతదేశంలో మొట్టమొదటి సరిగా సూది అవసరం లేకుండానే రక్త పరీక్ష చేసి ఒక్క నిమిషంలోనే రిపోర్ట్ ఇచ్చే ఏఐ బేస్డ్ డయాగ్నొస్టిగ్ టూల్ ను నిలోఫర్‌లో అందుబాటులోకి తెచ్చారు. నిలోఫర్ హాస్పిటల్, సుశేనా హెల్త్ ఫౌండేషన్ తో కలిసి క్విక్ వైటల్స్ దీన్ని అందుబాటులోకి తెచ్చింది. ఫోటోప్లెథిస్మోగ్రఫీ ద్వారా మొబైల్ లో ఫేస్ స్కానింగ్ ద్వారా 20 నుండి 30 సెకన్లలోనే టెస్టులు పూర్తవుతాయి. ఈ పరీక్ష విధానాన్ని మొదట నిలోఫర్ లోకి అందుబాటులోకి తెచ్చి నెక్స్ట్ మహారాష్ట్ర లో ప్రవేశపెడుతున్నామని సంస్థ నిర్వాహకులు తెలిపారు. నిలోఫర్ ఆసుపత్రిలో పిల్లలకు, గర్భిణులకు ఇలాంటి టెస్టుల ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని నిలోఫర్ వైద్యులు తెలిపారు. ఇది పిల్లలు, గర్భిణీ స్త్రీలకు చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. భారతదేశంలో ఈ పరివర్తనాత్మక కార్యక్రమంను అందుబాటులోకి వచ్చింది. అమ్మత్ స్వస్త్ భారత్‌తో ఆరోగ్య పర్యవేక్షణ ఇక సెల్ఫీ తీసుకున్నంత సులభం. మొబైల్ ఫేస్ స్కానింగ్ టెక్నాలజీ కీలకమైన ఆరోగ్య సమాచారాన్ని వేగవంతమైన రీతిలో అందిస్తుంది. దీనితో రక్తపోటు, హార్ట్ రేట్, హీమోగ్లోబిన్ ఏ1సి వంటివి తెలుసుకోవచ్చు. ఈ పరీక్షలు 20 -60 సెకన్ల లోనే పూర్తవుతాయి. త్వరలోనే ఈ సేవలను దేశంలో కూడా అందుబాటులోకి తీసుకురానున్నామని నిర్వాహకులు తెలిపారు.

## తరచుగా బాత్రూంలోకి పరిగెడుతున్నారా..? వామ్మో.. ఆ డేంజర్ వ్యాధుల లక్షణం కావొచ్చు..



నేటి బిజీ జీవితంలో.. మనం తరచుగా మన శరీరం ఇచ్చే సంకేతాలను విస్మరిస్తాము. కానీ తీవ్రమైన వ్యాధులను సూచించే కొన్ని లక్షణాలు ఉన్నాయి. తరచుగా మూత్ర విసర్జన.. థైరాయిడ్ లక్షణాలు కూడా అలాంటి సంకేతాలే.. వీటిని తేలికగా తీసుకోవడం చాలా ప్రమాదకరం.. నేటి బిజీ జీవితంలో.. మనం తరచుగా మన శరీరం ఇచ్చే సంకేతాలను విస్మరిస్తాము. కానీ తీవ్రమైన వ్యాధులను సూచించే కొన్ని లక్షణాలు ఉన్నాయి. తరచుగా మూత్ర విసర్జన.. థైరాయిడ్ లక్షణాలు కూడా అలాంటి సంకేతాలే.. వీటిని తేలికగా తీసుకోవడం చాలా ప్రమాదకరం. మీరు తరచుగా మూత్ర విసర్జన చేయాల్సి వచ్చినా.. అలాగే మీకు చాలా దాహం అనిపించినా.. ఇది యూరిన్ ఇన్ఫెక్షన్ కు సంబంధించిన సమస్య కావచ్చు. దీనికి అనేక కారణాలు, వ్యాధులు ఉండవచ్చు. రోజంతా తరచుగా మూత్ర విసర్జనకు ఏ వ్యాధులు కారణమవుతాయి.. వాటి ప్రధాన లక్షణాలు ఏమిటి..? వైద్య నిపుణులు ఏం చెబుతున్నారో ఈ కథనంలో తెలుసుకోండి.. తరచుగా మూత్ర విసర్జన పలు వ్యాధులను సూచిస్తుంది.. అవేంటో తెలుసుకోండి.. డయాబెటిస్.. మాక్స్ హాస్పిటల్ డాక్టర్ రోహిత్ కుమార్ మాట్లాడుతూ.. మీరు రోజంతా తరచుగా మూత్ర విసర్జన చేయాల్సి వస్తే.. మీకు చాలా దాహం వేస్తే, అది డయాబెటిస్ సంకేతం కావచ్చు. డయాబెటిస్‌లో, శరీరం గ్లూకోజ్‌ను సరిగ్గా ప్రాసెస్ చేయలేకపోతుంది.. దీని కారణంగా మూత్రపిండాలు ఎక్కువ మూత్రాన్ని ఉత్పత్తి చేస్తాయి. మూత్ర మార్గ సంక్రమణ మహిళల్లో ఇది చాలా సాధారణం అని డాక్టర్ రోహిత్ వివరించారు. తరచుగా మూత్ర విసర్జన చేయడం, మూత్ర విసర్జన చేసేటప్పుడు మంట లేదా నొప్పి, దుర్వాసనతో కూడిన మూత్రం, ఇవన్నీ %ఖు×% లక్షణాలు కావచ్చు. దీనికి చికిత్స చేయకపోతే, అది మూత్రపిండాలకు చేరుకుంటుంది. ప్రోస్టేట్ సమస్యలు పురుషులలో, ప్రోస్టేట్ గ్రంథి విస్తరించడం వల్ల మూత్ర నాళంపై ఒత్తిడి పెరుగుతుంది, దీని వలన తరచుగా మూత్రవిసర్జన జరుగుతుంది, ముఖ్యంగా రాత్రి సమయంలో ఇది ఎక్కువగా కనిపిస్తుంది. అతి చురుకైన మూత్రాశయం ఈ స్థితిలో, మూత్రాన్ని బిగ పట్టుకోవడం కష్టం అవుతుంది. మూత్ర విసర్జన చేయాలనే కోరిక కొద్దిగా వచ్చినా, వెంటనే టాయిలెట్‌కి వెళ్లాలి. ఇది నాడీ సంబంధిత కారణాల వల్ల కూడా కావచ్చు. మందులు తీసుకోవడం లేదా చాలా నీరు త్రాగడం.. మూత్రవిసర్జన (మూత్ర విసర్జనను పెంచే మందులు) వంటి కొన్ని మందులు కూడా తరచుగా మూత్రవిసర్జనకు కారణమవుతాయి. వేసవి కాలంలో ఎక్కువ నీరు త్రాగడం వల్ల కూడా ఈ ఫ్రీక్వెన్సీ పెరుగుతుంది. అయితే.. తరచుగా మూత్ర విసర్జన లక్షణాలను గమనిస్తే.. వెంటనే వైద్య నిపుణులను సంప్రదించి వారు సూచించిన విధంగా చికిత్స పొందండి..

## ఉల్లిపాయలు కోసేటప్పుడు కంటి నుంచి నీళ్లు రావద్దంటే ఏం చేయాలి? అద్భుతమైన చిట్కాలు!



సహజంగా ఉల్లిపాయలు కోసేటప్పుడు కళ్ల నుంచి నీళ్లు రావడానికి ప్రధాన కారణంగా అందులో ఉండే ఎంజైమ్‌లు. ఉల్లిపాయను కోసినప్పుడు దానిలో ఉన్న ఈ వాయువులలో ఒకటి బయటకు వస్తుంది. దీని నుంచి దీనిని సై ప్రొపనెథియల్ ఆక్సైడ్ అంటారు. ఉల్లిపాయలు కోసేటప్పుడు కంటి నుంచి నీళ్ల రావడంతో ఇబ్బందులుఉ పడుతుంటారు. మరి నీళ్లు రాకుండా, కంట్లో మంట రాకుండా ఉండాలంటే ఏం చేయాలో తెలుసా? ఈ అద్భుతమైన ట్రిక్స్ ఉపయోగిస్తే ఎలాంటి ఇబ్బంది ఉండదు.

### కన్నీళ్లు ఎందుకు వస్తాయి?

సహజంగా ఉల్లిపాయలు కోసేటప్పుడు కళ్ల నుంచి నీళ్లు రావడానికి ప్రధాన కారణంగా అందులో ఉండే ఎంజైమ్‌లు. ఉల్లిపాయను కోసినప్పుడు దానిలో ఉన్న ఈ వాయువులలో ఒకటి బయటకు వస్తుంది. దీని నుంచి దీనిని సై ప్రొపనెథియల్ ఆక్సైడ్ అంటారు. ఇది కంటి పొరను ఇబ్బంది పెడుతుంది. దీని వల్ల కళ్ళ నుండి కన్నీళ్లు రావడం ప్రారంభమవుతుంది. కొన్ని హోమ్ రెమిడీస్ పాటిస్తే కంటి నీళ్లను నివారించవచ్చంటున్నారు నిపుణులు.

### గాగుల్స్ వాడకం:

ఉల్లిపాయలు కోసేటప్పుడు మీరు గాగుల్స్ ఉపయోగించవచ్చు. కళ్లకు గాలి తగలకుండా ఉండే ప్రత్యేక రకం గాగుల్స్ ఇది. ఈ విధంగా వాయువు మీ కళ్ళకు చేరదు. దీని వల్ల ఉల్లిపాయలు కోసేటప్పుడు కన్నీళ్ల రావు. ఉల్లిపాయలు కోసేటప్పుడు కంటి నుంచి నీళ్లు రావద్దంటే ఏం చేయాలి? అద్భుతమైన చిట్కాలు! సహజంగా ఉల్లిపాయలు కోసేటప్పుడు కళ్ల నుంచి నీళ్లు రావడానికి ప్రధాన కారణంగా అందులో ఉండే ఎంజైమ్‌లు. ఉల్లిపాయను కోసినప్పుడు దానిలో ఉన్న ఈ వాయువులలో ఒకటి బయటకు వస్తుంది. దీని నుంచి దీనిని సై ప్రొపనెథియల్ ఆక్సైడ్ అంటారు. ఇది..

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
ఆదివారం 06 - 07 - 2025

# 2వ తేదీన జన్మించిన వారి జీవితం ఎలా ఉంటుందో తెలుసావారి క్యారెక్టర్ ఇదేనంట!







న్యూమరాలజీ ప్రకారం పుట్టిన తేదీని బట్టి ఆ వ్యక్తి స్వభావం చెప్పవచ్చు అంటారు. ముఖ్యంగా పుట్టిన తేదీ ఆధారంగా ఒక్కో వ్యక్తిపై ఒక్కో సంఖ్య ప్రభావం ఉంటుంది. కాగా, ఇప్పుడు మనం ఏ నెల అయినా సరే రెండో తేదీన జన్మించిన వ్యక్తుల స్వభావం ఎలా ఉంటుంది. వారి క్యారెక్టర్, గుణ గణాల గురించి తెలుసుకుందాం. న్యూమరాలజీ ప్రకారం పుట్టిన తేదీని బట్టి ఆ వ్యక్తి స్వభావం చెప్పవచ్చు అంటారు. ముఖ్యంగా పుట్టిన తేదీ ఆధారంగా ఒక్కో వ్యక్తిపై ఒక్కో సంఖ్య ప్రభావం ఉంటుంది. కాగా, ఇప్పుడు మనం ఏ నెల అయినా సరే రెండో తేదీన జన్మించిన వ్యక్తుల స్వభావం ఎలా ఉంటుంది. వారి క్యారెక్టర్, గుణ గణాల గురించి తెలుసుకుందాం. న్యూమరాలజీ ప్రకారం పుట్టిన తేదీని బట్టి ఆ వ్యక్తి స్వభావం చెప్పవచ్చు అంటారు. ముఖ్యంగా పుట్టిన తేదీ ఆధారంగా ఒక్కో వ్యక్తిపై ఒక్కో సంఖ్య ప్రభావం ఉంటుంది. కాగా, ఇప్పుడు మనం ఏ నెల అయినా సరే రెండో తేదీన జన్మించిన వ్యక్తుల స్వభావం ఎలా ఉంటుంది. వారి క్యారెక్టర్, గుణ గణాల గురించి తెలుసుకుందాం.

1 / 5

సంఖ్యాశాస్త్రం ప్రకారం రెండో తేదీన జన్మించిన వారు చాలా మొండిగల వ్యక్తులంట. అంతే కాకుండా తమకు నచ్చినది ఏదైనా సరే వదులుకోవడానికి అస్సలే ఇష్టపడరంట. అంతే కాకుండా వీరికి కోపం చాలా ఎక్కువగా ఉండటమే కాకుండా ధైర్యంకూడా ఎక్కువే ఉంటుందని చెబుతున్నారు సంఖ్యాశాస్త్ర నిపుణులు. సంఖ్యాశాస్త్రం ప్రకారం రెండో తేదీన జన్మించిన వారు చాలా మొండిగల వ్యక్తులంట. అంతే కాకుండా తమకు నచ్చినది ఏదైనా సరే వదులుకోవడానికి అస్సలే ఇష్టపడరంట. అంతే కాకుండా వీరికి కోపం చాలా ఎక్కువగా ఉండటమే కాకుండా ధైర్యంకూడా ఎక్కువే ఉంటుందని చెబుతున్నారు సంఖ్యాశాస్త్ర నిపుణులు.

2 / 5

అలాగే రెండో తేదీన జన్మించిన వ్యక్తుల ఎప్పుడూ కొత్త విషయాలను నేర్చుకోవడానికే ఎక్కువ ఇంట్రెస్ట్ చూపిస్తారంట. అంతే కాకుండా వీరు ఏ రంగంలో ఉన్నా సరే మంచి పురోగతి సాధిస్తారు. వీరికి అదృష్టం కూడా ఎక్కువే ఉంటుందని చెప్తున్నారు నిపుణులు. అలాగే రెండో తేదీన జన్మించిన వ్యక్తుల ఎప్పుడూ కొత్త విషయాలను నేర్చుకోవడానికే ఎక్కువ ఇంట్రెస్ట్ చూపిస్తారంట. అంతే కాకుండా వీరు ఏ రంగంలో ఉన్నా సరే మంచి పురోగతి సాధిస్తారు. వీరికి అదృష్టం కూడా ఎక్కువే ఉంటుందని చెప్తున్నారు నిపుణులు.

3 / 5

అదే విధంగా రెండో తేదీలో జన్మించిన వారు తమ జీవితంపై ఒక మంచి క్లారిటీతో ఉంటారంట. ముందే తమ భవిష్యత్తుగు సంబంధించిన ప్రణాళిక రూపొందించుకొని దాని ప్రకారం ముందుకు సాగుతారంట. అంతే కాకుండా ఈ తేదీలో జన్మించిన వారికి కష్టపడే తత్వ కూడా ఎక్కువే ఉంటుందని చెబుతున్నారు నిపుణులు. చిన్న చిన్న విషయాలకే అస్సలే తొందరపడంట. అదే విధంగా రెండో తేదీలో జన్మించిన వారు తమ జీవితంపై ఒక మంచి క్లారిటీతో ఉంటారంట. ముందే తమ భవిష్యత్తుగు సంబంధించిన ప్రణాళిక రూపొందించుకొని దాని ప్రకారం ముందుకు సాగుతారంట. అంతే కాకుండా ఈ తేదీలో జన్మించిన వారికి కష్టపడే తత్వ కూడా ఎక్కువే ఉంటుందని చెబుతున్నారు నిపుణులు. చిన్న చిన్న విషయాలకే అస్సలే తొందరపడంట.

4 / 5

రెండో తేదీన జన్మించిన వారు చాలా మంచి స్వభావం కలిగి ఉంటారంట. వీరు తమ జీవితంలో చాలా కష్టపడతారంట. కానీ విజయం త్వరగా రాదు. అయితే, ఒకసారి విజయం వస్తే.. అది శాశ్వతం. వారి జీవితం నిశ్శబ్ద విజయయాత్ర లాంటిది. కళాత్మకం కాకపోయినా, అది నిబద్ధతతో నిండి ఉంటుందని వారు తెలులుతున్నారు. వీరు చాలా సహనంగా ఓపికగా ఉంటారంట. రెండో తేదీన జన్మించిన వారు చాలా మంచి స్వభావం కలిగి ఉంటారంట. వీరు తమ జీవితంలో చాలా కష్టపడతారంట. కానీ విజయం త్వరగా రాదు. అయితే, ఒకసారి విజయం వస్తే.. అది శాశ్వతం. వారి జీవితం నిశ్శబ్ద విజయయాత్ర లాంటిది. కళాత్మకం కాకపోయినా, అది నిబద్ధతతో నిండి ఉంటుందని వారు తెలులుతున్నారు. వీరు చాలా సహనంగా ఓపికగా ఉంటారంట.

# గృహ ప్రవేశం రోజు అస్సలే ఈ తప్పులు చేయకూడదంట చేస్తే అంతే ఇక







వ్యక్తులపై, కుటుంబంపై వాస్తు అనేది చాలా ఎఫెక్ట్ చూపిస్తుంటుంది. అందుకే వాస్తు బాగుండేలా చూసుకోవాలని చెబుతుంటారు. లేకపోతే చాలా కష్టాలు నష్టాలు ఎదుర్కోవాల్సి వస్తుంది. వాస్తు శాస్త్ర నియమాలు సరిగ్గా పాటిస్తే మంచి ఫలితాలు పొందడమే కాకుండా, చాలా శుభప్రదంగా కూడా ఉంటుంది. కాబట్టి పండితులు తప్పకుండా వాస్తు నియమాలు పాటించాలని చెబుతుంటారు. ముఖ్యంగా కొత్తగా ఇల్లు నిర్మించుకునే సమయంలో లేదా, కొత్త ఇంట్లోకి గృహ ప్రవేశం చేయబోతున్న సమయంలో చాలా జాగ్రత్తగా వాస్తు నియమాలు పాటించాలంట. లేకపోతే మీరు చేసే ఈ చిన్న తప్పులే భవిష్యత్తులో మీ ఇంటి ఆనందాన్ని, శ్రేయస్సును దూరం చేసే అవకాశం ఉండటమే కాకుండా, అనేక ఆర్థిక సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందంట. అందుకే అసలు గృహ ప్రవేశం చేస్తున్నప్పుడు ఎలాంటి తప్పులు చేయకూడదో ఇప్పుడు తెలుసుకుందాం. ముఖ్యంగా కొత్తగా ఇల్లు నిర్మించుకునే సమయంలో లేదా, కొత్త ఇంట్లోకి గృహ ప్రవేశం చేయబోతున్న సమయంలో చాలా జాగ్రత్తగా వాస్తు నియమాలు పాటించాలంట. లేకపోతే మీరు చేసే ఈ చిన్న తప్పులే భవిష్యత్తులో మీ ఇంటి ఆనందాన్ని, శ్రేయస్సును దూరం చేసే అవకాశం ఉండటమే కాకుండా, అనేక ఆర్థిక సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందంట. అందుకే అసలు గృహ ప్రవేశం చేస్తున్నప్పుడు ఎలాంటి తప్పులు చేయకూడదో ఇప్పుడు తెలుసుకుందాం.

1 / 5

గృహ ప్రవేశం చేస్తున్న వారు వాస్తు శాస్త్రం ప్రకారం ఆ రోజు నీలి రంగు దుస్తులు లేదా నలుపు రంగు దుస్తులను అస్సలే ధరించకూడదంట. వాస్తు శాస్త్రం ప్రకారం గృహ ప్రవేశం రోజు ఈ రంగు దుస్తులు ధరించడం శుభ ప్రదం కాదు అంటున్నారు పండితులు. గృహ ప్రవేశం చేస్తున్న వారు వాస్తు శాస్త్రం ప్రకారం ఆ రోజు నీలి రంగు దుస్తులు లేదా నలుపు రంగు దుస్తులను అస్సలే ధరించకూడదంట. వాస్తు శాస్త్రం ప్రకారం గృహ ప్రవేశం రోజు ఈ రంగు దుస్తులు ధరించడం శుభ ప్రదం కాదు అంటున్నారు పండితులు.

2 / 5

అదే విధంగా నూతన గృహ ప్రవేశం రోజున మరో తప్పు కూడా అస్సలే చేయకూడదంట. మీరు వాస్తు శాస్త్రాన్ని నమ్మినట్లు అయితే ఈ రోజున అస్సలే కుటుంబ సభ్యులు ఎవరూ కూడా ఖాళీ చేతులతో ఇంట్లోకి ప్రవేశించకూడదంట. కుటుంబ సభ్యులందరి చేతుల్లో బియ్యం, పండ్లు, పూల వంటివి ఉండాలంట. ఇది చాలా మంచిఫలాలితాలను ఇస్తుందంట. అదే విధంగా నూతన గృహ ప్రవేశం రోజున మరో తప్పు కూడా అస్సలే చేయకూడదంట. మీరు వాస్తు శాస్త్రాన్ని నమ్మినట్లు అయితే ఈ రోజున అస్సలే కుటుంబ సభ్యులు ఎవరూ కూడా ఖాళీ చేతులతో ఇంట్లోకి ప్రవేశించకూడదంట. కుటుంబ సభ్యులందరి చేతుల్లో బియ్యం, పండ్లు, పూల వంటివి ఉండాలంట. ఇది చాలా మంచిఫలాలితాలను ఇస్తుందంట.

3 / 5

అలాగే వాస్తు శాస్త్రం ప్రకారం గృహ ప్రవేశం చేసేటప్పుడు తప్పకుండా కుడి పాదాన్నే ముందు పెట్టాలంట. ఎట్టి పరిస్థితుల్లో ఎడమకాలు పెట్టి గృహ ప్రవేశం చేయకూడదంట. కుడి పాదం పెట్టి కొత్త ఇంట్లోకి అడుగు పెట్టడం వలన అనేక శుభ ఫలితాలు కలుగుతాయంట. అలాగే వాస్తు శాస్త్రం ప్రకారం గృహ ప్రవేశం చేసేటప్పుడు తప్పకుండా కుడి పాదాన్నే ముందు పెట్టాలంట. ఎట్టి పరిస్థితుల్లో ఎడమకాలు పెట్టి గృహ ప్రవేశం చేయకూడదంట. కుడి పాదం పెట్టి కొత్త ఇంట్లోకి అడుగు పెట్టడం వలన అనేక శుభ ఫలితాలు కలుగుతాయంట.

4 / 5

అలాగే గృహ ప్రవేశం చేసే రోజు గోమాతను ఇంటిలోకి ముందుగా ప్రవేశ పెట్టడం వలన అన్ని విధాలుగా కలిసి వస్తుందంట. అంతే కాకుండా ఈ రోజు మీ ఇంటి ఆడపిల్లకు బట్టలు పెట్టి, ఆమెకు బియ్యం పోయడం పూజించడం కూడా చాలా శుభప్రదం అంటున్నారు పండితులు. అలాగే గృహ ప్రవేశం చేసే రోజు గోమాతను ఇంటిలోకి ముందుగా ప్రవేశ పెట్టడం వలన అన్ని విధాలుగా కలిసి వస్తుందంట. అంతే కాకుండా ఈ రోజు మీ ఇంటి ఆడపిల్లకు బట్టలు పెట్టి, ఆమెకు బియ్యం పోయడం పూజించడం కూడా చాలా శుభప్రదం అంటున్నారు పండితులు.

# వర్షాకాలంలో ఈ ఆహారాన్ని తింటే ఫుడ్ పాయిజన్ అయ్యే ప్రమాదం పొంచి ఉంది సుమా

వర్షాకాలంలో వాతావరణం చాలా ఆహ్లాదకరంగా ఉంటుంది. అయితే ఈ ఆహ్లాదకరమైన వాతావరణంలో ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించడం కూడా ముఖ్యం. ఈ సీజన్‌లో ఫుడ్ పాయిజనింగ్ ప్రమాదం చాలా పెరుగుతుంది. అటువంటి పరిస్థితిలో వర్షాకాలంలో కొన్ని రకాల ఆహారపదార్థాలను తినవద్దు. ఎందుకంటే కొన్ని రకాల ఆహార పదార్థాలను తినడం వలనా ఆరోగ్యానికి హానికరమ. వర్షాకాలం ఆహ్లాదంగా, చల్లగా ఉంటుంది. అయితే ఈ కాలంలో ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి. ఈ సమయంలో గాలిలో తేమ పెరుగుతుంది. ఇది బ్యాక్టీరియా , ఫంగస్ పెరుగుదల ప్రమాదాన్ని పెంచుతుంది. అందుకే వర్షాకాలంలో ఆహారం త్వరగా చెడిపోతుంది. ఫుడ్ పాయిజనింగ్, డయేరియా, టైఫాయిడ్, కలరా వంటి ఇన్ఫెక్షన్ల ప్రమాదం పెరుగుతుంది. ఈ సీజన్‌లో ఆహారం విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే వర్షాకాలంలో కనిపించిన ప్రతిదీ తినడం సరైనది కాదు. కనుక వర్షాకాలంలో ఏ ఆహారపదార్థాలను తినకూడదో నిపుణుల సలహా ఏమిటో తెలుసుకుందాం.. తద్వారా ఆరోగ్యంపై ఎటువంటి చెడు ప్రభావం ఉండదు. ఫుడ్ పాయిజనింగ్‌ను నివారించవచ్చు. ఫుడ్ పాయిజనింగ్ అంటే ఏమిటి? ఫుడ్ పాయిజనింగ్ అనేది కలుషితమైన లేదా బ్యాక్టీరియా సోకిన ఆహారం లేదా నీటిని తీసుకోవడం వల్ల సంభవించే సాధారణ సమస్య. అదే సమయంలో ఇది తీవ్రమైన ఆరోగ్య సమస్య. ఇది సాధారణంగా వాంతులు, విరేచనాలు, కడుపు నొప్పి, జ్వరం, బలహీనత వంటి సమస్యలను



కలిగిస్తుంది. వర్షాకాలం , వేసవి కాలంలో దీని ప్రమాదం మరింత పెరుగుతుంది. ఎందుకంటే తేమ, వేడి కారణంగా బ్యాక్టీరియా వేగంగా పెరుగుతుంది. దీనిని ఎలా నివారించాలో నిపుణులు చెప్పిన విషయాలు తెలుసుకుందాం. నిపుణులు ఏమంటున్నారు? వర్షాకాలంలో వాతావరణం మారుతుందని, దీనివల్ల బ్యాక్టీరియా పెరిగే అవకాశాలు ఉంటాయని గంగారామ్ హాస్పిటల్ సీనియర్ డైటీషియన్ ఫరేహా షానమ్ అంటున్నారు. అటువంటి పరిస్థితిలో ప్రతి ఒక్కరూ తినే ఆహారం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి. బయటి ఆహారం తినవద్దు. పండ్లు లేదా వండని ఆహారాలను, పచ్చి వస్తువులు వంటి వాటిని తినే సమయంలో జాగ్రత్త తీసుకోవాలి.

**మునగ విత్తనాలు ఇలా ట్రై చేయండి.. ఒత్తైన జుట్టు మీ సొంతం**

నకిలీ పురుగు మందులు, విత్తనాలు విక్రయిస్తున్న ముఠాలు అరెస్టు

వివాహ వేడుకలో వీనుల విందుగా హరినామ సంకీర్తన.. వీడియో వైరల్

దేశంలోని మహిమాన్విత హనుమాన్ ఆలయాలు ఎక్కడ ఉన్నాయంటే..

ఫరేహా షానమ్ ఇంకా మాట్లాడుతూ స్ట్రీట్ ఫుడ్ కు దూరంగా ఉండాలి. ముఖ్యంగా పానీ పూరి, పుదీనా నీరు వంటి నీళ్ళు ఎక్కువగా ఉండేవి.. మారుతున్న వాతావరణంలో ఈ పదార్థాలు ఇన్ఫెక్షన్‌కు కారణమవుతాయి, దీనివల్ల చర్మ అలెర్జీలు కూడా వస్తాయి. వీలైతే వర్షాకాలంలో ఇంట్లో వండిన ఆహారాన్ని మాత్రమే తినాలని.. వీలైనంత వరకు నాన్-వెజ్‌కు దూరంగా ఉండాలని డైటీషియన్ ఫరేహా షానమ్ సూచించారు. ఫుడ్ పాయిజనింగ్ అయినప్పుడు ఏమి తినాలి? త్రాగాలి? వర్షాకాలంలో మీకు లేదా ఇంట్లో ఎవరికైనా ఫుడ్ పాయిజన్ అయితే తినే ఆహారంలో కొన్ని విషయాలను చేర్చుకోవడం ద్వారా ఉపశమనం పొందవచ్చు. హెల్త్‌లైన్ ప్రకారం ఫుడ్ పాయిజనింగ్ వల్ల వాంతులు, విరేచనాల సమస్య ఏర్పడుతుంది. అప్పుడు శరీరంలో నీటి కొరత ఉంటుంది. శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచడానికి ఎలక్ట్రోలైట్ , ద్రవ పదార్థాలను తీసుకోవాలి. దీనితో పాటు తక్కువ ఫైబర్, తక్కువ కొవ్వు ఉన్న ఆహారాన్ని తినాలి. బియ్యం, అరటిపండు, సాదా బంగాళాదుంపలు, ఓట్ మీల్ వంటి వాటిని తినే ఆహారంలో చేర్చుకోవాలి.

# డయాబెటిస్, అధిక బరువుకు చెక్ నెల రోజులు ఈ ఒక్కటి మానేస్తే చాలు!



ప్రతిరోజూ మనం తాగే టీ, కాఫీ నుండి తినే ప్రతి ఆహారం వరకు, చక్కెర ఒక భాగమైపోయింది. ఆధునిక ఆహారపు అలవాట్లలో మనం ఎక్కువగా తీసుకునే పదార్థం చక్కెర. ఇది తక్షణ శక్తిని ఇస్తుంది. కానీ, అధికంగా చక్కెర వాడితే అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయి. ఒక నెల రోజుల పాటు చక్కెరను పూర్తిగా మానేస్తే మీ శరీరంలో ఎలాంటి మార్పులు వస్తాయో ఈ కథనంలో చూద్దాం. చక్కెరలో అధిక కేలరీలు ఉంటాయి. ఇవి మన శరీరంలో కొవ్వు రూపంలో పేరుకుపోతాయి. ఒక నెల చక్కెరను మానేస్తే, శరీరానికి అధిక కేలరీలు చేరవు. దీంతో బరువు తగ్గడం మొదలవుతుంది. ముఖ్యంగా, పొట్ట చుట్టూ పేరుకుపోయిన కొవ్వు తగ్గి, మీ శరీరం మరింత అందంగా మారుతుంది.

### చక్కెర జబ్బు ముప్పు తగ్గుతుంది

అధిక చక్కెర వాడకం ఇన్సులిన్ నిరోధకతకు దారితీస్తుంది. ఇది చక్కెర జబ్బు వచ్చే అవకాశాన్ని పెంచుతుంది. చక్కెరను మానేసిన తర్వాత, రక్తంలో చక్కెర స్థాయిలు స్థిరంగా ఉంటాయి. దీంతో ఇన్సులిన్ సున్నితత్వం మెరుగుపడుతుంది. చక్కెర జబ్బు వంటి వ్యాధుల ప్రమాదం తగ్గుతుంది.

### శక్తి స్థిరంగా ఉంటుంది

చక్కెర తక్షణ శక్తిని ఇస్తుంది. కానీ, ఇది త్వరగా అలసటను కూడా తెస్తుంది. ఒక నెల చక్కెరను మానేస్తే, శరీరం సహజ శక్తి వనరులైన పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలపై ఆధారపడుతుంది. దీనివల్ల ఎక్కువ సేపు శక్తి ఉంటుంది. రోజంతా అలసట లేకుండా ఉత్సాహంగా ఉండగలరు.

### చర్మ సమస్యలు తగ్గుతాయి

చక్కెర శరీరంలో వాపును పెంచుతుంది. దీనివల్ల మొటిమలు, దద్దుర్లు, చర్మం త్వరగా ముడతలు పడటం వంటి సమస్యలు వస్తాయి. ఒక నెల చక్కెరను తినకపోతే, చర్మం మృదువుగా, కాంతివంతంగా మారుతుంది. అంతేకాదు, చర్మంపై నూనె ఉత్పత్తి కూడా తగ్గుతుంది.

### మానసిక ఒత్తిడి తగ్గుతుంది

చక్కెర మెదడుకు తాత్కాలిక సంతోషాన్ని ఇస్తుంది. కానీ, ఆ తర్వాత మానసిక ఒత్తిడిని, కోపాన్ని పెంచుతుంది. చక్కెరను మానేసిన తర్వాత, మానసిక ఒత్తిడి తగ్గుతుంది. మనసు ప్రశాంతంగా ఉంటుంది. మీ నిద్ర కూడా మెరుగుపడుతుంది. ఇది మీ మానసిక ఆరోగ్యాన్ని మరింత పెంపొందిస్తుంది.

### రక్తపోటు నియంత్రణలో ఉంటుంది

అధిక చక్కెర వాడకం రక్తపోటును పెంచుతుంది. ఒక నెల చక్కెరను మానేస్తే, రక్తపోటు తగ్గి, గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది.

### పళ్ల ఆరోగ్యం మెరుగుపడుతుంది

పళ్లు పుచ్చిపోవడానికి, పళ్లలో చీము పట్టడానికి చక్కెర ప్రధాన కారణం. ఒక నెల రోజుల పాటు చక్కెరను మానేస్తే, పళ్లలో బ్యాక్టీరియా పెరుగుదల తగ్గుతుంది. పళ్ల సమస్యలు కూడా తగ్గుతాయి. ఒక నెల చక్కెరను మానేయడం వల్ల మీ శరీరానికి అనేక ప్రయోజనాలు కలుగుతాయి. బరువు తగ్గడం, ఆరోగ్యకరమైన చర్మం, మంచి మానసిక స్థితి, దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదం తగ్గడం వంటివి ఇందులో ఉన్నాయి. చక్కెరను మానేయడం సవాలుగా ఉన్నప్పటికీ, దాని ప్రయోజనాలు చాలా గొప్పవి. కాబట్టి, మీ ఆహారంలో సహజమైన తీపిని చేర్చుకుని, చక్కెర వినియోగాన్ని తగ్గించడానికి ప్రయత్నించండి.

# ఒత్తైన మెరిసే జుట్టు కావాలా మునగ విత్తనాలు ట్రై చేయండి ఎలా ఉపయోగించాలంటే



మునగాకు మునగ కాయ, మునగపువ్వులో మాత్రమే కాదు మునగ విత్తనాల్లో కూడా ఆరోగ్య ప్రయోజనాలున్నాయి. ముఖ్యంగా జుట్టు పెరిగేందుకు మునగ విత్తనాలు ఎంతగానో ఉపయోగపడతాయి. జుట్టు పెరుగుదల కోసం రసాయనాలతో నిండిన ఉత్పత్తులతో విసిగిపోయివారు జుట్టు పెరుగుదల కోసం మునగ గింజలను ఉపయోగించండి. పురాతన ఆయుర్వేదంలో వీటిని జుట్టు పెరుగుదల కోసం ఉపయోగించేవారు. ఈ రోజు ఎలా వాటిని ఉపయోగించాలో తెలుసుకుందాం.. మునగ గింజలలో కూడా పోషకాలు సమృద్ధిగా ఉన్నాయి. ఇవి జుట్టుకు అద్భుతమైన ప్రయోజనాలను అందిస్తాయి. వీటిల్లో జింక్, ఐరన్, ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు, విటమిన్లు %ూ, జు , జ% లు అధికంగా ఉన్నాయి. ఇవన్నీ ఆరోగ్యకరమైన జుట్టు, బలమైన జుట్టు కుదుళ్లకు కీలకమైనవి. జింక్ జుట్టు కుదుళ్ల మరమ్మత్తును చేస్తుంది. ఐరెన్ తల చర్మంలో రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. ఒమేగా-3లు జుట్టు పొడిబారడం తగ్గిస్తుంది. మోరింగ సీడ్ ఆయిల్ స్కాల్ప్ మసాజ్: మునగ గింజలు నూనె రూపంలో కూడా దొరుకుతుంది. ఇది జుట్టుకు అత్యంత ప్రభావవంతమైన నూనె. మునగ గింజల నూనె తేలికైనది, జిడ్డు లేనిది, యాంటీఆక్సిడెంట్లు, పోషకాలతో నిండి ఉంది. ఈ నూనెను ఎలా ఉపయోగించాలంటే రెండు టేబుల్ స్పూన్ల మునగ గింజల నూనెను వేడి చేయండి. జుట్టును విభాగాలుగా విడదీసి, నేరుగా నూనెను తలకు అప్లై చేయండి. రక్త ప్రసరణను పెంచడానికి 5-10 నిమిషాలు వృత్తాకారంగా సున్నితంగా మసాజ్ చేయండి. కనీసం 1 గంట లేదా రాత్రంతా అలాగే ఈ నూనెని ఉంచండి. తర్వాత తేలికపాటి షాంపూతో జుట్టుని శుభ్రం చేసుకోండి. ఇలా వారానికి రెండు సార్లు చేయడం వలన జుట్టు మందంగా ఒత్తుగా పెరుగుతుంది.

### నకిలీ పురుగు మందులు, విత్తనాలు విక్రయిస్తున్న ముఠాలు అరెస్టు

వివాహ వేడుకలో వీనుల విందుగా హరినామ సంకీర్తన.. వీడియో వైరల్

దేశంలోని మహిమాన్విత హనుమాన్ ఆలయాలు ఎక్కడ ఉన్నాయంటే..

ఎముకలు బలహీనంగా ఉన్నాయా.. ఈ కూరగాయలను తినే ఆహారంలో చేర్చుకోండి..

మునగ గింజల హెయిర్ మాస్క్: మునగ గింజల పొడిని ఉపయోగించడం వల్ల నిస్తేజంగా, పెళుసుగా ఉండే జుట్టు కుదుళ్ళను పునరుద్ధరించవచ్చు. జుట్టులోని తేమ సమతుల్యతను పునరుద్ధరించవచ్చు. ఎలా ఉపయోగించాలంటే .. 2 టేబుల్ స్పూన్ల మునగ గింజల పొడి, 1 టేబుల్ స్పూన్ కలబంద జెల్ లేదా పెరుగు, 1 టేబుల్ స్పూన్ తేనె తీసుకుని దీనిలో కొన్ని చుక్కల రోజ్మేరీ ఎసెన్షియల్ ఆయిల్ వేసుకుని వీటన్నిటిని మెత్తని పేస్ట్‌లా కలపండి. ఈ మిశ్రమాన్ని తలకు.. జుట్టు పొడవునా సమానంగా అప్లై చేయండి. తర్వాత 30-45 నిమిషాలు అలాగే ఉంచండి. అనంతరం జుట్టుని చల్లటి నీరు, తేలికపాటి షాంపూతో శుభ్రం చేసుకోండి. .. ఖాళీ కడుపుతో ప్రతిరోజూ 1-2 విత్తనాలతో ప్రారంభించండి. వాటిని పచ్చిగా తినండి లేదా గోరువెచ్చని నీటితో వేసుకుని తెసుకోండి. అంతేకాదు మునగ విత్తనాలను చూర్ణం చేసి స్మూతీలు, సూప్‌లు లేదా సలాడ్‌లకు కూడా జోడించవచ్చు. ఇలా తీసుకోవడం వలన కాలక్రమేణా పోషకాల శోషణ, హార్మోన్ల సమతుల్యత , రక్త ప్రసరణను పెంచుతుంది,ఇవన్నీ జుట్టు పెరుగుదలకు కీలకమైనవి. హెచ్చరిక: మునగ గింజలు శక్తివంతమైనవి. తక్కువ పరిమాణంలో ప్రారంభించే మందు వైద్యుడిని సంప్రదించండి, ముఖ్యంగా గర్భవతి లేదా మందులు తీసుకునేవారు తప్పని సరిగా వైద్య సలహా తీసుకోవాలి. జుట్టు పెరుగుదల కోసం ఎలా జుట్టు సంరక్షణ దినచర్యలో భాగంగా మునగ గింజలను చేర్చుకోవడం వలన బలమైన, ఆరోగ్యకరమైన జుట్టును పొందడానికి సహజమైన, ఖర్చుతో కూడుకున్న మార్గం. మునగ గింజల నూనెను రాసుకున్నా, మాస్క్ తయారు చేసుకున్నా, స్మూతీలుగా తీసుకున్నా ఫలితం కనిపించాలంటే విడవకుండా 4-6 వారాల ఉపయోగించాలీ. అప్పుడే తగిన ఫలితం కనిపిస్తుంది.

## హైదరాబాద్‌లో ఎస్బీఐ గ్లోబల్ ట్రేడ్ సెంటర్




హైదరాబాద్‌తోపాటు కోల్‌కతాలో గ్లోబల్ ట్రేడ్ ఫైనాన్స్ సెంటర్లను మంగళవారం ప్రారంభించింది. ఈ గ్లోబల్ ట్రేడ్ ఫైనాన్స్ సెంటర్లను ఏర్పాటు చేయడంతో కొత్తగా 800 మంది ప్రతిభావంతులకు ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. హైదరాబాద్‌తోపాటు కోల్‌కతాలో గ్లోబల్ ట్రేడ్ ఫైనాన్స్ సెంటర్లను మంగళవారం ప్రారంభించింది. ఈ గ్లోబల్ ట్రేడ్ ఫైనాన్స్ సెంటర్లను ఏర్పాటు చేయడంతో కొత్తగా 800 మంది ప్రతిభావంతులకు ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.దేశీయ వాణిజ్యాన్ని, దిగుమతి-ఎగుమతి లావాదేవీల ప్రాసెసింగ్‌ను క్రమబద్ధీకరించడం, వేగవంతమైన టర్న్‌రౌండ్, గణనీయమైన కస్టమర్ అనుభవాన్ని అందించడానికి వీలు పడనున్నదని బ్యాంక్ చైర్మన్ సీఎస్ శెట్టి తెలిపారు

## జీఎస్టీ వసూళ్లు రూ.1.84 లక్షల కోట్లు
## జీఎస్టీ వసూళ్లు మరింత పెరిగాయి




గత నెలకుగాను రూ.1.84 లక్షల కోట్ల జీఎస్టీ వసూలైనట్టు కేంద్ర ప్రభుత్వం తాజాగా వెల్లడించింది. క్రితం ఏడాది ఇదే నెలలో వసూలైన రూ.1,73,813 కోట్లతో పోలిస్తే 6.2 శాతం అధికమయ్యాయి. మే నెలలో వసూలైన రూ.2.01 లక్షల కోట్లతో పోలిస్తే భారీగా తగ్గాయి.జీఎస్టీ వసూళ్లు మరింత పెరిగాయి. గత నెలకుగాను రూ.1.84 లక్షల కోట్ల జీఎస్టీ వసూలైనట్టు కేంద్ర ప్రభుత్వం తాజాగా వెల్లడించింది. క్రితం ఏడాది ఇదే నెలలో వసూలైన రూ.1,73,813 కోట్లతో పోలిస్తే 6.2 శాతం అధికమయ్యాయి. మే నెలలో వసూలైన రూ.2.01 లక్షల కోట్లతో పోలిస్తే భారీగా తగ్గాయి. జీఎస్టీ అమలులోకి వచ్చిన తర్వాత ఈ ఏడాది ఏప్రిల్ నెలలో రూ.2.37 లక్షల కోట్ల మేర జీఎస్టీ వసూలయ్యాయి.దీంట్లోభాగంగా జూన్ నెలలో వసూలైన రూ.1.84 లక్షల కోట్లతో దేశీయ లావాదేవీలు 4.6 శాతం అధికమై రూ.1.38 లక్షల కోట్లు నమోదు కాగా, దిగుమతి చేసుకునే వస్తువులపై విధించే జీఎస్టీ 11.4 శాతం ఎగబాకి రూ.45,690 కోట్లకు చేరుకున్నాయి. ఈ జీఎస్టీ వసూళ్లలో స్థూల సెంట్రల్ జీఎస్టీ కింద రూ.34,558 కోట్లు, స్టేట్ జీఎస్టీ కింద రూ.43,268 కోట్లు, ఇంటిగ్రేటెడ్ జీఎస్టీ కింద రూ.93,280 కోట్లు వసూలయ్యాయి. దీంతోపాటు సెస్ రూపంలో రూ.13,491 కోట్లు వసూలయ్యాయి. రిఫండ్ రూపంలో రూ.25,491 కోట్లు చెల్లించింది.

## స్పేస్‌ఎక్స్ దూకుడు..




స్టార్‌లింక్‌కు దాదాపుగా అన్ని అనుమతులు భారత్‌లో శాటిలైట్ ఇంటర్నెట్ సర్వీసులను ప్రారంభించడంలో ఎలాన్ మస్క్‌కు చెందిన స్పేస్‌ఎక్స్ దూకుడుగా వ్యవహరిస్తున్నది. ఇప్పటికే ఇందుకు కావాల్సిన అన్ని రెగ్యులేటరీ, లైసెన్సింగ్ అనుమతుల్ని స్పేస్‌ఎక్స్‌కు చెందిన స్టార్‌లింక్ అందుకోవడం గమనార్హం. భారత్‌లో శాటిలైట్ ఇంటర్నెట్ సర్వీసులను ప్రారంభించడంలో ఎలాన్ మస్క్‌కు చెందిన స్పేస్‌ఎక్స్ దూకుడుగా వ్యవహరిస్తున్నది. ఇప్పటికే ఇందుకు కావాల్సిన అన్ని రెగ్యులేటరీ, లైసెన్సింగ్ అనుమతుల్ని స్పేస్‌ఎక్స్‌కు చెందిన స్టార్‌లింక్ అందుకోవడం గమనార్హం. దీంతో త్వరలోనే మెగా స్పీడ్ ఇంటర్నెట్ సౌకర్యం దేశీయ వినియోగదారులకు అందే అవకాశాలు కనిపిస్తున్నాయి. అయితే ఇంకా కొన్ని టెక్నికల్, ప్రొసీజరల్ పనులు మిగిలే ఉన్నాయని దేశీయ స్పేస్ రెగ్యులేటర్ ఇన్-స్పేస్ చైర్మన్ పవన్ గోయెంకా తెలిపారు.ఆథరైజేషన్ పూర్తయినా.. వ్యాపార కార్యకలాపాలను ప్రారంభించాలనే కొద్ది నెలల సమయం పడుతుందని గోయెంకా చెప్తున్నారు. అయినప్పటికీ తుది ఆమోదం త్వరలోనే లభిస్తుందన్న సంకేతాలను ఇవ్వడం విశేషం. ఇక ఇప్పటికే స్టార్‌లింక్‌కు టెలికం శాఖ నుంచి లైసెన్స్ వచ్చింది. సెకనుకు 600-700 గిగాబైట్ల స్పీడ్‌తో ఇంటర్నెట్‌ను స్టార్‌లింక్ అందించనున్నది. అయితే దీని ధరల్ని మాత్రం ఇంకా నిర్ణయించలేదు

## త్వరలో 'హీరో' ఐపీవో




ప్రముఖ వాహన విడిభాగాల సంస్థ హీరో మోటర్స్ స్టాక్ మార్కెట్లో లిస్ట్ కావడానికి సిద్ధమవుతున్నది. రూ.1,200 కోట్ల నిధుల సమీకరణే లక్ష్యంగా మార్కెట్ నియంత్రణ మండలి సెబీకి డ్రాఫ్ట్ పేపర్లను సైతం అందించింది. వీటిలో రూ.800 కోట్లు తాజా ఈక్విటీ షేర్లను జారీ చేయడం ద్వారా సేకరించనున్న సంస్థ.. ప్రముఖ వాహన విడిభాగాల సంస్థ హీరో మోటర్స్ స్టాక్ మార్కెట్లో లిస్ట్ కావడానికి సిద్ధమవుతున్నది. రూ.1,200 కోట్ల నిధుల సమీకరణే లక్ష్యంగా మార్కెట్ నియంత్రణ మండలి సెబీకి డ్రాఫ్ట్ పేపర్లను సైతం అందించింది. వీటిలో రూ.800 కోట్లు తాజా ఈక్విటీ షేర్లను జారీ చేయడం ద్వారా సేకరించనున్న సంస్థ.. మరో రూ.400 కోట్ల నిధులు ప్రమోటర్లకు చెందిన షేర్లను ఆఫర్ ఫర్ సేల్ రూట్‌లో విక్రయించడం ద్వారా సమీకరించాలని యోచిస్తున్నది.ఆఫర్ ఫర్ సేల్ రూట్‌లో ఓపీ ముంజల్ హోల్డింగ్స్‌కు చెందిన రూ.390 కోట్ల షేర్లను విక్రయించనుండగా, భాగ్యోడే ఇన్వెస్ట్‌మెంట్స్, హీరో సైకిల్‌కు చెందిన చెరో రూ.5 కోట్ల విలువైన షేర్లను అమ్మేయనున్నారు. ఇలా సేకరించిన నిధుల్లో రూ.285 కోట్లను రుణాలను తిరిగి చెల్లించడానికి, మరో రూ.237 కోట్లను ఉత్తరప్రదేశ్‌లో ఉన్న ప్లాంట్ సామర్థ్యాన్ని పెంచడానికి వినియోగించనున్నారు. ప్రస్తుతం సంస్థకు భారత్‌తోపాటు బ్రిటన్, థాయిలాండ్‌లో ఆరు ఉత్పత్తి కేంద్రాలు ఉన్నాయి

## మళ్లీ మెరిసిన బంగారం.. ఒక్కరోజే రూ.1,200దాకా పెరిగిన ధర



**హైదరాబాద్‌లో తులం రూ.98,400**

న్యూఢిల్లీ, జూలై 1 : దేశీయ మార్కెట్‌లో దాదాపు 2 వారాలపాటు తగ్గడం లేదా స్థిరంగా ఉంటూ వస్తున్న బంగారం ధరలు.. మంగళవారం మళ్లీ భారీగా పెరిగాయి. ఈ ఒక్కరోజే ఏకంగా రూ.1,200దాకా ఎగిశాయి. దేశ రాజధాని న్యూఢిల్లీలో 24 క్యారెట్ (99.9 స్వచ్ఛత) 10 గ్రాముల రేటు రూ.1,200 పుంజుకొని రూ.98,670గా నమోదైంది.

దేశీయ మార్కెట్‌లో దాదాపు 2 వారాలపాటు తగ్గడం లేదా స్థిరంగా ఉంటూ వస్తున్న బంగారం ధరలు.. మంగళవారం మళ్లీ భారీగా పెరిగాయి. ఈ ఒక్కరోజే ఏకంగా రూ.1,200దాకా ఎగిశాయి. దేశ రాజధాని న్యూఢిల్లీలో 24 క్యారెట్ (99.9 స్వచ్ఛత) 10 గ్రాముల రేటు రూ.1,200 పుంజుకొని రూ.98,670గా నమోదైంది.

అంతర్జాతీయ మార్కెట్ల నుంచి వచ్చిన సానుకూల సంకేతాల మధ్య గోల్డ్ స్టాకిస్టులు పెద్ద ఎత్తున కొనుగోళ్లకు దిగారని అఖిల భారత సరఫా అసోసియేషన్ తెలిపింది. దీనివల్లే స్పాట్ మార్కెట్‌లో ధరలు పెరిగాయంటున్నారు.

**హైదరాబాద్‌లో..**

హైదరాబాద్‌లో 24 క్యారెట్ తులం ధర రూ.1,140 ఎగిసి రూ.98,400 వద్ద స్థిరపడింది. 22 క్యారెట్ (99.5 స్వచ్ఛత) గోల్డ్ రేటు రూ.1,050 ఎగబాకి రూ.90,200గా నమోదైంది. కాగా, గతకొద్ది రోజులుగా అంతంతమాత్రంగానే ఉన్న డిమాండ్‌తో తులం పసిడి విలువ రూ.3,000 వరకు పడిపోయిన విషయం తెలిసిందే. అయితే అమెరికా ద్రవ్యలోటు పెరుగుతుందన్న ఆందోళనలు, ఆ దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకుంటున్న పలు నిర్ణయాలు.. ప్రపంచవ్యాప్తంగా మళ్లీ స్టాక్ మార్కెట్లను ప్రభావితం చేసేలా ఉన్నాయి. ఈ క్రమంలోనే మదుపరులు తిరిగి తమ పెట్టుబడులను సురక్షిత మదుపు సాధనాలైన గోల్డ్ వైపునకు మళ్లిస్తున్నారని మార్కెట్ విశ్లేషకులు చెప్తున్నారు. అమెరికాతో వాణిజ్య ఒప్పందాలకు దూరంగా ఉన్న ఆయా దేశాలపై ఈ నెల 9 నుంచి ప్రతీకార సుంకాలుంటాయన్న అంచనాలు సైతం గోల్డ్ మార్కెట్‌ను పరుగులు పెట్టిస్తున్నది.

**వెండి వెలుగులు**

బంగారంతోపాటు వెండి ధరలూ ఎగిశాయి. కిలో ధర మంగళవారం రూ.2,000 పుంజుకున్నది. దీంతో ఢిల్లీలో రూ.1,04,800గా నమోదైంది. నాణేల తయారీదారులు, పారిశ్రామిక వర్గాలతోపాటు సాధారణ కొనుగోలుదారుల నుంచి డిమాండ్ ఉందని వ్యాపారులు చెప్తున్నారు. ఇదిలావుంటే అంతర్జాతీయ మార్కెట్‌లో ఔన్స్ గోల్డ్ రేటు 44.01 డాలర్లు పెరిగి 3,346.92 డాలర్లకు చేరింది

## భారతీయ రైల్వే సూపర్ యాప్ 'రైల్ వన్' వచ్చేసింది..!




ఇకపై అన్నిసేవలు ఒకేచోట..! ఎ భారతీయ రైల్వే కొత్త యాప్ 'రైల్ వన్' యాప్‌ని ప్రారంభించింది. ప్రయాణికులకు ఒకేచోట అన్ని సౌకర్యాలు కల్పించే లక్ష్యంతో సూపర్ యాప్‌ని తీసుకువచ్చింది. భారతీయ రైల్వే సూపర్ యాప్ 'రైల్ వన్' వచ్చేసింది..! ఇకపై అన్నిసేవలు ఒకేచోట..! భారతీయ రైల్వే కొత్త యాప్ 'రైల్ వన్' యాప్‌ని ప్రారంభించింది. ప్రయాణికులకు ఒకేచోట అన్ని సౌకర్యాలు కల్పించే లక్ష్యంతో సూపర్ యాప్‌ని తీసుకువచ్చింది. ఐఆర్‌సీటీసీ రిజర్వ్‌డ్, అన్‌రిజర్వ్‌డ్, ప్లాట్‌ఫామ్ టికెట్లను బుక్ చేసుకోవడంతో పాటు పీఎన్‌ఆర్ స్టేటస్, రైలు స్టేటస్ ట్రాక్, కోచ్ పొజిషన్, రైల్ మదద్ సేవలు అందించడంతో పాటు అభిప్రాయాలను సైతం ఒకే యాప్ ట్రాక్ చేయనున్నది. స్పష్టమైన ఇంటర్‌ఫేస్ యూజర్లకు మరింత మెరుగైన అనుభవం అందించేందుకు యాప్‌ని పరిచయం చేరసింది. భారతీయ రైల్వే వివిధ అన్ని సేవలను ఒకే చోట ఏకీకృతం చేస్తుంది.కొత్త రైల్ వన్ యాప్ గూగుల్ ప్లే స్టోర్, ఐఓఎస్ యాప్ స్టోర్ డౌన్‌లోడ్ చేరసుకునేందుకు అందుబాటులో ఉన్నది. గతంలో భారతీయ రైల్వేల సేవలకు వివిధ యాప్స్ ఉండేవి. దాంతో అన్ని పాస్‌వర్డ్‌లను గుర్తుంచుకోవడం ఇబ్బందికరంగా ఉండేది. ఈ యాప్‌తో ఒకేసారి సైన్ ఇన్ అవడంతో ఎక్కువ పాస్‌వర్డ్‌లు గుర్తుంచుకోవాల్సిన పని తప్పింది. యూజర్లు యాప్‌ను డౌన్‌లోడ్ చేసిన తర్వాత ప్రస్తుతం ఉన్న రైల్ కనెక్ట్ లేదంటే యూటీఎస్‌ఆన్‌మొబైల్ ఐడీని ఉపయోగించి లాగిన్ అవ్వొచ్చు.ఎం-పిన్, బయోమెటిక్ ద్వారా అకౌంట్స్‌ను యాక్సెస్ చేసుకోవచ్చు. ఎంక్వైరీ కోసం మొబైల్ నంబర్/ఓటీపీ అథంటికేషన్ ద్వారా గెస్ట్ యాక్సెస్ సైతం అందుబాటులో ఉంది. ప్రస్తుతం ప్రయాణికులు ప్రస్తుతం వివిధ సేవల కోసం బహుళ యాప్‌లు, వెబ్‌సైట్‌లను యాక్సెస్ చేస్తున్నారు. టికెట్ల బుకింగ్ కోసం రైల్ కనెక్ట్, భోజనం ఆర్డర్ చేయడానికి ఫుడ్ ఆన్ ట్రాక్, ఫీడ్‌బ్యాక్ అందించేందుకు రైల్ మదద్, అన్ రిజర్వ్‌డ్ టికెట్ల కోసం యూటీఎస్, రైలు స్టేటస్ తెలుసుకునేందుకు నేషనల్ ట్రైన్ ఎంక్వైరీ సిస్టమ్‌ను వినియోగిస్తున్నారు. టికెట్ల బుకింగ్ కోసం ప్రత్యేక హక్కులు ఉన్న ఆర్‌సీటీసీ రైల్ కనెక్ట్ 100 మిలియన్స్ డౌన్‌లోడ్స్‌ను అధిగమించింది. ఈ యాప్ రైల్వేలోనే అత్యంత ప్రజాదారణ ఉన్న యాప్‌ను నిలిచింది. ఇతర ప్లాట్‌ఫామ్స్ సైతం టికెట్ బుకింగ్స్ కోసం ఐఆర్‌సీటీసీపైనే ఆధారపడుతుంటాయి.ఇదిలా ఉండగా.. ఇటీవల భారతీయ టికెట్ల బుకింగ్‌లో పలు మార్పులు చేసింది. ప్రయాణీకుల రిజర్వేషన్ వ్యవస్థలో గణనీయమైన మార్పులను అమలు చేస్తోంది. ప్రస్తుతం రైలు బయలుదేరడానికి నాలుగు గంటల ముందు చార్ట్ తయారవుతుండగా.. ఇకపై ఎనిమిది గంటల ముందే రైల్వే చార్ట్‌ను ప్రిపేర్ చేయనున్నది. దాంతో ప్రయాణికులకు ఇబ్బందులు తప్పనున్నాయి. మధ్యాహ్నం 2 గంటలకు గంటలకు బయలుదేరే చార్ట్ ముందురోజు రాత్రి 9 గంటలకు చార్ట్ రెడీ అవుతుంది. మరో వైపు తత్కాల్ టికెట్ బుకింగ్‌లోనూ రైల్వేశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. తత్కాల్ టికెట్లు బుకింగ్‌కు ఆధార్ అథంటికేషన్ తప్పనిసరి చేసింది. దళారులకు అడ్డుకట్ట వేసేందుకు రైల్వేశాఖ ఆధార్‌తో అనుసంధానించింది

## ఏథర్ ఎనర్జీ 'రిజ్టా ఎస్' స్కూటర్..



సింగిల్ చార్జింగ్‌తో 159 కి.మీ ఎలిక్ట్రిక్ స్కూటర్ల సంస్థ ఏథర్ ఎనర్జీ మరో మాడల్‌ను దేశీయ మార్కెట్‌కు పరిచయం చేసింది. 3.7 కిలోవాట్ల బ్యాటరీతో తయారైన ఈ స్కూటర్ సింగిల్ చార్జింగ్‌తో 159 కిలోమీటర్లు ప్రయాణించనున్నది. ఢిల్లీ షోరూంలో ఈ స్కూటర్ ధరను రూ.1,37,047గా నిర్ణయించింది.ఎలిక్ట్రిక్ స్కూటర్ల సంస్థ ఏథర్ ఎనర్జీ మరో మాడల్‌ను దేశీయ మార్కెట్‌కు పరిచయం చేసింది. 3.7 కిలోవాట్ల బ్యాటరీతో తయారైన ఈ స్కూటర్ సింగిల్ చార్జింగ్‌తో 159 కిలోమీటర్లు ప్రయాణించనున్నది. ఢిల్లీ షోరూంలో ఈ స్కూటర్ ధరను రూ.1,37,047గా నిర్ణయించింది. రెండేండ్ల క్రితం రిజ్టా స్కూటర్‌ను అందుబాటులోకి తీసుకొచ్చిన సంస్థ..మళ్లీ ఇదే సిరీస్‌లో భాగంగా నయా మాడల్‌ను విడుదల చేసింది. ఈ సందర్భంగా కంపెనీ చీఫ్ రవ్‌నీత్ ఎస్ ఫోకేలా మాట్లాడుతూ..ఇదొక ఫ్యామ్లీ స్కూటరని, గత మాడల్‌తోపోలిస్తే అతిపెద్ద సీట్ సైజు ఉండటంతో సరుకులను అధికంగా తీసుకువెళ్లడానికి వీలు పడనున్నదన్నారు. ఈ స్కూటర్ కోసం దేశవ్యాప్తంగా ఉన్న అన్ని రిటైల్ అవుట్‌లెట్లలో ముందస్తు బుకింగ్‌లు ప్రారంభించింది సంస్థ. బుకింగ్ చేసుకున్న కస్టమర్లకు ఈ నెల చివరి నుంచి డెలివరీ చేయనున్నట్టు తెలిపింది. ఏడు అంగుళాల డీప్‌వ్యూ టీఎం డిస్‌ప్లే, ఎమర్జేన్సీ స్టాప్ సిగ్నల్, థెఫ్ట్ అలర్ట్, ఫైండ్ మై స్కూటర్, అలెక్సా స్కిల్స్ వంటి ఫీచర్స్ ఉన్నాయి. ఈ స్కూటర్‌పై సంస్థ ఎనిమిదేండ్లు లేదా 80 వేల కిలోమీటర్ల వ్యారెంటీ ఇస్తున్నది

## ర్యాపిడో.. ఓలా.. ఉబర్.. ఛార్జీలు పెంపు?




ఆన్‌లైన్ క్యాబ్ సర్వీసులు అందించే సంస్థలు పీక్ అవర్స్‌లో తమ ఛార్జీలను గరిష్ఠంగా 2 రెట్లు వరకు పెంచుకోవచ్చని కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ జులై 1న జారీ చేసిన మోటారు వాహనాల అగ్రిగేటర్ మార్గదర్శకాలు (ఎంవీఏజీ) 2025లో పేర్కొంది. ఇప్పటివరకు ఈ సర్జ్ ప్రైసింగ్ గరిష్ఠ పరిమితి 1.5 రెట్లు వరకు ఉండేది. దీన్ని తాజాగా 0.5 రెట్లు పెంచింది.రాబోయే మూడు నెలల్లో కొత్త మార్గదర్శకాలను అమలు చేయాలని కేంద్రం రాష్ట్రాలకు సూచించింది. కంపెనీల కార్యకలాపాల కోసం అధిక డిమాండ్ ఉన్న సమయంలో ప్లాట్‌ఫామ్‌లకు సౌలభ్యాన్ని ఇవ్వడమే సవరించిన ఛార్జీల లక్ష్యంగా కొందరు నిపుణులు అభిప్రాయపడుతున్నారు.ఎంవీఏజీ 2025 ప్రకారం, రాష్ట్ర ప్రభుత్వ ఆమోదానికి లోబడి ఆన్‌లైన్ క్యాబ్ అగ్రిగేటర్ల ద్వారా ప్రయాణాలకు రవాణాయేతర (ప్రైవేట్) మోటారు సైకిళ్లను ఉపయోగించడానికి అనుమతిస్తున్నారు. ట్రాఫిక్ రద్దీని తగ్గించడం, వాహన కాలుష్యాన్ని కట్టడి చేయడం, హైపర్ లోకల్ డెలివరీకి అవకాశం కల్పించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రయాణికులను తమ గమ్యస్థానాలకు చేరవేసేందుకు రవాణాయేతర మోటారు సైకిళ్లను వివిధ అగ్రిగేటర్ల ద్వారా అనుమతిస్తుంది. ఎంవీఏజీ 2025 మార్గదర్శకాల్లోని క్లాజ్ 23 ప్రకారం కంపెనీల నుంచి రోజువారీ, వారంవారీగా లేదా 15 రోజులకు ఒకసారి ఫీజు వసూలు చేసే అధికారం రాష్ట్రాలకు ఉంటుంది.ఇదీ చదవండి: 11 మంది టాప్ ఎక్స్‌పర్ట్‌లతో మెటా కొత్త ల్యాబ్‌వివిధ రాష్ట్రాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తున్న రాపిడో, ఉబర్ వంటి బైక్ ట్యాక్సీ ఆపరేటర్లు ఈ చర్యను స్వాగతిస్తున్నారు. ఈ నిబంధనను 'వికసిత్ భారత్' వైపు సాగే ప్రయాణంలో ఒక మైలురాయిగా అభివర్ణిస్తున్నారు. మౌలికసదుపాయాలు అంతగాలేని వెనుకబడిన ప్రాంతాల్లో సరసమైన రవాణాను విస్తరించడానికి ఈ మార్గదర్శకాలు సహాయపడుతాయని రాపిడో తెలిపింది. సవరించిన మార్గదర్శకాలపట్ల ఉబర్ హర్షం వ్యక్తం చేసింది.

కొత్త మార్గదర్శకాల్లోని కొన్ని ముఖ్యాంశాలు..

సర్జ్ ప్రైసింగ్ పరిమితి పెంపు: అధిక డిమాండ్ ఉన్న కాలంలో బేస్ ఛార్జీలను 1.5 రెట్ల నుంచి 2 రెట్లు పెంచారు.

పీక్ అవర్స్ కాని సమయంలో..: బేస్ ఛార్జీలో కనీసం 50% ఫేర్ ఉండాలి.

డెడ్ మైలేజ్ ఛార్జీలు: పికప్ దూరం 3 కిలోమీటర్ల కంటే ఎక్కువగా ఉన్నప్పుడు మాత్రమే విధించాలి.

రద్దు జరిమానాలు: డ్రైవర్ కారణం లేకుండా రైడ్ క్యాన్సిల్ చేస్తే రూ.100 లేదా 10% ఛార్జీ (ఏది తక్కువైతే అది) విధిస్తారు. స్వయంగా క్యాన్సిల్ చేసుకునే ప్రయాణికులకు కూడా ఇదే వర్తిస్తుంది.

వర్ సంక్షేమం: రూ.5 లక్షల హెల్త్ ఇన్సూరెన్స్, రూ.10 లక్షల టర్మ్ ఇన్సూరెన్స్ తప్పనిసరి.

భద్రతా చర్యలు: రైడ్ వాహనాలకు స్టేట్ కంట్రోల్ సెంటర్లకు అనుసంధానించిన లొకేషన్ ట్రాకింగ్ పరికరాలు ఉండాలి

## బికినీ సూట్‌లో గ్లామర్‌తో మతిపోగొడుతున్న ప్రగ్యా జైస్వాల్






## మహేష్, రాజమౌళి సినిమా ఆ ఓటీటీలోనే...

దర్శక దిగ్గజం రాజమౌళి, సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా తెరకెక్కుతున్న ఎస్ఎస్ఎంబి29 సినిమా ఇప్పుడు మన దేశంలోనే కాదు అంతర్జాతీయ స్థాయిలోనూ సినీ వర్గాలను ఆకర్షిస్తోంది. తాజాగా ఈ సినిమా ఓటీటీ హక్కుల్ని విక్రయించారంటూ వస్తున్న వార్తలు కూడా సంచలనంగా మారాయి. దీనికి కారణం చరిత్రలోనే ఎన్నడూ లేనంత భారీ స్థాయిలో ఈ సినిమా ఓటీటీ హక్కుల ధర పలకడమే. ఇప్పటి దాకా ఓటీటీలో అత్యధిక ధర పలికిన చిత్రంగా రాజమౌళి, రామ్‌చరణ్,ఎన్టీయార్‌ల సినిమా ఆర్ఆర్ఆర్ నిలుస్తోంది. ఆ తర్వాత సుకుమార్, అల్లు అర్జున్‌ల పుష్ప 2, లోకేష్ కనగరాజ్ హీరో విజయ్‌ల తమిళ చిత్రం లియో, అట్లీ, షారూఖ్‌ఖాన్‌ల హిందీ చిత్రం జవాన్, ప్రశాంత్ నీల్, ప్రభాస్‌ల సలార్, ఓంరౌత్, ప్రభాస్‌ల ఆదిపురుష్, సిద్ధార్థ్ ఆనంద్, షారూఖ్ ల పఠాన్ చిత్రాలు నిలుస్తున్నాయి ఇవన్నీ రూ.100 కోట్ల నుంచి రూ.150 కోట్ల మధ్య చెల్లించి నెట్‌ఫ్లిక్స్, అమెజాన్ ప్రైమ్‌లు స్వంతం చేసుకున్నట్టు సమాచారం. వీటిలో ఆదిపురుష్, పఠాన్, పుష్ప2 తప్ప మిగిలినవన్నీ నెట్‌ఫ్లిక్స్ ఖాతాలోనే పడ్డాయి. తద్వారా భారతీయ సినిమాలకు అత్యధిక రేట్లకు కొనుగోలు చేయడంలో ఎవరికీ అందనంత స్థాయిలో నెట్‌ఫ్లిక్స్ దూసుకుపోతోంది. అదే క్రమంలో మరోసారి తన సత్తా చాటిన నెట్‌ఫ్లిక్స్ ఎస్ఎస్ఎంబి 29 హక్కుల్ని కూడా దక్కించుకుందని తెలుస్తోంది. ఇటీవలి కాలంలో మరే చిత్రానికి పెట్టనంత ధరను చెల్లించి ఈ చిత్రం పోస్ట్ థియేట్రికల్ ఓటీటీ స్ట్రీమింగ్ హక్కులను నెట్‌ఫ్లిక్స్ కొనుగోలు చేసిందని తెలుస్తోంది. తద్వారా ఇది భారతీయ సినిమా చరిత్రలో అతిపెద్ద నాన్-థియేట్రికల్ డీల్స్‌గా నిలుస్తోందని సమాచారం. రాజమౌళి మునుపటి చిత్రం ఆర్ఆర్ఆర్ సైతం నెట్‌ఫ్లిక్స్‌లోనే ఆ సినిమాను కూడా భారీ ధరకు కొనుగోలు చేసిన నెట్‌ఫ్లిక్స్ ప్రారంభంలోనే అద్భుతమైన వీక్షక విజయం అందుకుంది, అంతేకాక ఆ సినిమా పాట ఆస్కార్ అందుకోవడంతో నెట్‌ఫ్లిక్స్‌కు మరోసారి కాసుల పంట పండింది. ఆ అవార్డ్ ద్వారా వచ్చిన ప్రపంచవ్యాప్త గుర్తింపుతో ఓటీటీలో ఆ సినిమాకు వీక్షకులు వెల్లువెత్తారు. దాంతో ఆర్ఆర్ఆర్‌కి భారీ ధర చెల్లించినప్పటికీ నెట్‌ఫ్లిక్స్ భారీ లాభాలను ఆర్జించడానికి ఇదో కారణం. ఈ నేపథ్యంలో రాజమౌళి చిత్రాలపై గురి కుదిరిన నెట్‌ఫ్లిక్స్ చాలా ముందస్తుగానే ఓటీటీ హక్కులపై కన్నేసింది. అపజయాలు అంతే తెలియని దర్శకుడు రూపొందిస్తున్న ఎస్ఎస్ఎంబి 29 చిత్రంలో ప్రియాంక చోప్రా వంటి ఇంటర్నేషనల్ స్టార్ ఉండడం అంతర్జాతీయ ప్రేక్షకుల్ని కూడా ఆకట్టుకునే అంశమే. అందుకే ఈ చిత్రం అత్యంత భారీ ధర పలికింది అనుకోవచ్చు. వచ్చే 2027లో విడుదల కానున్న ఈ భారీ చిత్రం ఇంకెన్నో సంచలనాలు సృష్టిస్తుందో వేచి చూడాలి.

## ‘విశ్వంభర’లో ఊహించని ట్విస్ట్.. చిరు పాటనే రీమిక్స్ చేయబోతున్న మేకర్స్?



మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న పాన్ ఇండియా చిత్రం విశ్వంభర సినిమాపై భారీ అంచనాలు నెలకొన్న విషయం తెలిసిందే. సోషియో-ఫాంటసీ చిత్రంగా తెరకెక్కుతున్న ఈ చిత్రానికి వశిష్ట దర్శకత్వం వహిస్తుండగా.. త్రిష కథానాయికగా నటిస్తుంది. యూవీ క్రియేషన్స్ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈ చిత్రం ఈ ఏడాది చివరిలో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. అయితే ఈ సినిమాకి సంబంధించి ఒక సాలిడ్ అప్‌డేట్ వైరల్‌గా మారింది. ఈ సినిమాలో ఓ రీమిక్స్ సాంగ్ ఉండబోతోందని ప్రచారం జరుగుతోంది. తాజా సమాచారం ప్రకారం, చిరంజీవి నటించిన సూపర్ హిట్ సినిమాలోని ఏదైన ఒక పాటను ‘విశ్వంభర’ సినిమాలో రీమిక్స్ చేయబోతున్నారని వార్తలు వినిపిస్తున్నాయి. ఈ వార్తల్లో ఎంతవరకు నిజముందో తెలియదు కానీ సోషల్ మీడియాలో దీనిపై పెద్ద చర్చ జరుగుతోంది. బాలీవుడ్ నటి మౌని రాయ్ ఈ స్పెషల్ సాంగ్ లో చిరంజీవితో కలిసి స్టెప్పులు వేయనున్నారని కూడా సమాచారం. ‘విశ్వంభర’ సినిమాకు ఎం.ఎం. కీరవాణి సంగీతం అందిస్తున్నారు.



## ‘పుష్ప 2’ రికార్డు బ్రేక్ చేసిన ‘హరి హర వీరమల్లు’.. 24 గంటల్లోనే రికార్డుల మోత!

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానులు నిన్నటినుంచి సంబరాలు చేసుకుంటున్నారు. చాలా రోజులుగా ఫ్యాన్స్ ఎదురుచూసిన హరిహర వీరమల్లు ట్రైలర్ గురువారం ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. అయితే ఈ ట్రైలర్ విడుదలైన 24 గంటల్లోనే అద్భుతమైన రికార్డులను సృష్టించి టాలీవుడ్‌లో సరికొత్త చరిత్రను లిఖిస్తుంది. ఇప్పటివరకు 24 గంటల్లో యూట్యూబ్‌లో అత్యధిక వ్యూస్ సాధించిన ట్రైలర్‌గా అల్లు అర్జున్ నటించిన పుష్ప 2 పేరిటా ఈ రికార్డు ఉండగా.. ఇప్పుడది హరి హర వీరమల్లు సొంతం చేసుకుంది. ఈ చిత్రం కేవలం 24 గంటల్లో తెలుగులో మాత్రమే 48 మిలియన్లకు పైగా (4.8 కోట్ల) వ్యూస్ సాధించి, తెలుగు చిత్ర పరిశ్రమలో 24 గంటల్లో అత్యధిక వ్యూస్ పొందిన ట్రైలర్‌గా నిలిచింది. అలాగే అన్ని భాషల్లో కలిపి ఈ ట్రైలర్ 61.7 మిలియన్లకు పైగా (6.17 కోట్ల) వ్యూస్ సాధించిందని చిత్ర నిర్మాణ సంస్థ అధికారికంగా ప్రకటించింది. దీంతో టాలీవుడ్ చరిత్రలో ఈ రికార్డు సాధించిన మొదటి చిత్రంగా హరి హర వీరమల్లు రికార్డులకెక్కింది. ఈ ట్రైలర్‌లో పవన్ కళ్యాణ్ స్టైల్, డైలాగ్‌లు, యాక్షన్ సన్నివేశాలు అభిమానులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఇక జూలై 24, 2025న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద ఎలాంటి ప్రభంజనం సృష్టిస్తుందో చూడాలి.

Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad “office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332